# ప్రజా విముక్తి

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు), తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార పత్రిక

సంపుటి:5 సంచిక:2 జులై-డిసెంబర్, 2019


**విషయ సూచిక**


1. పోడు భూములు
2. ఎన్నికల్లో మోడీ విజయం
3. బ్రెగ్జిట్
4. కాశ్మీర్
5. కామ్రేడ్ మావో
6. గణపతి ఇంటర్వ్యూ
7. యురేనియం
8. అమర వీరుల
9. పోరాట వార్తలు
10. తెలంగాణలో నిర్బంధం
11. చైనా అక్టోబర్ విప్లవం


## మన పార్టీ 50వ, మన నూతన పార్టీ సీ.పీ.ఐ.(మావోయిస్టు) 15వ వార్షికోత్సవాలకు విప్లవ జేజేలు

మన దేశంలో 1925లో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. అది మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి విద్రోహం చేసి, పార్లమెంటరీ ఊబిలోకి దిగడంతో రివిజనిస్టు పార్టీగా మారిపోయింది. అయితే రివిజనిస్టు నాయకత్వాన్నీ, రివిజనిస్టు పంథాను ఎదిరించే ప్రత్యామ్నాయ విప్లవకర నాయకత్వం లేకపోవడం వల్ల విప్లవ శ్రేణులు ఇందులోనే కొనసాగాయి. 1964లో భారత కమ్యూనిస్టు పార్టీ రెండుగా – సీపీఐ, సీపీఐ (ఎం)గా – చీలిపోయింది. వీటి మధ్య సైద్ధాంతిక, రాజకీయ వ్యత్యాసం స్వల్పమే. 1964 నవంబర్‌లో జరిగిన సీపీఐ (ఎం) 7వ కాంగ్రెస్‌లో రెండు పంథాల మధ్య పోరాటంతో దీని నయా రివిజనిస్టు విధానాలు బట్టబయలు అయ్యాయి. ఈ విధంగా నక్సల్బరీ నాటికే సీపీఐ, సీపీఐ (ఎం)లు, వాటి పంథాలు పచ్చి రివిజనిస్టువిగా విప్లవ శ్రేణులచే గుర్తించబడుతూ వచ్చాయి.



ప్రపంచ సోషలిస్టు శిబిరంలో ముందుకు వచ్చిన కృశ్చేవ్ ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా మావో నాయకత్వాన చైనా కమ్యూనిస్టు పార్టీ మహత్తర చర్చ నిర్వహించిన; చైనాలో మహత్తర సాంస్కృతిక విప్లవం ఆరంభమైన; పలు దేశాలలో ప్రజా ఉద్యమాలు పెల్లుబికిన కల్లోలభరిత 1960వ దశకంలో రివిజనిజాన్నీ, నయా రివిజనిజాన్ని వ్యతిరేకిస్తూ ప్రత్యామ్నాయ విప్లవ పంథాను ప్రతిపాదిస్తూ కామ్రేడ్ చారుమజుందార్, కామ్రేడ్ కన్హాయ్ చటర్జీ వంటి మొదటి శ్రేణి గొప్ప నాయకులతో సహా పెద్ద సంఖ్యలో మావోయిస్టు శక్తులు రంగం మీదకు వచ్చాయి. దీని ఫలితంగానే మహత్తర నక్సల్బరీ సాయుధ రైతాంగ పోరాటం, దాన్ని వెన్నంటి దేశవ్యాప్తంగా సాయుధ రైతాంగ పోరాటాలు పెల్లుబికాయి. 1969 ఏప్రిల్ 22న మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ 100వ జయంతి నాడు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు), 1969 అక్టోబర్ 20న మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ (ఎంసీసీ) ఆవిర్భవించాయి. ఆ తర్వాత క్రమంలో సీపీఐ(ఎం-ఎల్) స్రవంతిలోని నిజమైన విప్లవశక్తులతో 1980, ఏప్రిల్ 22న సీపీఐ (ఎం-ఎల్) (పీపుల్స్‌వార్) ఏర్పడగా, 1998లో పీపుల్స్‌వార్ పార్టీ, సీపీఐ (ఎం-ఎల్) పార్టీ యూనిటీ ఐక్యమై నూతన సీపీఐ (ఎం-ఎల్) [పీపుల్స్‌వార్] ఏర్పడింది. అలాగే ఎంసీసీ నిజమైన మార్క్సిస్టు-లెనినిస్టు గ్రూపులను – ఆర్‌సీసీఐ (ఎం), ఆర్‌సీసీఎం, సీపీఐ (ఎం-ఎల్) (సెకండ్ సీసీ) మరియు ఆర్‌సీసీఐ (ఎంఎల్ఎం) (ఆర్గనైజింగ్ కమిటీ)లను ఐక్యం చేసుకొని 2003లో ఎంసీసీఐగా ఎదిగింది. ఎంసీసీఐ, సీపీఐ (ఎం-ఎల్) [పీపుల్స్‌వార్] ఐక్యమై నూతన పార్టీ సీపీఐ (మావోయిస్టు) 2004 సెప్టెంబర్ 21న ఆవిర్భవించింది. ఇలా మన దేశంలోని రెండు ప్రధాన విప్లవ స్రవంతులు విలీనమై 1925 నుండి కొనసాగుతున్న భారత కమ్యూనిస్టు ఉద్యమపు సుదీర్ఘ చరిత్రలో విప్లవాత్మక అంశాలన్నింటికీ నిజమైన కొనసాగింపుగా నిజమైన విప్లవ కార్మికవర్గ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆవిర్భవించింది. ఇలా మన దేశంలో ఒకే విప్లవకర పార్టీ, ఒకే కార్మికవర్గ ప్రజాసైన్యం

(పీఎల్‌జీఏ), ఒకే రాజకీయ స్వభావం కలిగిన విప్లవ ప్రజా సంఘాలు, నూతన రాజకీయాధికార సంస్థలు ఉనికిలోకి వచ్చాయి. ఆ తర్వాత అది నిజమైన కమ్యూనిస్టులను ఐక్యం చేసే ఈ క్రమాన్ని కొనసాగించి 2013 డిసెంబర్‌లో సీపీఐ (ఎం-ఎల్) నక్సల్బరీని ఐక్యం చేసుకుంది

సీపీఐ నిర్వహించిన ఆరు కాంగ్రెస్‌లకూ, సీపీఐ (ఎం) నిర్వహించిన ఏడో కాంగ్రెస్‌కు కొనసాగింపుగా 1970 మేలో సీపీఐ (ఎం-ఎల్) ఎనిమిదవ కాంగ్రెస్, 2007 జనవరిలో సీపీఐ (మావోయిస్టు) చారిత్రాత్మకమైన ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ జరిగాయి. ఈ కాంగ్రెస్ మౌలిక డాక్యుమెంట్లను ఆమోదించడం ద్వారా సైద్ధాంతిక, రాజకీయ, మిలటరీ, నిర్మాణ పంథాలను సుసంపన్నం చేసింది. ఎంఎల్ఎం వెలుగులో పార్టీ తన తప్పులను, బలహీనతలను గుర్తించి దిద్దుబాటు క్యాంపెయిన్ నిర్వహించింది.

గత 50 సంవత్సరాలలో మన దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని, అంతిమంగా ప్రపంచవ్యాప్తంగా సోషలిజాన్ని-కమ్యూనిజాన్ని విజయవంతం చేసే లక్ష్యంతో వందలాది మంది నాయకత్వం, వేలాది మంది పార్టీ సభ్యులు, మరెన్నో వేల మంది విప్లవ ప్రజలు అమరులయ్యారు. ఈ ఒక్క సంవత్సరంలోనే 115 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. ఇందులో మహిళా కామ్రేడ్స్ 40 మంది. పార్టీ 50వ వార్షికోత్సవాల సందర్భంగా భారత విప్లవ మహా నాయకులు, పార్టీ సంస్థాపకులు, ఉపాధ్యాయులు కామ్రేడ్ చారుమజుందార్, కామ్రేడ్ కన్హయ్ చటర్జీలతో సహా ప్రజల కోసం తమ సర్వస్వాన్నీ ధారపోసి, తమ చివరి ఊపిరి వరకూ పార్టీకీ, విప్లవానికీ సేవ చేసిన విప్లవ వీరులకు, వీరాంగనలకు, అమరులకు కోటి కోటి విప్లవ వందనాలు తెలుపుదాం. ఇదే సందర్భంగా ప్రపంచ సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేసే లక్ష్యంతో వివిధ దేశాలలో మావోయిస్టు పార్టీల, సంస్థల నాయకత్వంలో సాగుతున్న ఉద్యమాలలో నేలకొరిగిన వీరయోధులకు, వివిధ జాతివిముక్తి పోరాటాలలో, ప్రజాస్వామ్య, ప్రగతిశీల, దేశభక్త ఉద్యమాలలో ప్రాణాలర్పించిన యోధులకు మన పార్టీ విప్లవ జోహార్లు అర్పిస్తోంది. అమరుల అంకితభావం, త్యాగాల ఫలితంగానే భారత ప్రజల విప్లవ విజయాలు సాధ్యమయ్యాయి. వారి ఆదర్శాల నుంచి మనం స్ఫూర్తిని పొందుదాం, వారి నిస్వార్థ త్యాగ స్ఫూర్తిని అనుసరిద్దాం!

దీర్ఘకాల ప్రజాయుద్ధం ద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని కొనసాగిస్తున్న మావోయిస్టు పార్టీ 50 సంవత్సరాల తర్వాత సైతం పూర్తి విజయాన్ని సాధించలేకపోయిందని అభివృద్ధి నిరోధకులు, విప్లవ ప్రతీఘాతకులు ప్రజలను, విప్లవశక్తులను నిష్క్రియపరచడానికి నిరంతరాయంగా విఫలయత్నం చేస్తున్నారు. భారతదేశంలో పాలక అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ నిరంతరం కుళ్లి కంపుగొట్టిపోతుందనే వాస్తవాన్ని వారు మరుగుపరచజూస్తున్నారు. కాలంచెల్లిన ఈ వ్యవస్థ నిజానికి మరణశయ్య మీద ఉంది, దాన్ని నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారా సమూలంగా కూలదోసి నూతన వ్యవస్థను నిర్మించాలి.

## ప్రపంచ వ్యాప్తంగా తీవ్రతరమవుతున్న మౌలిక వైరుధ్యాలు

ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక సంక్షోభం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రభావాన్ని వేస్తున్నది. దీని నుంచి బయటపడేందుకు సామ్రాజ్యవాదులు ప్రపంచీకరణ విధానాలను, రాజకీయ, సైనిక రంగాలలో ప్రత్యక్ష-పరోక్ష జోక్యందారీ విధానాలను అనుసరిస్తున్నారు, దురాక్రమణ యుద్ధాలు సాగిస్తున్నారు. సామ్రాజ్యవాద దోపిడీ విధానాల ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయి. ప్రపంచంలో 62 మంది కుబేరుల సంపద ఎంతగా పెరిగిపోయిందంటే ప్రపంచంలోని సగం జనాభా వద్ద ఉన్న సంపదతో అది సమానం. అన్ని ప్రభుత్వాలు దివాలాకోరు లోటు బడ్జెట్ విధానాలను అనుసరిస్తూ, ప్రజా సంక్షేమ పథకాలలో, సేవలలో తీవ్రమైన కోత విధించిన ఫలితంగా శ్రామిక ప్రజల జీవితాలు మరింత దుర్భరంగా మారాయి. కార్మికుల, మధ్యతరగతి ప్రజల నిజవేతనాలు పడిపోతున్నాయి. నిరుద్యోగం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఫలితంగా పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద దేశాలలో ప్రత్యేకించి యూరప్‌లో కార్మిక, మధ్యతరగతి ఉద్యమాలు రోజు రోజుకూ తీవ్రతరమవుతున్నాయి.

సామ్రాజ్యవాద జోక్యందారీ యుద్ధాల ఫలితంగా పశ్చిమాసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో కోట్లాది మంది ప్రజలు శరణార్థులుగా మారి దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అత్యంత ప్రమాదకర పరిస్థితులలో హృదయవిదారకంగా మృత్యువాత పడుతున్నారు. ఇందుకు ప్రధాన కారణమైన సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా నిరసన ఉద్యమాలు, ప్రతిఘటనా పోరాటాలు వెల్లువెత్తుతున్నాయి. జాతుల స్వయంనిర్ణయాధికారం కోసం కుర్దు ప్రజలు సాయుధ విప్లవం సాగిస్తున్నారు. పాలస్తీనా జాతి విముక్తి పోరాటం మిలిటెంటుగా కొనసాగుతూనే ఉంది. ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ల సాయుధ పోరాటం రెండు దశాబ్దాలుగా కొనసాగుతూ అమెరికా సామ్రాజ్యవాదుల మెడలు వంచుతున్నది. నూతన ప్రజాస్వామిక విప్లవ పంథాకు అనుగుణంగా సాయుధ విప్లవోద్యమాలకు ఫిలిప్పైన్స్, భారతదేశం, టర్కీ, పెరూ తదితర దేశాలలో మావోయిస్టు పార్టీలు నేతృత్వం వహిస్తున్నాయి. ఇలాంటి పలు ఉద్యమాలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలలో విశాల గ్రామీణ ప్రాంతాలలో తమ స్వంత ప్రజాయుద్ధాలను ప్రారంభించేలా ప్రజలను ఉత్సాహపరుస్తున్నాయి.

ప్రపంచ మార్కెట్‌ను పునర్విభజించుకోవడం కోసం, ప్రకృతి వనరులను కొల్లగొట్టడం కోసం సామ్రాజ్యవాదుల మధ్య కుక్కలకాట్లాట వ్యాపార, సైనిక రంగాలలో తీవ్రతరమవుతున్నాయి. బ్రెగ్జిట్ పరిణామాలు సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాల తీవ్రతను ప్రతిబింబిస్తున్నాయి. అమెరికా ఆర్థిక రంగంలో ముందుకు తెస్తున్న రక్షణ విధానాలను మిగతా సామ్రాజ్యవాద దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అమెరికా చైనాల మధ్య వ్యాపార యుద్ధం అత్యంత తీవ్రంగా సాగుతున్నది. పశ్చిమాసియా, హిందూ-పసిఫిక్ ప్రాంతాలు సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలకు కేంద్రంగా ఉన్నాయి. పశ్చిమాసియాలో ఇరాన్‌ను, తూర్పు ఆసియాలో ఉత్తర కొరియాను వీటికి దన్నుగా నిలిచిన రష్యా, చైనా సామ్రాజ్యవాదులను ఎదుర్కొంటూ ప్రపంచాధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు అమెరికా విఫల ప్రయత్నాలు చేస్తుండడంతో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ప్రత్యేకించి పశ్చిమాసియాలో అమెరికాకు లొంగని, స్వతంత్ర విధానాలను అనుసరిస్తున్న ఇరాన్‌ను లక్ష్యం చేసుకొని దానిపై పలు ఆర్థిక ఆంక్షలు విధించింది. స్వయంప్రతిపత్తి కలిగిన హాంగ్‌కాంగ్ ప్రజా ఆకాంక్షలను కాలరాస్తూ చైనా ప్రభుత్వం ముందుకు తెచ్చిన 'నేరస్తుల అప్పగింత చట్టానికి' వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం బద్దలైనప్పటికీ, ఇది మరో

విధంగా సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలను ప్రతిబింబిస్తున్నది. ఈ విధంగా మొత్తంగా చూసినప్పుడు ప్రపంచవ్యాప్తంగా మూడు మౌలిక వైరుధ్యాలు తీవ్రతరమవుతున్నాయి.

ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక సంక్షోభం ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజ్వరిల్లుతున్న పోరాటాలు విప్లవ శక్తుల ఆవిర్భావానికీ, పెరుగుదలకు అనుకూలంగా ఉన్నాయి. సామ్రాజ్యవాద నయావలసవాద దోపిడీలో భాగంగా పిడికెడు బహుళజాతి కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలలో తమ ఉత్పత్తి యూనిట్లను విభజించి కార్మికవర్గాన్ని తీవ్రంగా దోపిడీ చేస్తూ సూపర్ లాభాలు గడించడమే కాకుండా అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల కార్మికవర్గం మధ్య పోటీని పెంచుతున్నాయి. ఈ పరిణామాలు మరింతగా ప్రపంచవ్యాప్త కార్మికవర్గ ఐక్యత, ఐక్య పోరాటాల ఆవశ్యకతను తెలియజేస్తున్నాయి. రానున్న కాలంలో కార్మికవర్గం నూతన ప్రజాస్వామిక, సోషలిస్టు విప్లవాల పునరుత్థానానికి నాయకత్వం వహించే స్థితి పెరుగుతోంది. ఈ అనుకూల స్థితిని వినియోగించుకొని అన్ని దేశాలలో కార్మికవర్గ విప్లవ శక్తులు సైద్ధాంతికంగా, రాజకీయంగా, నిర్మాణపరంగా బలోపేతం అవుతూ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి నాయకత్వాన్ని అందించాల్సిన ఆవశ్యకత ఉంది. అవి ఎంఎల్ఎం విశ్వజనీన సిద్ధాంతాన్ని విరామమెరుగక అధ్యయనం చేయాలి. తమ దేశాలలో విప్లవోద్యమ విశిష్ట లక్షణాలను విశ్లేషించుకోవడం, గుర్తించడం ద్వారా నిర్దిష్ట పరిస్థితులకు ఎంఎల్ఎంను సృజనాత్మకంగా అన్వయించాలి.

భారత అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థలో వ్యవసాయ కూలీ, పేద రైతాంగంలో ఎక్కువ మందికి భూమి లేకపోవడం, నిరుద్యోగం పెచ్చరిల్లడం, నిజ వేతనాలు పడిపోవడం, జీవన వ్యయం పెరిగిపోవడం, పేదరికం, ఆకలి, రోగాలు పెద్దెత్తున విస్తరించడం, మొత్తంగా సామాజిక, ఆర్థిక పరిస్థితులు క్షీణించడం వల్ల ప్రజలు కటిక దారిద్ర్యంతో సతమతమవుతున్నారు. ప్రపంచీకరణ మన దేశ గ్రామీణ-వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తున్నది. రైతు నాశనమవుతున్నాడు. రైతు ఆత్మహత్యలు ఆగడం లేదు. వ్యవసాయ మార్కెట్‌పై గుత్యాధిపత్యం కలిగి ఉన్న బహుళజాతి కంపెనీలు, వారి దళారులు 'కార్పొరేట్ వ్యవసాయం', 'కాంట్రాక్టు వ్యవసాయం' విస్తృతం చేస్తున్నారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం లక్షలాది మంది ఆదివాసీ-గైరాదివాసీ రైతాంగాన్ని విస్థాపితం చేస్తున్నారు. ఇదే మోదీ ప్రభుత్వ నూతన వ్యవసాయ విధాన సారం. వ్యవసాయాన్ని కోలుకోలేని సంక్షోభంలోకి నెడుతున్న ఈ 'కార్పొరేట్ అభివృద్ధి నమూనా' విధానాలను బహిర్గతం చేస్తూ భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద-కార్పొరేట్ వ్యతిరేక పోరాటాలను తీవ్రతరం చేయాల్సిందిగా, ఇందులో భాగంగా దున్నేవానికి భూమిని ఉచితంగా పంపిణీ చేయాలనే డిమాండ్‌ను ప్రముఖంగా లేవనెత్తాల్సిందిగా రైతాంగానికి, విప్లవ, ప్రజాస్వామిక రైతు సంఘాలకు, రైతు శ్రేయోభిలాషులకు మన పార్టీ పిలుపునిస్తోంది.

**బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు మోదీ పాలన**

మోదీ ప్రభుత్వం రెండవసారి అధికారం చేపట్టిన తర్వాత తొలి బడ్జెట్‌లో దేశాన్ని 2025 నాటికి 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తానని కేవలం వాగాడంబరాన్ని ప్రదర్శించింది. ఇందుకోసం 8 శాతం జీడీపీ వృద్ధి రేటును సాధిస్తాననడం ప్రజలను మోసగించడం తప్ప మరొకటి కాదు. ఈ బడ్జెట్ ప్రజలపై పన్నుల భారాన్ని పెంచి, దేశ ఆర్థిక వ్యవస్థను 'మేక్ ఇన్ ఇండియా' పేరుతో పూర్తిగా బహుళజాతి కంపెనీల, దేశంలోని బడా పెట్టుబడిదారుల మదుపులకు, దోపిడీకి నెలవుగా మారుస్తుంది తప్ప అది ప్రజలను దారిద్ర్యం, ఆకలి, నిరుద్యోగం, ఆత్మహత్యలు, ప్రాణాంతక వ్యాధుల నుంచి ఏమాత్రం బయటపడేయలేదు. ఉదాహరణకు, వ్యాధుల బారినపడి వందలాది పిల్లల మరణానికి కారణమయిన పోషకాహార లోపాన్ని పూరించేందుకు బడ్జెట్‌లో ఎటువంటి పథకమూ లేదు. కిసాన్ బడ్జెట్ పేరుతో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామనడం, ఇందుకోసం వ్యవసాయంలో మౌలిక సదుపాయాలపై కేంద్రీకరిస్తామనడం వాగాడంబరంగా మోదీ-1 పాలనలోనే రుజువైంది. కిసాన్ సమ్మాన్ యోజన అన్నదాతలను ముష్టివాళ్లుగా మార్చేసింది. మహిళలు, దళితులు, ఆదివాసులు, ముస్లిములు వంటి పీడిత సెక్షన్ల సమస్యలకు ఈ బడ్జెట్ ఎటువంటి ఉపశమనాన్నైనా కలిగించలేదు. ధనికులపై పన్నులు వేసే పేరుతో మోదీ ప్రభుత్వం 500 కోట్ల రూపాయల ఆస్తి ఉన్నవారిపై రూపాయికి 2 పైసలు, 1000 కోట్ల రూపాయలు ఆస్తి ఉన్న వారిపై రూపాయికి 3 పైసలు పన్ను మాత్రమే విధించింది. ఇదీ మోదీ బడ్జెట్ తీరు.

కేంద్ర ప్రభుత్వం మరో వైపు విప్లవోద్యమాలను, జాతి విముక్తి ఉద్యమాలను, ప్రజాస్వామిక ఉద్యమాలను నిర్మూలించడం కోసం, విస్తరణవాద ప్రయోజనాల కోసం మిలటరీ బడ్జెట్లను బాగా పెంచేసింది. విద్య, వైద్యం తదితర ప్రజా సంక్షేమ పథకాలకు, సేవలకు నిధులు తగ్గించింది, నామమాత్రం చేసింది. కేంద్రం నుంచి గ్రామ స్థాయి వరకు నిరంకుశ అధికార యంత్రాంగంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది. అర్ధ-ఉద్యోగులుగా పరిగణించబడేవారిలో అధికులు నిజానికి నిరుద్యోగులే. నిరుద్యోగం అత్యధిక స్థాయికి చేరుకుంది.

కార్మికుల, రైతుల, మధ్యతరగతి ప్రజల నిజ ఆదాయపు విలువ పడిపోతున్నది. అదే సమయంలో, ఉత్పత్తి మాంద్యం కారణంగా సరుకులకు, సర్వీసులకు కొరతగా ఉంది. విస్తృతంగా వ్యాపించిన పేదరికం, తరుచుగా వ్యాపించే అంటువ్యాధులు, ఆరోగ్యసేవల లేమి, ప్రభుత్వ స్కూళ్ల వ్యవస్థ క్షీణించిపోవడం, పర్యావరణ విధ్వంసం, నీటి కొరత, నిరంతర కరెంటు కోతతో సహా పట్టణ మౌలిక సదుపాయాలు దెబ్బతినడం వల్ల ప్రజల జీవనస్థాయి పడిపోతోంది. సామ్రాజ్యవాదులు, వారి బడా దళారీ-భూస్వామ్య ఏజెంట్లు పలు విధాలుగా పర్యావరణాన్ని నిరంతరం నాశనం చేస్తున్నారు. అడవుల విధ్వంసపు రేటు పెరుగుతున్నది. తరచు వరదలు, కరువులు, భూమి కోత, భూగర్భ జలాల విధ్వంసం, జీవ వైవిధ్యం దెబ్బతినడం, నదులు ఎండిపోవడం, చేపల వేట బాగా తగ్గిపోవడం ఇప్పటికే ప్రజల జీవితాలలో భారీ బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి.

బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు మోదీ ప్రభుత్వ ప్రధాన ఎజెండా సామ్రాజ్యవాద ఎంఎన్‌సీల, దేశంలోని దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల, భూస్వాముల ప్రయోజనాలను ఈడేర్చడమూ, ఇందుకోసం దేశంలో 'బ్రాహ్మణీయ హిందూ రాజ్యాన్ని' అంటే ఫాసిస్టు రాజ్యాన్ని స్థాపించడమే. ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్, నయా భారత్ నిర్మాణం పేరుతో అది నిర్మించ తలపెట్టిన 'హిందూ రాజ్యం' దేశంలోని

పీడిత వర్గాలకు, పీడిత సెక్షన్లకు, పీడిత జాతులకు సంపూర్ణంగా వ్యతిరేకమైంది. అది అధికారం చేపట్టి రెండు నెలలు గడవక ముందే దేశవ్యాప్తంగా మన ఉద్యమ ప్రాంతాలపై ప్రభుత్వ సాయుధ బలగాల క్రూరమైన దాడులు, ముస్లిములు, దళితులు, మహిళలు, ఆదివాసులపై, కశ్మీర్, ఈశాన్య పీడిత జాతులపై బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు దాడులు తీవ్రతరమయ్యాయి. పార్లమెంటులోనూ 'జై శ్రీరాం' నినాదం మారుమోగుతున్నది. ముస్లిములు కనపడితేనే అవమానపరుస్తున్నారు, 'జై శ్రీరాం', 'భారత్ మాతాకీ జై' అనమంటూ చావమోదుతున్నారు, మోబ్ లించింగ్ చేస్తున్నారు. 'గో రక్షణ' పేరుతో ముస్లిములను, దళితులను, ఆదివాసులను హత్యలు చేయడం, దళితులను, ఆదివాసులను కులం పేరుతో దూషించి అవమానించడం, సజీవ దహనం చేయడం, ఆత్మహత్యలకు గురి చేయడం, తమ హుకుంను అమలు చేయని, తమకు సహకరించని ప్రభుత్వ అధికారులపై దాడి చేయడం 'నయా మను' పాలనలో సాధారణమయిపోయింది.

కశ్మీర్, ఈశాన్య జాతుల ప్రజలపై ప్రభుత్వ సాయుధ బలగాలు యుద్ధాన్నే సాగిస్తున్నాయి. మోదీ ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం తీసుకువచ్చి అసోంలో ఇప్పటికే లక్షలాది మంది ప్రజలను అనిశ్చిత, అభద్రతా స్థితిలోకి నెట్టడం, వేలాది మందిని జైళ్లలాంటి నిర్బంధ శిబిరాల్లోకి తోలడంతో పాటు 50 మంది ప్రజలు ఆత్మ'హత్యలు' చేసుకునే స్థితికి నెట్టింది. ప్రభుత్వ సాయుధ బలగాల అండతో ఈశాన్య ప్రాంతంలో హిందూ ఫాసిస్టు శక్తులు రోజు రోజుకూ పెచ్చరిల్లుతున్నాయి. ఉపా, అఫ్స్పా వంటి ఫాసిస్టు చట్టాలను టాడాను మించి నిరంకుశంగా మార్చింది. వీటికీ, రాజ్యహింసకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రజా ఉద్యమాలను, విప్లవ, ప్రజాస్వామిక, జాతుల విముక్తి ఉద్యమాలకు లభిస్తున్న అంతర్జాతీయ మద్దతును క్రూరంగా కాలరాచే లక్ష్యంతో ఇటీవల మోదీ ప్రభుత్వం దేశంలో టెర్రరిజాన్ని నిర్మూలించే పేరుతో 'ఎన్ఐఏ సవరణ బిల్లు-2019'ను, 'ఉపా సవరణ బిల్లు-2019'ను తీసుకొచ్చింది. కేంద్ర, రాష్ట్ర మానవహక్కుల కమీషన్లను బ్రాహ్మణీయ హిందూ మతదురహంకార శక్తులతో నింపివేసే, దేశంలోని పీడిత వర్గాలు, సెక్షన్లు, జాతులకు నామమాత్ర మానవహక్కులు సైతం కాలరాచివేసే కుట్రతో 'మానవహక్కుల పరిరక్షణ సవరణ బిల్లు-2019'ని తీసుకొచ్చింది. ప్రజాస్వామికవాదులు, ప్రజలు పోరాడి సాధించుకున్న 'సమాచార హక్కు చట్టం-2005'ను నీరుగారుస్తూ 'సమాచార హక్కు సవరణ బిల్లు-2019'ను తీసుకొచ్చింది. ఇలాంటి పలు నిరంకుశ బిల్లులను ఆమోదిస్తూ రాజ్యాన్ని బాహాటంగా ఫాసిస్టీకరిస్తూ అది దేశవ్యాప్తంగా పెద్ద ఫాసిస్టు దాడికి రంగం సిద్ధం చేసుకుంటున్నది. అధికార బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు ముఠా దేశంలో ప్రతిపక్షం కూడా లేకుండా తుడిచిపెట్టే పెద్ద కుట్రతో 'పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని' కాలరాస్తూ పలు రాష్ట్రాలలోని ఎంఎల్ఏలను, లోక్‌సభ-రాజ్యసభలలో ఎంపీలను సైతం డబ్బులతో కొనేస్తున్నది, నయాన-భయాన లొంగదీసుకుంటున్నది. ఈ హిందూ ఫాసిస్టు ముఠా సాగిస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజా ప్రతిఘటన రోజు రోజుకూ దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నది. దీన్ని సమైక్యంగా, మరింత మిలిటెంట్‌గా, నిర్మాణాత్మకంగా అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉంది.

**సమాధాన్ దాడిని ఓడిద్దాం**

**దీర్ఘకాలిక ప్రజాయుద్ధాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపజేసి తీవ్రతరం చేద్దాం**

మన ఉద్యమ ప్రాంతాలలో ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు (రాష్ట్రాలలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ) సంయుక్తంగా కార్పెట్ సెక్యూరిటీ వ్యవస్థను మరింత విస్తృతపరిచి బలోపేతం చేస్తూ 6 లక్షల పోలీసు, పారామిలటరీ, కమాండో బలగాలను మోహరించాయి. ప్రజలపై విచక్షణారహితంగా కాల్పులు చేయడం, చంపడం, ఆర్టిలరీతో బాంబులు కురిపించడం, వూచకోత దాడులు చేయడం, పెద్దెత్తున అరెస్టు చేయడం, చిత్రహింసలు పెట్టడం, బూటకపు ఎన్‌కౌంటర్‌లలో హత్యలు చేయడం, మహిళలను అత్యాచారాలకు, అవమానాలకు గురిచేయడం-చంపడం చేస్తున్నాయి. గెరిల్లాబేస్‌లను ధ్వంసం చేయడం, పీఎల్‌జీఏకి బలమైన, ఆధారపడదగిన ప్రాంతాలలో భారీయెత్తున సర్చ్ అండ్ డిస్ట్రాయ్ ఆపరేషన్లు చేపట్టి ప్రజలను బలవంతంగా విస్థాపితం చేయడం చేస్తున్నాయి. ఇవి భారతదేశవ్యాప్తంగా విప్లవ శక్తులను, పార్టీ, పీఎల్‌జీఏ, ఐక్యసంఘటనలను నిర్మూలించి విచ్ఛిన్నం చేసే లక్ష్యంతో సంపూర్ణ బహుముఖ దాడుల యుద్ధ విధానంతో అణచివేత-నిర్మూలనా (వూచకోత) క్యాంపెయిన్లను (ఆపరేషన్స్)ను నిర్వహిస్తున్నాయి. దీంట్లో భాగంగా పూర్తి స్థాయి మానసిక యుద్ధ ఎత్తుగడలను రూపొందించి అమలు చేస్తున్నాయి. అంటే నక్సలైట్లు హింసావాదులనీ, అభివృద్ధి నిరోధకులు, దేశద్రోహులు, ప్రజా వ్యతిరేకులనీ, ఆదివాసులను, దళితులను చంపుతున్నారనీ పెద్దెత్తున ప్రచారం చేయడం, సరెండర్ పాలసీని అమలు చేయడం, లొంగిపోయినవారిని విప్లవ ద్రోహులుగా మార్చడం, పునరావాస సంస్కరణలు అమలు చేయడం, ద్రోహులను పోలీసు, పారామిలటరీ, కమాండో ప్రత్యేక బలగాలలో చేర్చుకోవడం ద్వారా వాటిని ప్రజలకు వ్యతిరేకంగా నేరపూరితంగా మార్చడం మొదలైనవి. శత్రు భారీ స్థాయి మిలటరీ క్యాంపెయిన్ల వలన ప్రజలు చెప్పనలవికాని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇవి శత్రువు దూకుడుగా అమలు చేస్తున్న దాడిపూర్వక ఎత్తుగడలనే కాక వాడిలో పెరుగుతున్న నిస్పృహకు కూడా సంకేతం. ఈ శత్రు ఎత్తుగడల పట్ల మరింత జాగరూకతతో ఉండి, వాటిని ధైర్యంగా తిప్పికొట్టేందుకు సైద్ధాంతిక, రాజకీయ, సైనిక, నిర్మాణ, సాంస్కృతికపరంగా మరింత సంఘటిత చైతన్యంతో, సమైక్యతతో మన పార్టీ, పీఎల్‌జీఏ, వివిధ ప్రజాసంఘాలు, విప్లవ ప్రజా అధికార సంస్థలు, విప్లవ ప్రజలు సన్నద్ధం కావాలి.

మన 50 యేండ్ల పార్టీ చరిత్రను పరిశీలిస్తే మన పంథా సరైందని రుజువైంది. ఈ సుదీర్ఘకాలంలో పార్టీ అనేక ఎగుడు-దిగుళ్లను, మెలికలను, మలుపులను ఎదుర్కొంటూ విలువైన అనుభవాన్ని గడిస్తూ పార్టీ పంథాను మరింత సంపద్వంతం చేసింది. పార్టీ ఎంతో రాటుదేలింది. ఈ కాలంలో శత్రు దాడి వల్ల, పార్టీలో అనుభవరాహిత్యం, పొరపాట్లు, మితవాద, అతివాద ధోరణుల వల్ల ఉద్యమానికి పార్టీకి జరిగిన తీవ్రమైన నష్టాలు, సెట్‌బ్యాక్‌లు అన్నీ తాత్కాలికమైనవే. మనం మన పార్టీ పంథాకు దృఢంగా అంటిపెట్టుకుని,

**మిగతా 7వ పేజీలో...**

# పోడు భూముల హక్కుల రక్షణకై దున్నే వారికే భూమి, జల్-జంగల్-జమీన్ ఆత్మగౌరవంపై ఆదివాసులకే అధికారం అంటూ సమరశీలంగా పోరాడుదాం! మరో నక్సల్బరీ శ్రీకాకుళం, ఇంద్రవెల్లిలను సృష్టిద్దాం!!

తరతరాలుగా కొన్ని వేల, వందల సంవత్సరాలుగా ఆదివాసులు అడవుల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని పోడు వ్యవసాయం చేసుకుంటూ, అడవుల మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వర్గ సమాజపు ఆధిపత్య విస్తరణకాంక్ష, దోపిడీకాంక్ష అడవులలో నిక్షిప్తమై వున్న సంపదను దోచుకోవడానికి రాజులు, దళారీ పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులు చరిత్ర పొడవున అనేక దురాక్రమణ యుద్ధాలు కొనసాగించారు. మారణ హోమాలు, ఊచకోతలు సృష్టించారు. ముఖ్యంగా 16వ శతాబ్ద కాలం నుండి వలస పాలకులైన బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ఆదివాసులు వీరోచితంగా సాయుధ తిరుగుబాట్లు దక్షిణ, మధ్య భారతం మొదలు ఈశాన్య రాష్ట్రాల వరకు కొనసాగించారు. ఫలితంగా ఆదివాసులు కొన్ని హక్కులను, చట్టాలను సాధించుకున్నారు. రాంజీగోండు, కొమురం భీం, అల్లూరి సీతారామరాజు, గుండాదూర్, బిర్సాముండా తదితరుల వారసత్వాన్ని కొనసాగిస్తూ తెలంగాణ సాయుధ పోరాటం, నక్సల్బరీ, శ్రీకాకుళం, ఇంద్రవెల్లి, ఉత్తర తెలంగాణ, దండకారణ్య పోరాటాలు నేటి వరకు కొనసాగుతూనే వున్నాయి. దీనితో వలస పాలకుల నుండి నేటి పాలకుల వరకు అనివార్యంగానే కొన్ని హక్కులను కల్పిస్తూ చట్టాలు చేశారు. 5, 6వ షెడ్యూల్డ్ ప్రకారం ఆదివాసులకు స్వయం ప్రతిపత్తి 1/70, పెసా, 2006 అటవి హక్కుల గుర్తింపు చట్టం తదితర చట్టాలను కల్పించారు.

రాజ్యాంగంలో పొందుపరిచిన ఈ చట్టాల ప్రాతిపదికన మూల ఆదివాసుల ఆర్థిక, రాజకీయ, ప్రజాస్వామిక జీవన విధానం, సంస్కృతి, సాంప్రదాయాల రక్షణ, అటవీ ప్రాంతాలపై మూల ఆదివాసులకే ప్రాథమిక అధికారం అన్న నిజాన్ని భారత దళారీ భూస్వామ్య పాలకులు అనివార్యంగా గుర్తించి ప్రకటించాల్సి వచ్చింది. కాని ఆచరణలో అడవిలో వున్న వనరులను లూటీ చేయడానికి ఈ చట్టాలు అడ్డుగా వున్నాయి. దీనితో వాటిని అమలు చేయకుండా తుంగలో తొక్కుతున్నారు. పర్యావరణం, వన్యప్రాణి సంరక్షణ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామ్రాజ్యవాదులకు, దళారీపెట్టుబడి దారులకు అటవీ ప్రాంతాలలో వున్న అపారమైన ఖనిజ సంపదను అక్రమ మార్గంలో దోచిపెట్టేందుకు ఆదివాసులు ఖబ్జాదారులని, అక్రమదారులనే కుట్రతో ముద్రలు వేస్తున్నారు. అడవులలో అక్రమంగా నివసిస్తూ, పోడు వ్యవసాయం వల్ల అడవులు అంతరిస్తున్నాయని ఆదివాసీలను అడవుల నుండి గెంటివేయాలని 2019 ఫిబ్రవరి 13వ తారీఖు నాడు సుప్రీంకోర్టు 21 రాష్ట్రాల ప్రభుత్వాలను ఆదేశించింది. ఈ తీర్పుతో దేశవ్యాప్తంగా 40 లక్షల మంది ఆదివాసులు నిర్వాసితులవుతారు.

**మూల ఆదివాసులపై మరో దాడికి మోడీ ప్రభుత్వం కుట్ర**

వేల సంవత్సరాలుగా అడవులలో ఆదివాసులు సహజ హక్కుగా భావించే జీవనాధార భూములు, ఆవాస ప్రాంతాలు, ఆహారపు అటవీ ఉత్పత్తుల సేకరణలను నిరాకరించే, అపరిమితమైన శిక్షలు విధించే 1927 బ్రిటీష్ కాలం నాటి పాత చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ ఆదివాసీలను నివాసాల నుండి ఖాళీ చేయించేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నది. ఈ పథకాన్ని అత్యంత క్రియాశీలంగా అమలు చేయడానికి పూనుకున్నది. అడవుల నుండి ఆదివాసీలను గెంటివేసే సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన నేపథ్యంలో నూతన అటవీ ముసాయిదా సవరణ చట్టం-2019ని మోడీ ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చింది. దీనితో ఆదివాసులు జీవించే హక్కు ప్రమాదంలో పడింది. ఆదివాసీ ప్రాంతాలలో అమలవుతున్న హక్కులు, చట్టాలు, 1/70, పెసా, 2006 అటవీ హక్కుల చట్టాలతో పాటు జీవనోపాధి, సంస్కృతిని కోల్పోతారు.

ఇంకా ఈ ముసాయిదా సవరణ చట్టం ప్రకారం ఆదివాసులు అడవులలో మేకలు, పశువులు మేపుకోవడం, వివిధ రకాల ఆహార ఉత్పత్తులను సేకరించుకోవడాన్ని నిషేధించబడుతుంది. పన్నులు చెల్లించాలి, ఆదివాసుల సాంప్రదాయక హక్కులను తొలగించే సర్వాధికారాలు ఫారెస్టు అధికారులకు లభిస్తుంది ఆయుధాలు ఇస్తారు. నేరస్తులుగా భావిస్తే 50,000ల జరిమానాతో పాటు 7 సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించవచ్చు. అటవీ భూముల్లోని ఏ ప్రాంతాన్నైనా వాణిజ్య పంటలు, మొక్కలు పెంపకానికి అనుకూలంగా వుంటే ప్రైవేట్ సంస్థలకు అప్పగించవచ్చు. ఈ విధంగా ప్రస్తుతం ఉనికిలో వున్న చట్టాల జోలికి పోకుండానే వాటిని నీరుగారుస్తూ కొత్త చట్టాల ద్వారా తమ కార్యాన్ని పూర్తి చేసుకోవడానికి పాలకులు పూనుకున్నారు.

**“బహుళ జాతి కంపెనీ” (ఎంఎన్‌సీ)ల కోసమే ఆదివాసులపై కుట్రలు**

చట్టాల సవరణలతో ఆదివాసీల హక్కులను నిరాకరిస్తూ కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను నెరవేరుస్తున్నారు. పాలకులు ఆదివాసులను ఈ ప్రకృతిలో, మానవ సమాజంలో భాగంగా చూడడానికి ఇష్టపడడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో 1980 తర్వాత నుండి షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఇతరుల వలసలు విపరీతంగా పెరిగాయి. ఆదివాసుల నివాస ప్రాంతాలన్ని ఆదివాసేతరుల నివాస ప్రాంతాలుగా, వ్యాపార కేంద్రాలుగాను మారిపోయాయి.

తెలంగాణలో అటవీ ప్రాంతాల్లో ఆదివాసులతో పాటు దళితులు, ఇతర పీడిత కులాల ప్రజలు కూడా అటవీ భూములపై ఆధారపడి జీవిస్తున్నారు. వీరితో పాటు భూస్వాములు, కలప వ్యాపారస్తులు, కార్పొరేట్ సంస్థలు వీళ్ళకు బ్రోకర్లుగా వ్యవహరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహితం ఓపెన్‌కాస్టు గనులు, ఇనుప గనులు, సిమెంట్

ఫ్యాక్టరీలు ఇంకా తదితర అనేక ప్రకృతి వినాశకర కార్యకలాపాలల్లో భాగస్వాములుగా వుంటూ వస్తున్నారు.

వీళ్లే అసలైన దురాక్రమణదారులు. కాని 2 శాతం పోడు భూమిని సాగుచేసుకుంటున్న ఆదివాసులను మాత్రమే దురాక్రమణదారులుగా పాలకులు సుప్రీంకోర్టు ద్వారా పేర్కొనడం వాళ్ళ దోపిడీ బుద్ధికి నిదర్శనం.

నేడు సామ్రాజ్యవాద ప్రపంచీకరణ అభివృద్ధి నమూనా ఆదివాసీల పాలిట శాపంగా మారింది. కార్పొరేట్ సంస్థలు, వ్యాపారులు కలప కోసం, ఖనిజాల కోసం, నీళ్ల కోసం వందల కిలోమీటర్ల అడవుల్ని ఆక్రమించుకొని చేస్తున్న విధ్వంసం కనపడకపోగా, అతిస్వల్ప భూభాగంలో ఆదివాసులు చేసుకునే పోడు భూమి మాత్రమే ఆధునిక రాజ్యానికి విధ్వంసకరంగా కనబడింది. అట్లా అది నమ్మబలికి ఆదివాసులను ఆక్రమణదారులను చేసింది. కొన్ని వేల ఏళ్లుగా ఆదివాసులు అడవుల్లో నివసిస్తున్నారు. వారే అడవుల వినాశనానికి కారకులైతే ఇవాళ్ళ అడవి వుండేది కాదు. ఆదివాసుల వేట కూడా ఆకలి తీర్చుకోవడానికి తప్ప అమ్ముకోవడానికి కాదు. కార్పొరేట్ల పెట్టుబడిదారుల ఆకలి అపరిమితం. ప్రకృతి విధ్వంసం జర్గుతుంది. పెట్టుబడిదారులకు దూరంగా వుంచితేనే అడవులు బ్రతుకుతాయి. కాని పెట్టుబడిదారుల కోసం అడవి బిడ్డలను గెంటివేస్తున్నారు. ఇది కార్పొరేట్ కంపెనీల కోసం అడవుల నుండి ఆదివాసులను ఖాళీ చేయించే దుర్మార్గమైన వ్యూహం

ఇప్పటికే తెలంగాణలో అభివృద్ధి నమూనా బూచిని చూపి భారీ ప్రాజెక్టులు, గనులు వెలికితీత పేరిట ఆదివాసులు పీడిత ప్రజల నుండి బలవంతంగా భూములను గుంజుకున్నారు. మల్లన్న సాగర్, కాళేశ్వరం, తుపాకుల గూడెం, ఓసీలు, టైగర్‌జోన్‌లు, వన్యప్రాణి అభయారణ్యాలు, పోలవరం ప్రాజెక్టువల్ల లక్షలాది ఎకరాల అటవి, జంతుజాలం అంతరించి పోతుంది. 300ల ఆదివాసీ గ్రామాలు జల సమాధి అవుతున్నాయి. మూడు లక్షల మంది ఆదివాసీలు నిర్వాసితులవుతున్నారు. ఇలా పాలకులే అడవులను విధ్వంసం చేస్తూ ప్రకృతితో మమేకమై బ్రతుకుతున్న అదివాసులను నేడు అడవుల వినాశకారులుగా ముద్రవేసి బ్రతకనీయకుండా చేస్తున్నారు.

## "హరిత హారం" పేరుతో ఆదివాసీ భూముల నుండి గెంటివేత

తెలంగాణ కొత్త రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన కేసీఆర్ ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు అమ్ముడుపోయి అటవీ హక్కుల చట్టాన్ని నిలిపివేసి 2015లో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి ఆదివాసుల పాలిట శాపంగా మారింది. పంట చేళ్ళను ధ్వంసం చేస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని దౌర్జన్యంగా కొనసాగించింది. తిరిగి రెండవ దఫా అధికారాన్ని చేపట్టిన కేసీఆర్ అటవి ప్రాంతంలో నిక్షిప్తమై వున్న ఖనిజ సంపదను బడా కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టడానికి మళ్లీ హరితహారం పేరుతో జంగల్ బచావో-జంగల్ బడావో, పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ అటవి శాఖ-పోలీసు బలగాలతో సంయుక్తంగా ఆదివాసులపై దాడులు కొనసాగిస్తూ దశాబ్దాలుగా ఆదివాసులు సాగు చేసుకుంటున్న భూముల నుండి గెంటివేస్తున్నారు. సుప్రీంకోర్టు దీనికి ఎంతో దోహదపడుతుంది.

## ఆదివాసీ గూడాలపై- ఫారెస్టు అధికార్లు, పోలీసుల దాడులు! ప్రతిఘటిస్తున్న ఆదివాసి ప్రజలు!

తెలంగాణలో 2018 నవంబర్ 30వ తేది నాటికి 94,360 అటవీ హక్కుల పత్రాలను పంపిణీ చేశారు. వీటిలో 7,54,339 ఎకరాల భూమికి హక్కు పత్రాలు అందాయి. 83,757 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి. అంటే 44 శాతం క్లైయిమ్స్ తిరస్కరించారు. ఈ వాస్తవాలు తెలిసి కూడా తెలంగాణ ప్రభుత్వం గత 5 యేడ్లుగా పట్టా భూములను కూడా గుంజుకుంటుంది. భద్రాద్రి కొత్తగూడెం నుండి మొదలు మహబూబ్‌బాద్, ములుగు, జయశంకర్, ఉమ్మడి అదిలాబాద్ మహబూబ్‌నగర్ వరకు భూములను సాగు చేసుకోకుండా భూముల చుట్టూ భారీ కందకాలు తవ్వుతున్నది. అడ్డుకున్న ప్రజలపై కేసులుపెట్టి జైలుకు పంపిస్తున్నది. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను చూసి అసెంబ్లీ ఎన్నికల్లో పోడు భూములకు పట్టాలిస్తానని నమ్మబలికారు. తీరా యేరు దాటాకా బోడ మల్లయ్య అన్నట్లు ప్రభుత్వం మళ్లీ అదే దౌర్జన్యం కొనసాగిస్తుంది. అదిలాబాద్ జిల్లా దంతన్‌పల్లి, సులుగుపల్లి, మైసంపేట, బ్రిడ్జిగూడెం, నాయక పోడుగూడెం, జొన్నగూడెం, మర్కగూడెం, ధర్మాజిపేట, మొర్రిపేట, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌బాద్ జిల్లాల్లో కర్ణగండి, వీరాపురం, కోటగడ్డ, ఇల్లందు క్రాస్‌రోడ్, ముత్తారికట్ట, కొండాపురం, ముల్కలపల్లి, లక్ష్మీదేవిపల్లి ఇంకా తదితర వందలాది గ్రామాలలో ఆదివాసులు ఎప్పటినుండో సాగు చేసుకుంటున్న భూములలో ఫారెస్టు పోలీసుల దాడులతో వ్యవసాయం చేయడంలేదు. నిజామబాద్ జిల్లా యాసారం తండా లంబాడాల పట్టా భూమిని గుంజుకున్నారు. సిరికొండ ప్రాంతంలో 30 గ్రామాలలో అనేక పోరాటాల ద్వారా లంబాడీలు సాధించుకున్న 20 వేల ఎకరాల భూమిని ఫారెస్టు శాఖ ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తుంది. ఆదివాసీ గ్రామాలలో ఆదివాసీ పేద రైతాంగం ఎప్పుడు తమ భూములను ప్రభుత్వం ఆక్రమిస్తుందోనని భయం భయంతో జీవిస్తున్నారు. కొమురం భీం, అసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం కొలాంగోండు గూడేన్ని ఫారెస్టు అధికారులు 30 ఇళ్ళను కూల్చి ఖాళీ చేయించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కౌశెట్టివాయి శివారు గ్రామం పరికగూడెం వలస ఆదివాసి ప్రజలను గ్రేహౌండ్స్ బలగాలు తీవ్ర చిత్రహింసలకు గురిచేసి వాళ్ళను తరిమివేసి 25 ఇళ్ళను పూర్తిగా కాల్చి వేశారు. ములుగు, భద్రాద్రి జిల్లాల్లో మరో 10 వలస ఆదివాసుల గ్రామాలను ఫారెస్టు అధికారులు కాల్చి వేశారు. ఛత్తీస్‌గఢ్ నుండి వలస వచ్చిన ఆదివాసులు ఈ దేశ పౌరులే కాదంటు వాళ్ళను తరిమి వేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ హుకుమ్ జారి చేశాడు. కొత్త సారసాల, చలమన్న నగర్, లింగాల, షెట్టుపల్లి, శెంబునిగూడెం వగైరా గ్రామాలలో అటవీ అధికారులతో జరిగిన ఘర్షణల్లో వందలాది మంది ఆదివాసులపై పీడియాక్ట్ కింద కేసులు నమోదు చేసి జైళ్ళో బంధించారు. జంతువులను, ఉడుతలు, ఉడుములను వేటాడుతున్నారని జరిమానాలు విధిస్తూ మరికొంత మందిని జైలుకు పంపించారు. 2019 జూన్ నెల నుండి ఇప్పటి వరకు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌బాద్, ములుగు, జయశంకర్, అదిలాబాద్ జిల్లాల్లో ఆదివాసులను మావోయిస్టులుగా ముద్రలు వేస్తూ వందలాది మందిని అరెస్టు చేసి తీవ్ర చిత్రహింసలకు గురి చేస్తున్నారు. వీరిలో కొందరిపై ఊపా చట్టం మోపి జైలుకు పంపారు. బుగ్గతోగు, రోల్లగడ్డ గ్రామాల వద్ద ఇద్దరు విప్లవకారులను పట్టుకొని గ్రేహౌండ్స్ బలగాలు పోడు

భూముల పోరాటాలకు వీరు నాయకత్వం వహిస్తున్నారని బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్య చేశారు. జలగలంచ గ్రామంలో 200 మంది అటవీ శాఖ సిబ్బంది ఆదివాసులను, మహిళలను చెట్లకు కట్టివేసి కొట్టారు. ఇల్లను, నల్లాలను ధ్వంసం చేశారు. చివరకు ఆదివాసులు బ్రతిమిలాడిన విత్తన మొక్కలను, పొట్టకు వచ్చిన పంటలను జేసీబీలతో ధ్వంసం చేస్తుంటే ఆదివాసులు ప్రతిఘటించాల్సి వస్తున్నది. షెట్టుపల్లి, శెంబునిగూడెం, గోర్కల మడుగు, గంగారం, మాడగూడెం, లింగాల, కొత్తసారసాల, చలమననగర్, రోలగడ్డలలో ఫారెస్టు అధికారులను తన్ని తరిమారు. ఆదిలాబాద్ కవ్వాల టైగర్ జోన్‌ను ప్రకటించి 50 వేల మంది ఆదివాసులను గెంటివేయబోతున్నది. ఇటీవలి కాలంలో కవ్వాల అటవి పరిసర గ్రామాలైన చింతగూడెం ప్రజలు తమ పశువులను అడవికి తీసుకొని పోతే పశువులను తోలవద్దని ఫారెస్టు వాళ్లు కాపర్లను కొడితే ఆగ్రహించిన చింతగూడెం గ్రామ ప్రజలు పశువులను 16వ హైవే రహ దారిపై పెట్టి నిరసన తెలిపారు. ఏటూరునాగారం, కిన్నరసాని, ప్రాణహిత, శివ్వారం అటవి ప్రాంతాలను కూడా వన్యప్రాణి అభయారణ్యాలుగా ప్రకటించి సీ.సీ కెమెరాలు పెట్టారు. హరితహారంలో భాగంగానే ఆదివాసులను అడవులలోకి రావద్దని వస్తే కేసులు పెడతామని హుకుమ్ జారి చేస్తున్నారు.

**యురేనియం తవ్వకాలను అడ్డుకుందాం! నల్లమలను కాపాడుకుందాం!......**

నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల అటవి ప్రాంతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతితో డిబీర్ సంస్థ భారీ యంత్రాలతో దాదాపు 50కి పైగా బోర్లువేసి మట్టిని సేకరించి విలువైన యురేనియం ఖనిజ సంపద వున్నట్లు కనుగొన్నది. ఈ ఖనిజాన్ని వెలికి తీయడానికి కార్పొరేట్ సంస్థల బ్రోకర్లైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంతాన్ని టైగర్ జోన్‌గా ప్రకటించి చెంచు ఆదివాసులను మొదట అడవి నుండి ఖాళీ చేయించడం మొదలు పెట్టాయి. ఇప్పుడు ఏకంగా యురేనియం ఖనిజ త్రవ్వకాల కోసం సర్వే మొదలు పెట్టడంతో ఆదివాసులు, ప్రజా సంఘాలు, మేధావులు ఒక తాటిపైకి వచ్చి పోరాటాలు కొనసాగించడంతో తాత్కాలికంగా త్రవ్వకాలు ఆగిపోయాయి. అనుమతి ఇచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రజా పోరాటాలకు తలవొగ్గి అనుమతులు బంద్ పెట్టించాలని కేంద్రానికి అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించింది.

వాస్తవంగా మూల ఆదివాసులు దేశవ్యాప్తంగా 8.6 శాతం వున్నారు. అంటే పదిన్నర కోట్ల మంది వున్నారు. ప్రపంచంలో ఆఫ్రికా తర్వాత అత్యధిక అదివాసీ జనాభా భారతదేశంలోనే వుంది. శక్తివంతమైన ఆదివాసీ పోరాటాలు కొనసాగాయి. ఇప్పుడు తెలంగాణ, దండకారణ్యం, ఒరిస్సా, బీహార్, జార్ఖండ్‌లలో జల్-జంగల్-జమీన్ కోసం ఆదివాసుల నెత్తురు పారుతూనే వుంది. నక్సల్బరీ ఉద్యమానికి 50 వసంతాలు దాటింది. ఇంద్రవెల్లి ఆదివాసుల ఘర్జనకు 40 వసంతాలు దాటింది. నక్సల్బరీ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తున్న మన సీపీఐ (ఎం.ఎల్), ఎమ్‌సీసీఐ పార్టీలు 50వ మన నూతన పార్టీ సీపీఐ (మావోయిస్టు) 15వ వార్షికోత్సవాలను దేశవ్యాప్తంగా కొనసాగిస్తున్న ఈ తరుణంలో నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగంగా దున్నే వారికే భూమి నినాదంతో జల్-జంగల్-జమీన్ ఆత్మగౌరవం-అధికారం కోసం ఆదివాసులు సమరశీలంగా మిలిటెంట్‌గా పోరాటాలను కొనసాగించాలి. నక్సల్బరీ , శ్రీకాకుళం, ఇంద్రవెల్లిలను సృష్టించడం ద్వారానే పోడు భూములను కాపాడుకోగలుగుతాం. రాండి పోరాడితే పోయేది ఏమిలేదు భూమిపై అడవిపై అధికారం సిద్ధిస్తుంది.

**డిమాండ్స్**

1 పోడు భూములపై ఫారెస్టు, పోలీసు శాఖలు సమన్వయంతో చేస్తున్న దాడులను వెంటనే ఆపివేయాలి.

2 ఆదివాసులు, రైతాంగంపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి.

3 ఆదివాసీలను అడవుల నుండి తొలిగించాలని ఫిబ్రవరి 13వ తేదీన ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రద్దు చేయాలి.

4 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ హక్కుల చట్టాన్ని, పెసా చట్టంతో కలిపి అమలు చేయాలి.

5 తిరస్కరించబడిన అటవీ హక్కుల దరఖాస్తులన్నింటిని పెండింగ్ కేసులుగా పరిగణించి వాటిని సమీక్షించి పట్టాలివ్వాలి. కొత్త క్లెయిమ్స్ కూడా పట్టాలివ్వాలి.

6 ఆదివాసీలు, పేదలు సాగు చేసుకుంటున్న అటవీ భూములను హరితహారం పేరుతో గుంజుకోవడం నిలిపివేయాలి.

---

**(4వ పేజి తరువాయి)...**

పార్టీపై, ప్రజలపై విశ్వాసం ఉంచడం ద్వారా ప్రస్తుతం విప్లవోద్యమం ఎదుర్కొంటున్న గడ్డు స్థితిని అధిగమింపజేసి, ఉద్యమాన్ని పురోగమింపజేయగలం. ఇందుకు ఈ అపారమైన అనుభవం మనకు ఎంతగానో తోడ్పడుతుంది. రండి! మనం ఈ అపార విప్లవానుభవంపై ఆధారపడి మూడు అద్భుత ఆయుధాలను బలోపేతం చేసేందుకు దృఢసంకల్పంతో కృషి చేద్దాం! అంతర్జాతీయంగా, దేశీయంగా విప్లవానికి అనుకూలంగా ఉన్న పరిస్థితులను పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు చొరవ చేద్దాం! ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదులను, ప్రతీఘాతకులందరినీ అంతం చేయడానికి కార్మికవర్గ విప్లవ శక్తుల, పీడిత జాతుల, పీడిత ప్రజల సమీకరణనూ, సమైక్య పోరాటాలను వేగవంతం చేయడంలో మన వంతు పాత్రను సఫలీకృతంగా నిర్వహిద్దాం! మన దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని, అంతిమంగా సోషలిజాన్ని-కమ్యూనిజం స్థాపించడం కోసం పీడిత వర్గాల, పీడిత సెక్షన్ల, జాతుల ప్రజలను విముక్తి మార్గంలో నడిపిద్దాం! మన పార్టీ నాయకత్వంలో కొనసాగుతున్న దీర్ఘకాల ప్రజాయుద్ధంలోకి లక్షలాది-కోట్లాది పీడిత తాడిత ప్రజలను సమీకరిస్తూ ప్రజాయుద్ధాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపజేద్దాం! ఈ లక్ష్యసాధన కోసం నేడు మన పార్టీని సైద్ధాంతికంగా, రాజకీయంగా, సైనికంగా, నిర్మాణపరంగా బలోపేతం చేద్దాం! మన పార్టీ 50వ వార్షికోత్సవాల సందర్భంగా రానున్న సంవత్సరాల్లో మన బలాన్ని పెంచుకుంటూ పెద్ద విజయాలను సాధించేందుకు ముందడుగు వేద్దాం! మన దేశంలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టులతో సహా ప్రపంచవ్యాప్తంగా ఫాసిస్టులు, ప్రతిఘాతకులందరూ కాగితపు పులులేననీ, అంతిమంగా వారి పతనం తప్పదనీ, అంతిమ విజయం పీడిత ప్రజలదేనని నిరూపిద్దాం!

# హిందూత్వ, జాతీయ దురహంకార విద్వేష రాజకీయాల గెలుపే - ఎన్నికల్లో మోడీ విజయం

బూర్జువా నేతల బూటకపు వాగ్దానాల రణగొణధ్వనుల మధ్య 17వ లోక్‌సభకు అట్టహాసంగా సార్వత్రిక ఎన్నికలు ముగిసాయి. ఈ ఎన్నికల్లో దేశ ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలేవి చర్చకు రాలేదు. డబ్బు, మద్యం పారించి కులం, మతాన్ని రెచ్చగొట్టి దేశప్రజలను ఆవేశాకావేశాల్లోకి నెట్టి ఓట్లు వేయించుకుని ప్రపంచంలో అతి పెద్ద బూర్జువా పార్లమెంటరీ వ్యవస్థ విజయం సాధించిందని చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో మోడీ నాయకత్వంలో బీ.జె.పి మరొక్కసారి సంపూర్ణమెజారిటితో కేంద్రంలో అధికారానికొచ్చింది. ఎన్నికల్లో 542 పార్లమెంటరీ సీట్లలో 303 సాధించి బి.జె.పి సంపూర్ణ మెజారిటి సాధించగా, దాని మిత్రపక్షాలతో కూడుకొని (ఎన్‌డీఏ) 353 సీట్లు సాధించింది. ప్రతిపక్షాలు ఈసారి ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్నాయి. కాంగ్రెస్ స్వంతంగా 52 సీట్లకు పరిమితం కాగా, దాని మిత్రపక్షాలతో కూడుకుని యుపిఏ 90 స్థానాల్లో మాత్రమే గెలిచింది. ఉత్తరప్రదేశ్‌లో మహా ఘట్‌బందన్ 15 స్థానాలు సంపాదించింది. మొత్తం ప్రాంతీయ పార్టీలకు, ఇతరలకు 99 సీట్లు వచ్చాయి. ఇక చెప్పుకోవాలంటే బి.జె.పి తాకిడిని తట్టుకొని ఒడిస్సాలో నవీన్‌పట్నాయక్, తమిళనాడులో డిఎంకే – కాంగ్రెస్ ఘట్‌బందన్, కేరళలో కాంగ్రెస్, ఏపిలో వైఎస్ఆర్‌సిపి, బెంగాల్‌లో మమతబెనర్జీ గట్టిపోటీ ఇచ్చి అత్యధిక సీట్లు సాధించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో బి.జె.పి తన ఖాతా తెరవలేదు. ప్రధానంగా ఉత్తరభారతంలో బి.జె.పి, కాంగ్రెస్ ముఖాముఖి పోటీపడినా 186 స్థానాల్లో బి.జె.పి 174 స్థానాలు గెలవగా కాంగ్రెస్ 15 స్థానాలు మాత్రమే గెలిచింది. దేశంలో 20 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రాతినిధ్యాన్ని కోల్పోయింది. లోక్‌సభకు ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. వీటిలో అరుణాచల్‌ప్రదేశ్ బి.జె.పి విజయం సాధించగా, తక్కిన రాష్ట్రాల్లో ప్రాంతీయపార్టీలు విజయం సాధించాయి.

2019లో జరిగిన 17వ లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీకి లభించిన ఘనవిజయంకు గల కారణాలను మనం లోతుగా పరిశీలించాలి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ గత ఐదు సంవత్సరాల పరిపాలనలో అనుసరించిన ప్రజావ్యతిరేక విధానాలతో భారతీయ జనతా పార్టీ రాజకీయ ప్రతిష్ఠ క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఈ ధోరణి 2018 డిసెంబర్ వరకు కొనసాగింది. దేశంలో సార్వత్రిక ఎన్నికలు సమీపించి అందుకు అన్ని రాజకీయ పార్టీలు సన్నద్ధం కావడం ప్రారంభించిన సమయంలో పుల్వామా ఘటన జరగటం, దానికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం బాలాకోట్ ఎయిర్ స్ట్రయిక్ నిర్వహించటంతో దేశంలో ఒక్కసారిగా బి.జె.పికి అనుకూలమైన రాజకీయ వాతావరణం ఏర్పడింది. దేశం 'మోడి చేతిలో ఉంటేనే దేశానికి రక్షణ' లభిస్తుందని, మోడీ తీసుకున్న సాహసోపేత చర్య వల్లనే పాకిస్తాన్‌ను త్రిప్పికొట్టామని, 'బలమైన కేంద్ర ప్రభుత్వం' కావాలని, "అబ్‌కా భారీ మోడీ సర్కార్" అనే నినాదాలపై భారతీయ జనతా పార్టీ బలమైన ప్రచారాన్ని కొనసాగించింది. పాకిస్తాన్ వ్యతిరేక ప్రచారంతో దేశవ్యాప్తంగా ప్రజలను ప్రదర్శనలకు ఉసిగొల్పింది. దేశంలో చెలరేగిన ఈ జాతీయ దురహంకార దుమారం (జింగోయిజం) వలన ప్రతిపక్షాలు ఒంటరి అయిపోయాయి. అవి చాలావరకు డిఫెన్స్ స్థితిలోకి నెట్టబడ్డాయి. ఈ రాజకీయ మార్పును ఆర్ఎస్ఎస్, భాజపాలు కలిసి తమకు మరింత అనుకూలంగా మార్చుకుంటూ, ఎన్నికల్లో గెలుపుకు సాధనంగా వాడుకోవడానికి హిందుత్వంతో కలిపి దేశరక్షణ సమస్యను ముడిపెట్టి దేశవ్యాప్తంగా గ్రామ గ్రామానా ప్రచారాన్ని నిర్వహించాయి. దీని ప్రభావం ఉత్తర, పశ్చిమ, మధ్య భారతంలో (ఒక్క పంజాబు మినహా) చాల లోతుగా ప్రజలపై పడింది. బి.జె.పి నేరుగా కాంగ్రెసుతో ముఖాముఖి పోటీ వున్న ప్రాంతాలు కూడా ఇవే కావడం గమనార్హమైన విషయం. ఈ రకమైన రీతిలో ప్రచారం గావించి తూర్పులో (పశ్చిమబెంగాల్, ఒడిస్సా,) ఈశాన్య భారతంలోకి విస్తరించింది. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెసుకు, ఒడిస్సాలో బిజు జనతాదల్‌కు గట్టి పోటీదారుగా నిలిచింది.

ఎన్నికల ప్రచారంలో మోడీ విడవకుండా బాలకోట్ ఎయిర్ స్ట్రయిక్ ప్రచారాన్ని నిర్వహించడం, బాలకోట్ దాడి నిర్వహించిన వారికే ఓటు వేయాలని చెప్పటం, 'భారతసేన మోడిసేన'ని యోగి చెప్పడంతో భారతీయ జనతా పార్టీ దేశ ప్రజల్లో జాతీయ దురహంకారాన్ని మరింత పెంచి, ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి ప్రయత్నించింది. ప్రతిపక్షాలు లేవనెత్తిన నిరుద్యోగం, నోట్ల రద్దు, జిఎస్టీ, రాఫెల్ జెట్ డీల్, రైతాంగ దుస్థితి గురించి ప్రజలు ప్రాముఖ్యతనివ్వలేదు. అయితే ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలపై లోతైన అవగాహన వారికి వున్నప్పటికీ ప్రజలంతా తక్షణం జాతీయ దురహంకారం వైపు కొట్టుకొనిపోయారు.

ఈ ఎన్నికల్లో ఒకవైపు ఎన్డీఏ, మరోవైపు యుపిఏ, ఉత్తరప్రదేశ్‌లో మహ ఘట్‌బందన్, దేశంలో ఇతర ప్రాంతీయ పార్టీలు పోటీపడ్డాయి. ఎన్నికల ముందు 22 ప్రతిపక్షపార్టీలు కలిసి 'మోడీ హఠావో' అనే నినాదం తీసుకొని కొన్ని సమావేశాలు జరిపినప్పటికీ ఈ పార్టీలు ఒకే వేదిక మీద నుండి ఐక్యంగా బి.జె.పికి వ్యతిరేకంగా పోరాడకపోవడం వలన ఈ పార్టీల ఓట్లు చీలిపోయి బి.జె.పికి లాభం కలిగింది. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ ముస్లింలను ఆకర్షించడంతో అక్కడ సమాజ్‌వాది పార్టీ అభ్యర్థులు చాలామంది ఓటమిపాలైనారు.

నేడు దేశంలో భారతీయ జనతా పార్టీ నాయకుడుగా మోడీకి వున్నటువంటి ప్రతిష్ట, ప్రతిపక్షాల్లో ఎవరికి లేకపోవడంతో మోడీ ప్రచారానికి ప్రజలు చాలా ప్రాముఖ్యతనిచ్చారు. మోడీ ప్రతి బహిరంగసభలో 'కమలానికి ఓటువేస్తే ఆ ఓటు మోడీకి వెలుతుందని' పదేపదే చేసిన ప్రచారం భారతీయ జనతా పార్టీకి విజయంలో ఒక

కారణంగా నిలిచింది. కాంగ్రెసుతో సహా ప్రతిపక్షాలు వాటి నాయకులు ఎవరూ కూడా మోడికీ ప్రత్యామ్నాయంగా దేశ ప్రజల ముందుకు రాలేకపోయారు. ఈ రకంగా మోడీ అనే అంశం కూడా భారతీయ జనతా పార్టీకీ దోహదం చేసింది. 'ది హిందూ' పత్రికకు సంబంధించిన 'లోక్‌నీతీ' చేసిన టీమ్ సర్వేలో దేశంలో అధ్యక్ష తరహాలో ఎన్నికల ప్రచారంలో వ్యక్తి నాయకత్వం కేంద్రస్థానంలో వుంచబడిందని చెప్పింది. ఉత్తరప్రదేశ్, కర్ణాటక లాంటి రాష్ట్రాల్లో కుల సమీకరణలు, ఓబిసీ, బహుజన సమీకరణలు ఎన్నికల్లో ఓట్లు సంపాదించలేకపోగా, మోడీ నాయత్వంలో భాజపా సంఘటితీకరణ ఆ పార్టీ గెలుపుకు ప్రాతిపదికనేర్పర్చింది.

ఈ మొత్తం ఎన్నిక సరళిలో ఎలక్షన్ కమీషన్ నిర్వహించిన పాత్ర పూర్తిగా పాక్షికతతో కూడుకొని బి.జె.పి గెలుపుకు దోహదం చేసింది. ఎలక్షన్ షెడ్యూల్‌ను మోడీ, షాలు కొన్ని రాష్ట్రాల్లో కేంద్రీకరించి ప్రచారం చేయడానికి వీలుగా రూపొందించింది. ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్‌ల్లో 7 దఫాలుగా ఎన్నిక షెడ్యూలు రూపొందించడంతో మోడీ, షాలు ఈ రాష్ట్రాల్లో కేంద్రీకరించి ప్రచారం చేసి ఫలితాలు సాధించారు. బెంగాల్ చివరిదశ పోలింగ్‌లో షా నిర్వహించిన రోడ్ షోపై టిఎంసి కార్యకర్తలు దాడి చేశారని ఆయన ఫిర్యాదు చేయటంతో ఒక్క రోజు ముందే అక్కడ ప్రచారాన్ని నిలిపివేయడం, మోడీ నిరంతరం ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తూ బాలకోట్ దాడిని తన ఎన్నికల ఉపన్యాసాల్లో పదేపదే పేర్కొనడం లాంటి విషయాలపై ఎన్నికల కమీషన్ ఎలాంటి చర్యతీసుకోకపోగా, ప్రతిపక్షాలు చేసిన ప్రసంగాల్లో వారిపై కొన్ని చర్యలు తీసుకోవడంతో ఎన్నికల కమీషన్ నిష్పక్షపాత వైఖరిపై ప్రజల్లో చాలా సందేహాలు వచ్చాయి.

పై కారణాలతోపాటు ముఖ్యమైన విషయం దేశ ప్రజలు రెండవసారి మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీకీ అధికారాన్ని ఇవ్వాలని స్పష్టంగా కోరుకున్నారు.

మోడీ ఎన్నికల విజయంలో మూడు రకాల శక్తుల ప్రాబల్యాన్ని మనం గుర్తించవచ్చు. మొదటగా దేశాన్ని మెజారిటీకీ సంబంధించిన సమాజంగా రూపొందించడం; రెండవది– సమాజాన్ని హైందవీకరించడం; మూడవది– మెజారిటి ప్రజలు మధ్యతరగతి ప్రజల ఆకాంక్షల్లో కొట్టుమిట్టాడడం. సమాజంకు సంబంధించిన ఈ సమీకరణల సరళీ ముఖ్యంగా 2014 ఎన్నికల నుండి ముందుకురాగా, 2019 ఎన్నికల్లో మరింత బలోపేతం అయింది.

ఉత్తరప్రదేశ్‌లో ఎస్‌పి, బిఎస్పీ, ఆర్ఎల్‌డి కలిసి ఏర్పాటు చేసిన మహా ఘట్‌బంధన్‌తో బి.జె.పి ఆ రాష్ట్రంలో సగానికి సగం సీట్లు కోల్పోతుందని అందరూ నమ్మారు. సార్వత్రిక ఎన్నికల ముందు గోరఖ్‌పూర్, ఫుల్‌పురిలో జరిగిన ఉపఎన్నికల్లో మహా ఘట్‌బంధన్ ప్రయోగం సత్ఫలితాలు ఇవ్వడంతో కూడ ఘట్‌బంధన్ గెలుస్తుందని అందరూ చెప్పుకున్నారు. అలాగే బి.జె.పి కూడ ఉత్తరప్రదేశ్‌లో కోల్పోయే సీట్లను పశ్చిమ బెంగాల్, ఒడిస్సాలో సాధించాలనే పథకం వేసుకుని ప్రయత్నాలు చేస్తోందని కూడా అన్ని పత్రికలు రాసాయి. కాని ఇందుకు విరుద్ధంగా ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ఆ రాష్ట్రంలో బి.జె.పి కోల్పోయిన స్థానాలు చాల తక్కువే అనే విషయం ఎన్నికల ఫలితాలు సూచించాయి.

పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లో ప్రధానంగా జాట్స్‌ల ఓట్లపై ఆధారపడిన ఆర్ఎల్‌డి నుండి 91% జాట్స్ ఈసారి బి.జె.పికి ఓట్లు వేశారు. సమాజవాది పార్టీకీ బలమైన కులంగా నిలిచే యాదవుల నుండి మూడింటిలో ఐదవవంతు మద్దతు మాత్రమే దొరికింది. అయితే బిఎస్పీకి బలమైన మద్దతు కల్గిన జాటవ్ దళిత సెక్షన్ నుండి నాలుగింట మూడువంతుల ఓట్లు దొరికి కాస్తా ఫర్వాలేదని అనిపించుకొన్నప్పటికీ జాటవేతర దళిత ఓట్లు 50% భాజాపాకు వెళ్ళాయి.

పై తరగతి కులాలు, కూర్మీలు, కొయిరీలు మరియు కింది తరగతికి చెందిన ఓబిసి ఓట్ల సంఘటితీకరణ బి.జె.పి వైపు జరిగినట్లుగా; జాటవ, ముస్లీం, యాదవుల ఓట్లు మహాఘట్‌బంధన్ వైపు జరగలేదు. మొత్తం యుపిలో పై కులాలు, ఓబిసీలు 50% కాగా, దళితులు, ముస్లీంలు, యాదవులు 40% మాత్రమే వున్నారు. మొత్తంగా చూస్తే కులాల సమీకరణలో కూడ బి.జె.పినే ముందుంది. అయితే ఉత్తరప్రదేశ్‌లో అధికారంలో వున్న యోగి ప్రభుత్వంపై ప్రజల్లో ఒకమేరకు అసంతృప్తి వుంది. ముఖ్యంగా 'గో రక్షక' విధానంతో లావరిస్‌గా తిరిగే పశువులతో చాలా ఇబ్బందులున్నాయని 83% ప్రజలు అసంతృప్తితో వున్నారు. అయినప్పటికీ స్థానిక సమస్యలను అధిగమించి కేంద్ర ఎన్నికల్లో బి.జె.పి విజయం సాధించింది. మొత్తంగా చూస్తే మహాఘట్‌బంధన్ కుల సమీకరణలపైన ఆధారపడగా, బి.జె.పి సమాజాన్ని విభజించి బహుళ ప్రజల హిందూ ఓటుబ్యాంకు సంఘటితీకరణపై ఆధారపడి ఉత్తరప్రదేశ్‌లో విజయం సాధించింది. బీహార్‌లో కూడా ఇదే ప్రయోగంతో బి.జె.పి ఘట్‌బంధన్ విజయం సాధించగా, ఆర్జెడీ నాయకత్వంలో ఘట్‌బంధన్ ఘోరంగా విఫలం అయింది. బిహార్‌లో యాదవుల, ముస్లీం ఓటుబ్యాంకు కలిగిన ఆర్జెడీ ఈసారి ఒక్క సీటు కూడా సాధించలేదు.

పశ్చిమ బెంగాల్‌లో బలమైన టిఎంసితో పోటీపడి బి.జె.పి 40సీట్లలో 18సీట్లు సాధించింది. ఈ రాష్ట్రంలో దశబ్దాలుగా పథకం ప్రకారం ఆర్ఎస్ఎస్ పనిచేస్తున్నది. ఇక్కడ కూడ మెజారిటికి చెందిన హిందువులను సంఘటితీకరణం చేయడంపై బి.జె.పి, ఆర్ఎస్ఎస్‌లు పని చేశాయి. టిఎంసి ప్రభుత్వం ముస్లీంలకు ఇస్తున్న రాయితీలపై హిందువులను రెచ్చగొట్టె పని చేస్తూ వచ్చింది. దుర్గాపూజ పేరిట బి.జె.పి చేస్తున్న పెద్దపెద్ద జన సమీకరణలను మమతా బెనర్జీ అడ్డుకోవడాన్ని హిందువుల్లో ప్రచారం చేసింది. ఈ రకంగా హిందువులను సంఘటితం చేస్తూనే, టిఎంసి పార్టీలో చీలికలు ప్రోత్సాహించడం ఆ పార్టీ ఎక్కడ బలహీనంగా వుందో అక్కడ కేంద్రీకరించి స్థానిక టిఎంసి కార్యకర్తలను ఆకర్షించింది. దీనికితోడు టిఎంసి పార్టీ బాధితులైన సిపిఎం కార్యకర్తలు పెద్దసంఖ్యలో బి.జె.పికీ మద్దతునిచ్చారు. ప్రధానమంత్రి మోడీ, బి.జె.పి అధ్యక్షుడు షా ఈ రాష్ట్రంలో చాలా సభలు నిర్వహించి బి.జె.పి కార్యకర్తలు రెచ్చిపోయేలా

ప్రసంగాలు చేశారు. దీని వలన పశ్చిమ బెంగాల్‌లో గణనీయమైన స్థానాల్లో బి.జె.పి విజయం సాధించింది.

కర్ణాటకలో ప్రధానంగా బి.జె.పి పశ్చిమ, ఉత్తర కర్ణాటకలోనే బలంగా వుండేది. అయితే ఈసారి అది జెడి(ఎస్)కు బలమైన ప్రాంతాలైన పాత మైసూర్ రీజియన్‌లోకి ప్రవేశించింది. అలాగే హైదరాబాద్ కర్ణాటకలోకి కూడ విస్తరించింది. దీనితో పాటు జె.డి(ఎస్), కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వంలో గల లొసుగులను, వారి మధ్య తరుచుగా తలెత్తుతున్న గొడవలతో ప్రజల్లో వారు కోల్పోతున్న ప్రతిష్టను ఉపయోగించుకొని ఈసారి ఎన్నికల్లో రికార్డు స్థాయిలో విజయాలు సాధించింది. ఈ రాష్ట్రంలో హిందూత్వ పునాదిపై బి.జె.పి బలమైన పార్టీగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.

2018 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ గెలిచిన మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఈ పార్లమెంటరీ ఎన్నికల్లో ఆ పార్టీకి భారీ పరాజయం సంభవించింది. కాంగ్రెసు పార్టీ ఈ రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన వెంటనే 2 లక్షల రూపాయల వరకు రైతు ఋణాలు రద్దుచేయడం, వ్యవసాయానికి విద్యుత్ అందించడంలో కొత్త విధానాలు, చిన్న, మధ్య తరగతి రైతులకు పెన్షన్‌లు ఇవ్వడం లాంటి సంస్కరణలు అమలు చేస్తున్నది. ఈ రాష్ట్రాల్లో ప్రభుత్వాల పట్ల వ్యతిరేకత లేనప్పటికీ ప్రజలు భారీగా ఈ ఎన్నికల్లో బి.జె.పి వైపు మొగ్గారు. భారతదేశపు న్యూక్లియర్ పవర్, జాతీయ భద్రత, టెర్రరిజంపై యుద్ధం, బాలకోట్ సర్జికల్ స్ట్రయిక్, బలమైన ప్రభుత్వం అవసరమని మోడీ చేసిన ప్రచారం ప్రజలనాకర్షించింది. దీనితో ప్రజలు బి.జె.పికి భారీగా ఓట్లు వేశారు. ఈ రాష్ట్రాల్లో మొత్తం 65 సీట్లలో బి.జె.పి 62 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెసుకు 3 సీట్లు మాత్రమే వచ్చాయి. ప్రజలు రాష్ట్ర, కేంద్ర ఎన్నికల మధ్య బేదాన్ని చూపెట్టారు.

దక్షిణాదిలో కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లో బి.జె.పికి ఒక్క సీటుకూడా దక్కలేదు. తెలంగాణాలో మాత్రం ఈసారి 4 సీట్లు వచ్చాయి. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ఫలితాల్లో బి.జె.పి పట్ల దక్షిణాది ప్రజల్లో ఏ స్థాయిలో వ్యతిరేకత వుందో అర్థం చేసుకోవచ్చు. తమిళనాడులో జెల్లికట్టు ఉద్యమం నుండి బి.జె.పి తమిళనాడు రాజకీయాల్లో తలదూర్చడం, ఏఐడీఎంకే కేంద్రానికి తొత్తుగా వ్యవహరించడం మొదలు ప్రజల్లో బి.జె.పి వ్యతిరేకత పెరుగుతూ వచ్చింది. 'ఆక్యుపై మెరినా బీచ్' ఉద్యమం మొదలు తమిళనాడులో బి.జె.పికి, కేంద్రంకు వ్యతిరేకంగా ప్రజలు ముఖ్యంగా యువకులు, విద్యార్థులు అనేక పోరాటాలు నిర్వహించారు. ఈ ఉద్యమాలను డిఎంకె సమర్థిస్తూ రావడంతో ప్రజలు డిఎంకేను భారీ మెజారిటితో గెలిపించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సిన స్పెషల్ కేటగిరి ఇవ్వకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి ఏర్పడింది. రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీ నాయకుడైన జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో బలమైన ముఖ్యమంత్రి అభ్యర్థిగా ముందుకు రావటం వలన అధికారంలో వున్న టి.డి.పి ఘోరమైన ఓటమికి గురికావటంతో పాటు బి.జె.పి గతంలో గెలిచిన సీట్లను కూడా కోల్పోయింది.

కేరళలో హిందూత్వ హత్య రాజకీయాలతో పాటు శబరిమలలో ఆందోళనలు నిర్వహించినప్పటికీ బి.జె.పి వైపు ప్రజలు మొగ్గలేదు. ఈ మూడు రాష్ట్రాల్లో ప్రజల ప్రాంతీయ ఆకాంక్షలు, జాతి, భాషా ప్రత్యేకతలు, బలమైన ప్రాంతీయ నాయకత్వ అంశాలు బలంగా పనిచేశాయి. వీటిని ఎదుర్కొని బి.జె.పి నిలబడలేకపోయింది. ప్రత్యేకంగా తమిళనాడులో హిందూత్వ, ఉత్తర భారతదేశ, హింది భాషా వ్యతిరేక భావనలు బలమైన మోతాదులో వున్నాయి.

తెలంగాణాలో బి.జె.పి సికింద్రాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణకు చెందిన ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ నియోజకవర్గాల్లో గెలిచింది. ఉత్తర తెలంగాణ నియోజక వర్గాలు టి.ఆర్.ఎస్‌కు బలమైన జిల్లాలు. ఈ నియోజక వర్గాలల్లో బి.జె.పి గెలుపుకు హిందూత్వ రాజకీయ ప్రాతిపదిక కాకుండా స్థానిక రాజకీయ పరిస్థితులు దోహదం చేశాయి. కాంగ్రెసు పార్టీ దక్షిణ తెలంగాణాలో కేంద్రీకరించి 3 సీట్లలో విజయం సాధించింది. ఈ ఫలితాతో టి.ఆర్.ఎస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని అంచనా కట్టవచ్చు. స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కవిత నిజామాబాద్ స్థానంలో ఓటమికి గురైంది. అయితే కేసీఆర్ పట్ల పెరుగుతున్న అసంతృప్తిని వుపయోగించుకోవడానికి ఉత్తర తెలంగాణాలో కేంద్రీకరించినట్లైతే కాంగ్రెసుకు కూడా అవకాశాలు మెరుగయ్యేవి. ఆ మేరకు బి.జె.పికి నష్టం కలిగేది.

ప్రతిపక్షాలు ప్రజల సామూహిక, ఆర్థిక సమస్యలతో పాటు బి.జె.పి వైఫల్యాలను బలంగా బహిర్గతపరచకుండా కుల, సాఫ్ట్ హిందూత్వ రాజకీయాలతో బి.జె.పిని ఎదుర్కోలేక చతికిలబడినాయి. ఈ పార్టీలు పోరాటాలు చేస్తూ, బి.జె.పికి వ్యతిరేకంగా గట్టిగా నిలబడినా చరిత్ర లేదు. దానికితోడు ఈ పార్టీలు అధికారంలో వున్నకాలంలో ప్రజావ్యతిరేక విధానాలు చేపడుతూనే వున్నాయి. బూటకపు వాగ్దానాలు కుమ్మరించి అవి అమలు చేయకుండా పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాదులకు ఊడిగం చేస్తూనే వున్నాయి. దానితో దినదినం బి.జె.పి తన శక్తిని పెంచుకుంటూ బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిజాన్ని దేశ ప్రజలపై రుద్దుతున్నది.

నరేంద్రమోడీ పరిపాలనలో దేశ ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అయింది. జిడిపి రేటు 6% కిందికి పడిపోయింది. నిరుద్యోగం 6.5%పెరిగింది. నోట్ల రద్దు, జిఎస్టీతో ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడింది. రైతాంగం నిస్సహాయ స్థితిలోకి నెట్టబడి వేలాదిమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కార్మికుల హక్కులు హరించివేయబడుతున్నాయి. చిన్న, మధ్యతరగతి పరిశ్రమలు దెబ్బతిన్నాయి. సామ్రాజ్యవాదులకు దేశాన్ని బార్లతెరిచి ఎఫ్‌డీఐని వందశాతం ప్రభుత్వరంగ పరిశ్రమల్లోకి ఆహ్వానించారు. ఎగుమతులు

మిగతా 15వ పేజీలో ...

# బ్రెగ్జిట్ (బ్రిటన్ వైదొలగడం) - బ్రిటన్ పాలక వర్గ పార్టీల్లో పెరిగిన అస్థిరత

2017లో బ్రిటన్ ఈయూతో కుదుర్చుకున్న ఒప్పందం బ్రిటన్ పాలకవర్గ పార్టీల్లో కలకలం రేపుతున్నది. ఈ ఒప్పందం ప్రకారం రెండు సంవత్సరాల్లో ఈయూ నుండి బ్రిటన్ వైదొలగడంపై ఇప్పటికీ అనిశ్చితి కొనసాగుతున్నది. ఒప్పందం అమలుకు బ్రిటన్ ప్రధానమంత్రి ఈయూతో సంప్రదింపులు జరిపి 2019 అక్టోబర్ వరకు సమయాన్ని సంపాదించింది. కాని ఈ సంక్షోభం పరిష్కారంలో విఫలమైన బ్రిటిష్ ప్రధానమంత్రి థెరిసా మే తన పదవికి రాజీనామాకు సిద్ధపడింది. ఇలా బ్రిటన్ రాజకీయాల్లో ఊహించని మలుపులకు దారితీస్తున్నది.

1952లో ఐరోపా బొగ్గు ఇనుము సమాఖ్య (యూరోపియన్ స్టీల్ అండ్ కోల్ కమ్యూనిటి) ఏర్పడింది. అందులో జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ మొదలైన దేశాలు పారిశ్రామికంగా సహకరించుకున్నాయి. ట్రీటీ ఆఫ్ రోమ్ తరువాత 1957లో ఐరోపా ఆర్థిక సమాఖ్య (ఈఈసీ) ఏర్పడింది. నెదర్లాండ్స్, బెల్జియం, లక్సెంబర్గ్‌లు 'బెనెలక్స్' పేరిట సమాఖ్యగా ఆవిర్భవించాయి. ఇలా మూడు దేశాలు కలసిపోవడం రాజకీయంగా చెప్పుకోదగిన ముందడుగు. 1973లో ఐరోపా ఆర్థిక సమాఖ్యలో బ్రిటన్ చేరింది. బెల్జియం రాజధాని బ్రసెల్స్‌ను కేంద్ర కార్యాలయంగా చేసుకొని 1993లో ఈఈసీ ఐరోపా సమాఖ్య(ఈయూ)గా రూపాంతరం చెందింది. క్రమంగా ఈయూలో చేరే దేశాల సంఖ్య పెరుగుతూనే వుంది. మొదట్లో జర్మనీ, ఫ్రాన్సులు ఐరోపా సమాఖ్యలో బ్రిటన్ చేరికను వ్యతిరేకించాయి. బ్రిటన్ సారథ్యంలోని కామన్‌వెల్త్ ఈయూ తరహాలో పురోగతి సాధించలేదు. గడచిన మూడు దశాబ్దాల్లో ఈయూలో 28 దేశాలు చేరడమే సమాఖ్య పురోగమన వేగానికి నిదర్శనం. వీటి మధ్య సరిహద్దులు నామమాత్రం. ఈయూ సూత్రావళి మేరకు ప్రజలు, వస్తువులు అన్ని దేశాల మధ్య ఎలాంటి ఆటంకం లేకుండా ప్రయాణించవచ్చు. ఆయా దేశాలన్నీ కలిసికట్టుగా 'షెంజెన్ వీసా' (వీసా, పాస్‌పోర్ట్ బదులు ఫార్మల్ డాక్యుమెంట్) పద్ధతిని పాటిస్తున్నాయి. దీనివల్ల పర్యాటకులకు ఎంతో సౌకర్యం. యూరోజోన్ పేరిట ఐరోపాలోని 19 దేశాలు తమ కరెన్సీలను సైతం రద్దుచేసుకొని యూరో కరెన్సీని చలామణీలోకి తీసుకువచ్చాయి. వివిధ దేశాలు కలసి పనిచేస్తే ఎన్ని లాభాలుంటాయో ఐరోపా ఉదాహరణ.

ఏటా లక్షలమంది నిర్వాసితులు ఐరోపాలో ప్రవేశిస్తున్నారు. ఆఫ్రికానుంచి ప్రమాదకరంగా రక్షణలేని పడవలలో ఇటలీకి అటునుంచి ఇతర ఐరోపా దేశాలకు చేరుతున్నారు. మరోవంక టర్కీద్వారా సిరియన్లు, ఇతరులు లక్షల సంఖ్యలో ఐరోపాకు చేరుతున్నారు. బ్రిటన్ దీవి కాబట్టి తనను తాను సులభంగానే ఈ అక్రమ వలసల బారినుంచి కాపాడుకోగలదు. కానీ, ఈయూలో కొనసాగితే తూర్పు ఐరోపా దేశాలనుంచి పెద్దఎత్తున వచ్చే వలసలను భరించాల్సి వుంటుంది. ఈయూ పౌరులు వీసా వర్క్ పర్మిట్‌లు లేకుండా ఐరోపాలోని ఏ దేశంలోనైనా పనిచేయవచ్చు. వీరి సంఖ్య అంతకంతకూ పెరిగి భవిష్యత్తులో బ్రిటన్ రాజకీయాలను శాసించే పరిస్థితి తలెత్తవచ్చునన్న భయంతో పాటు ఈయూకు ఏటా చెల్లించాల్సిన డబ్బు అంతకంతకూ పెరిగిపోతుండటం కూడా 'బ్రెగ్జిట్' దిశగా బ్రిటన్ అడుగులు కదపడానికి కారణమయ్యాయి. బ్రిటన్ చట్టాలను ఐరోపా న్యాయస్థానం ప్రభావితం చేయవచ్చునని ఆందోళన వుంది.

ఈయూ 2019 ఏప్రిల్ నుంచి కొత్త పన్నుల విధానం ప్రవేశపెడుతోంది. పన్ను ఎగవేతలకు వ్యతిరేకంగా ఈయూ అమలు చేయతలపెట్టిన చట్టం అక్రమాలను అరికడుతుంది. దేశాల మధ్య చట్టాల్లో తేడాలను కార్పొరేట్ సంస్థలు ఇప్పటివరకూ తమకు సానుకూలంగా మార్చుకున్నాయి. ఇక మీదట అందుకు వీలుకాదు. అందుకే బ్రిటన్‌లోని అత్యంత సంపన్నులు ప్రజాభిప్రాయాన్ని వివిధ మార్గాల ద్వారా 'బ్రెగ్జిట్'కు అనుకూలంగా ప్రభావితం చేశారు.

28 దేశాలతో కూడిన ఈయూ కూటమిపై జర్మనీ, ఫ్రాన్స్ దేశాలు నిర్ణయాత్మక శక్తిగా వ్యవహరిస్తున్నాయి. 1973 నుంచి యునైటెడ్ కింగ్‌డమ్ (బ్రిటన్)కు ఇది ఇబ్బందికరంగా మారింది. దీంతో బ్రిటన్ అమెరికాతో ప్రత్యేక సంబంధాలను ఏర్పర్చుకుంది. బ్రిటన్ ప్రాబల్యాన్ని అడ్డుకోవడంలో మరో కీలక సాధనం నాటో. ఈ పరిస్థితుల్లో ఈయూలో బ్రిటన్ కొనసాగడంపై కన్సర్వేటివ్ యూనియనిస్టు పార్టీ (టోరీ పార్టీ)లో విభేదాలు పొడచూపాయి. అదే సమయంలో ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి మితవాద శక్తులు ఈయూ సభ్యత్వంపై వివాదాన్ని లేవనెత్తాయి. తద్వారా తమ జాతివాదం, వలస వ్యతిరేకత ఎజెండాను తెరపైకి తెచ్చాయి.

ఈయూలో బ్రిటన్ భాగస్వామ్యాన్ని కలిగి వుండటం వల్ల తమ ప్రయోజనాలు దెబ్బతింటాయని బ్రిటిష్ పౌరులు ముఖ్యంగా విద్యార్థులు, పరిశోధకులు, వాణిజ్యవేత్తలు మూడేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో ఈ అంశంపై 2016 జూన్ నెలలో ఆనాటి ప్రధాని డేవిడ్ కెమెరాన్ రెఫరెండం నిర్వహించారు. ఈయూ నుంచి వైదొలగడానికి అనుకూలంగా 51.4% మంది, వ్యతిరేకంగా 49% మంది ఓటు వేశారు. తీరా బ్రిటన్ వైదొలగే ప్రక్రియ పూర్తికాక ముందే కెమెరాన్ వైదొలిగారు. ఆయన స్థానే థెరిసా మే ప్రధాని బాధ్యతలు చేపట్టారు. ఆమెకు మొదట బ్రెగ్జిట్ ఇష్టం లేకపోయినా, రెఫరెండం ఫలితాన్ని అమలు జరిపే బాధ్యత తనపై పడటం వల్ల పార్లమెంటులో ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని ఆమోదింపజేయడానికి గడిచిన రెండున్నర సంవత్సరాలుగా ఆమె అనేక ప్రయత్నాలు చేశారు.

బ్రిటన్ 27 దేశాలతో 2018 నవంబర్ 25న 585 పేజీల బ్రెగ్జిట్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దాన్నే బ్రెగ్జిట్ ఒప్పందంగా పిలుస్తున్నారు. ఈయూ భాగస్వామ్యాన్ని వదులుకుంటున్నందువల్ల అందుకు పరిహారంగా బ్రిటన్ 3,900కోట్ల పౌండ్లు చెల్లించాలని ముసాయిదా నిర్దేశిస్తోంది. దీంతోపాటు బ్రిటన్‌లో భాగంగా వున్న ఉత్తర ఐర్లాండ్

ఈయూ నిబంధనలే వర్తించాలని అది కోరుతోంది. ప్రధానంగా ఈ రెండు అంశాలనూ అటు లేబర్‌పార్టీ, ఇటు కన్సర్వేటవ్ పార్టీలోని అత్యధికులు గట్టిగా వ్యతిరేకిస్తున్నారు.

**బ్యాక్ స్టాప్ (దీుఖఎ ర్శీజూ) పరిష్కారం**

బ్రెగ్జిట్ ఒప్పందంపై ఒకే అవగాహణకు వచ్చే విషయంలో ఉత్తర ఐర్లాండ్ (యునైటెడ్ కింగ్‌డమ్‌లో భాగం), రిపబ్లిక్ ఆఫ్ ఐర్లాండ్ (యూరోపియన్ యూనియన్‌లో భాగం)ల మధ్యగల బార్డర్ ఎలా వుండాలనే అంశంలో విబేధాలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్నాయి. ఈ సమస్య చాలా జఠిలంగా మారింది.

ఈ దేశాల మధ్య బార్డర్‌లో ఎలాంటి ఆంక్షలు వుండకూడదనే విషయాన్ని అందరూ గుర్తిస్తున్నారు. ఈ రెండు దేశాల మధ్య 1998 గుడ్‌ఫ్రైడే ఒప్పందం జరగడంతో బార్డర్‌లో వున్న చెక్‌పోస్టులను ఎత్తివేశారు. ఇవి ప్రస్తుతం పని చేయడం లేదు. బ్రెగ్జిట్ ఒప్పందం కుదిరి యుకే, ఉత్తర ఐర్లాండ్‌లు ఈయూ నుండి వైదొలిగితే సరిహద్దుల్లో మరలా కస్టమ్స్ చెక్‌సోస్టులను ప్రారంభించాల్సి వుంటుంది.

ఈ దేశాల మధ్యగల సామాజిక, ఆర్థిక సంబంధాలు ఈ బార్డర్ గుండా నిరంతరం కొనసాగుతున్న ప్రజల, వాహనాల రవాణ ద్వారానే బలపడటానికి ఉపయోగపడుతుందని లేనిచో మళ్లీ పాత ఘర్షణలు (ఐర్లాండ్ ఘర్షణ) ముందుకు రావడానికి అవకాశం వుందని, అంతేగాక ఈయూ ఆంక్షలకు మొత్తం యునైటెడ్ కింగ్‌డమ్ గురౌతుందని బ్రిటన్ ఎంపీలు, బ్రెగ్జిట్ గట్టి మద్దతుదారులైన డియుపి పార్టీ ఈ చెక్‌పోస్టులను వ్యతిరేకిస్తున్నది. దీని ఫలితంగా బ్రెగ్జిట్ ఒప్పందంలో బ్యాక్‌స్టాప్ అనే పరిష్కారాన్ని చూపారు. దీని ప్రకారం రెండు దేశాల మధ్య గట్టిగా వేరుచేసే బార్డర్ (చెక్‌పోస్టులు) ఉనికిలో వుండదని అయితే అన్ని రకాల నిబంధనలతో కూడిన బ్యాక్‌స్టాప్ అనే విధానం కొనసాగుతుందని బ్రెగ్జిట్ ఒప్పందంలో చెప్పారు. ఈ పరిష్కారాన్ని కూడా డియుపి పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. దీనితో బ్రెగ్జిట్ ఒప్పందం బ్రిటన్ పార్లమెంట్‌లో ఆమోదం పొందడానికి పెనుసవాల్ ఎదురైంది.

ఈయూ సింగిల్ మార్కెట్, కస్టమ్స్ యూనియన్ నుంచి నిష్క్రమించిన తరువాత బ్రిటన్-ఈయూ మధ్య సంబంధాలపై కుదుర్చుకున్న ఒప్పందం, రాజకీయ డిక్లరేషన్ బ్రిటన్ ప్రజలకు నష్టదాయకంగా వున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బ్రెగ్జిట్‌ను వ్యతిరేకించే వారంతా ఈయూలోనే బ్రిటన్ కొనసాగాలని కోరుకునేవారు కాదు. వీరిలో భిన్న ధోరణులు వున్నాయి. వలస వ్యతిరేకత, జాతి దురహంకారమే ఎజెండాగా వున్న యుకెఐపి వంటి మితవాద శక్తులు ఈయూ నుంచి బయటకు వస్తే వలసలకు అడ్డుకట్ట వేయవచ్చని భావిస్తున్నాయి. పాలక కన్సర్వేటివ్స్‌లో కొందరు ఈయూతో కొనసాగితేనే మంచిదని వాదిస్తున్నారు. లేబర్ పార్టీ, వామపక్షాలు బ్రిటన్‌పై ఈయూ రుద్దుతున్న పొదుపు చర్యలు, కార్మిక హక్కులనుహరించే చట్టాలకు స్వస్తి పలకాలని కోరుకుంటున్నాయి.

ఈయూ నుంచి బ్రిటన్ వైదొలగే ప్రక్రియను థెరిసా మే 2017 మార్చి 29న ప్రారంభించారు. రెండేళ్ళలో అంటే 2019 మార్చి 29వ తేదీ నాటికి బ్రిటన్ వైదొలగాల్సి వుంది. లిస్బన్ ఒప్పందం (ఆర్టికల్ 50) ప్రకారం ఈయూ నుంచి వైదొలగడానికి రెండేళ్ళు మించి వ్యవధి ఇవ్వడానికి వీలులేదు. ఈయూ కోర్టు ఆర్టికల్ 50 ప్రకారం బ్రెగ్జిట్ ఒప్పందాన్ని రద్దుచేసుకోవచ్చని తీర్పు ఇచ్చింది. పార్లమెంటు సభ్యుల్లో అధిక సంఖ్యాకులు దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఈయూ నుంచి బ్రిటన్ వైదొలిగితే ఐర్లాండ్-ఉత్తర ఐర్లాండ్‌ల మధ్య వున్న విభజన రేఖ ఇకపైన ఈయూ, బ్రిటన్‌ల మధ్య విభజన రేఖ అవుతుంది. దీనివల్ల స్వేచ్ఛావాణిజ్యం దెబ్బతింటుందని బ్రిటిష్ వాణిజ్యవేత్తలు గగ్గోలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో థెరిసా మే పరిస్థితి ఇరకాటంలో పడింది. పార్లమెంటు సభ్యులకు నచ్చజెప్పేందుకు ఆమె గడిచిన పద్దెనిమిది మాసాలుగా తీవ్ర యత్నాలు కొనసాగిస్తున్నారు.

మొదట బ్రెగ్జిట్ కోసం ఏర్పర్చుకున్న నిబంధనల ప్రకారం బ్రిటన్ 2019 మార్చి 29 నాటికి ఈయూ నుంచి వైదొలగవలసి వుంది. కానీ థెరిస్సా మే ఈయూతో కుదుర్చుకున్న బ్రెగ్జిట్ ఒప్పందాన్ని బ్రిటన్ పార్లమెంటు దిగువ సభ తిరస్కరించింది. 2019 మార్చి 14న దిగువ సభలో బ్రెగ్జిట్ ఒప్పందం లేకుండానే బ్రిటన్ ఈయూ నుంచి వైదొలగాలని ప్రతిపాదన థెరిస్సా మే ప్రవేశపెట్టారు. ఆ ప్రతిపాదనను కూడా సభ్యులు తోసిపుచ్చారు. అనంతరం బ్రెగ్జిట్ కోసం రెండోసారి యూకేలో రెఫరెండం నిర్వహించాలన్న ప్రతిపాదన ప్రవేశపెట్టగా దాన్ని కూడా సభ భారీ మెజారిటీతో తిరస్కరించింది. ఒప్పందాన్ని మార్చేందుకు ఈయూ అంగీకరించడం లేదు. దాన్ని మొదట ఏప్రిల్ 12వ తేదీ దాకా ఈయూ తాత్కాలికంగా పొడిగించింది. మళ్లీ మరో ఆరు నెలల పాటు, అంటే 2019 అక్టోబర్ 31 దాకా పొడిగిస్తున్నట్లు ఏప్రిల్ 11న ప్రకటించింది.

ఈయూ నుంచి విడిపోవడానికి వ్యాపారపరమైన అంశాలు కూడా ప్రధానాంశంగా మారాయి. వ్యాపార వ్యవహారాలలో అనేక పరిమితులను విధిస్తున్నారనీ, ఏటా సభ్యత్వ రుసుము కింద వందల కోట్ల పౌండ్లు వసూలు చేస్తున్నారనీ, అంతిమంగా బ్రిటన్‌కు నష్టం వాటిల్లుతున్నందున ఈయూ నుంచి వైదొలగాలన్న డిమాండ్‌కు వ్యాపార వర్గాల నుంచి మద్దతు లభించింది. మరో ముఖ్యాంశం, ఉన్నత విద్య కోసం ఈయూ దేశాల మధ్య విద్యార్థులు స్వేచ్ఛగా వెళ్ళే అవకాశాన్ని బ్రెగ్జిట్ వల్ల కోల్పోవాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో థెరిసా మే ఈయూ నాయకులతో జరిపిన సంప్రదింపులు ఫలించడంతో బ్రెగ్జిట్ (బ్రిటన్ వైదొలగడానికి) వ్యవధిని పొడిగించేందుకు ఈయూ దేశాలు అంగీకరించాయి.

టోరి పార్టీలో నిరంతరం ఎంపీలు లేవనెత్తుతున్న బ్రెగ్జిట్ సమస్యను రెఫరెండం జరిపి ముగించాలని అప్పటి ప్రధానమంత్రి డేవిడ్ కెమెరాన్ ఆలోచించి రెఫరెండం నిర్వహించాడు. ఈ రెఫరెండం ఫలితాలు ప్రధానమంత్రి డేవిడ్ కెమెరాన్ ఆలోచించిన దానికి భిన్నంగా వచ్చాయి. ఇది వారి తలకే చుట్టుకొంది. దీనితో డేవిడ్ కెమెరాన్ ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయడం, ఆ తర్వాత థెరెసా మే అధికారానికి రావడం ఇప్పుడు ఆమె కూడ రాజీనామాకు సిద్ధం కావడం జరిగిపోయాయి. కాని బ్రెగ్జిట్ సమస్య పరిష్కారం దిశగా సాగడం లేదు. అది మరింత సంక్లిష్టతలో ఇరుక్కొనిపోయింది. టోరీ పార్టీ

లాగానే ప్రతిపక్ష పార్టీ అయిన లేబర్‌పార్టీ నాయకుడు జెర్మి కార్బైన్ కూడ ఈ

రెఫరెండం విషయంలో దూరదృష్టితో వ్యవహరించలేదు. రెఫరెండం ఫలితం తర్వాత లేబర్‌పార్టీలో కూడ భిన్నాభిప్రాయాలు ముందుకు వచ్చాయి. ఇలా ఈ రెండు పార్టీల్లో కూడ బ్రెగ్జిట్ సమస్యను పరిష్కరించడానికి ఐక్యత కుదరడం లేదు.

బ్రెగ్జిట్ సమస్యను పరిష్కరించడానికి దిగువ సభలో మెజారిటీ అవసరమని 2017లో టోరి పార్టీ నాయకురాలు ప్రధానమంత్రి థెరిసా మే దిగువ సభకు ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికల్లో టోరి పార్టీ మెజారిటీ సాధించలేకపోయింది. దీనితో బ్రెగ్జిట్‌కు గట్టి మద్ధతుదారులైన నార్త్ ఐర్లాండుకు చెందిన డెమోక్రటిక్ యూనియన్ పార్టీ (DUP) మద్ధతుతో అధికారం నిలబెట్టుకోవాల్సి వచ్చింది. అయితే డీయుపి పార్టీ తీసుకొనే వైఖరి వలన బ్రెగ్జిట్ సమస్య మరింత జఠిలమైంది.

2015లో రెఫరెండం సందర్భంగా ఉద్యమం ప్రారంభించిన లీవ్ (Leave) కాంపెయిన్ రెఫరెండంపై ప్రభావం వేసింది. ఈ లీవ్ ఉద్యమం వెనుక పెద్ద మల్టీనేషనల్ బ్యాంక్ వుందని ఇపుడు బ్రిటన్‌లో విచారణ జరుగుతున్నది. ఆరోన్ మల్టినేషనల్ బ్యాంక్ లీవ్ ఉద్యమానికి 8 మిలియన్ల డాలర్లు సమకూర్చిందనీ ఈ ఆరోపణపై విచారణ జరుగుతున్నది. దీని ద్వారా లీవ్ ఉద్యమం డబ్బుతో తన ప్రభావాన్ని చూపిందని బ్రెగ్జిట్ ఓటుకు విలువ లేదని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. బ్రిటన్‌లోని మల్టీనేషనల్ బ్యాంకులు, కంపెనీల ప్రోద్బలంతోనే ఈ రెఫరెండం నిర్వహించబడిందని ఈ వాస్తవాలు తెలియజేస్తున్నాయి. ఈ రెఫరెండంలో బ్రెగ్జిట్‌కు అనుకూలంగా ఓటు వేసిన వారు విద్యాధికులు కాకుండా, మధ్యతరహా విద్యావంతులు (Sqeezed Middle) ఓటు వేశారు. బ్రిటన్‌లో రోజురోజుకు పెరిగిపోతున్న ఆర్థిక సంక్షోభం వలన నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది. దీనితో మధ్యతరహా విద్యావంతులు బ్రెగ్జిట్‌కు గట్టి మద్ధతుదారులుగా ముందుకు వచ్చారు.

ప్రస్తుతం లేబర్‌పార్టీ నాయకుడు జెర్మి కార్బైన్ కూడ చిక్కుల్లో వున్నాడు. యూరోపియన్ యూనియన్ అమలులో పెట్టిన పొదుపు చర్యలతో (ఆస్టీరిటి) ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. ప్రభుత్వం వాగ్ధానం చేసినట్లుగా జాతీయ ఆరోగ్య స్కీం (National Health Scheme)కు సరిపోయే నిధులు కేటాయించలేదు. ఇళ్లు లేనివాళ్ళ సంఖ్య రికార్డు స్థాయికి పెరిగిపోయింది. 3.7 మిలియన్ల పిల్లలు దుర్భరమైన పరిస్థితుల్లో జీవిస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న పొదుపు చర్యల వలన స్థానిక పరిపాలన సంస్థలకు ప్రభుత్వం సరిపడ ఫండ్స్ కేటాయించకపోవడంతో అవి సరిగ్గా పని చేయలేకపోతున్నాయి. దీనితో విద్యాసంవత్సర పని దినాలను తగ్గించి వేస్తున్నాయి. ఈ కారణంగా విద్యను ప్రమాణాలపై నడపలేకపోతున్నాయి. బ్రిటన్ ప్రజలు ఎదుర్కొనే ఈ దుర్భర పరిస్థితులపై లేబర్‌పార్టీతో సహా ఇతర పార్టీలు పోరాటం చేయకుండా బ్రెగ్జిట్ రెఫరెండం వైపు మొగ్గుచూపడంతో ఆ తదనంతర పరిణామాలు ముందుకు వచ్చి బ్రిటన్‌లో రాజకీయ, ఆర్థిక సంక్షోభం మరింత ముదిరిపోయింది. ప్రస్తుతం ఏ పార్టీ కూడా ఈ సమస్యను పరిష్కరించలేకపోతున్నది. ఈ పార్టీలన్నీ రేపు రాబోయే నూతన ప్రధానమంత్రిపై ఆశలు పెట్టుకొన్నాయి. కాని ఈ సమస్య పరిష్కారం అంత సులువైంది కాదు.

సామ్రాజ్యవాద యుద్ధం, సంక్షోభం మానవాళిని సర్వనాశనం చేస్తోంది. అమెరికా, ఇతర సామ్రాజ్యవాద దేశాలు ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, సిరియా, యెమెన్‌పై తలపెట్టిన దురాక్రమణ యుద్ధాలతో ఆయా దేశాల ప్రజలు నిర్వాసితులై శరణార్థులుగా యూరపు ఇతర దేశాలకు వలస వెళుతున్నారు. ఈ వలస ప్రజలకు వ్యతిరేకంగా యూరపు, బ్రిటన్‌లోని మితవాద ఫాసిస్టు పార్టీలు వ్యతిరేక వైఖరితో ప్రజలను జాతి దురహంకారాన్ని రెచ్చగొడుతూ అధికారానికి రావడానికి ప్రయత్నిస్తున్నాయి. 2008లో ప్రారంభించిన ద్రవ్య, ఆర్థిక సంక్షోభం సామ్రాజ్యవాద దేశాల్లో ఇప్పటికీ కుంపటిగానే వుంది. ఈ సంక్షోభ భారాన్ని అంతా సామ్రాజ్యవాదులు కార్మికవర్గం, ఇతర ప్రజానీకంపై మోపుతున్నది.

ఈ సంక్షోభంలో నిండా మునిగిన మల్టీ నేషనల్ బ్యాంకులను రక్షించడానికి అమెరికా, ఇతర యూరపు దేశాలు ఉద్దీపన పథకంలో భాగంగా మిలియన్‌ల డాలర్లు ప్రభుత్వ సొమ్మును వాటికీ అప్పనంగా ఇచ్చారు. ఆయా దేశాల్లో పొదుపు చర్యలు చేపట్టడంతో పాటు, కార్మికుల, మధ్యతరగతి ప్రజల పెన్షన్లలో కోత పెట్టారు. దీనితో కార్మికవర్గం, మధ్యతరగతి ప్రజలు పెద్దఎత్తున ఆందోళనల్లో పాల్గొంటున్నారు. యూరపులో, బ్రిటన్‌లో ఈ ప్రదర్శనలు సర్వసాధారణమైనవి. ఈ సంక్షోభం ఫలితంగానే బ్రిటన్ ప్రజలు బ్రెగ్జిట్‌వైపు మొగ్గుచూపడంతో పాటు బ్రెగ్జిట్ ఒప్పందం ఒక కొలిక్కి లేకపోతున్నది. బ్రిటన్ ఎప్పుడూ తన ప్రత్యేక ఉనికిని కాపాడుకోవాలని చూస్తుంది. యూరోపియన్ యూనియన్‌లో జర్మనీ, ఫ్రాన్స్‌ల పెదన్న వైఖరిని భరించలేకపోతున్నది. బ్రెగ్జిట్ ఒప్పందంలో వున్న వివాదస్పద విషయాలతో పాటు ఈ మొత్తం వైరుధ్యాల ఫలితంగా బ్రెగ్జిట్ ఒప్పందం ఇప్పటికీ బ్రిటన్ పార్లమెంట్‌లో ఆమోదం పొందకపోవడం. కార్మికవర్గం, మధ్యతరగతి ప్రజలు మరిన్ని ఇబ్బందులకు గురౌతున్నారు. ఈయూ, బ్రిటన్ దేశాల కార్మికవర్గం, మధ్యతరగతి ఆయా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజా ఆందోళనలు చేపట్టాలి. కార్మికవర్గం అన్ని సెక్షన్ల ప్రజలతో కలిసి ఐక్య పోరాటాలకు పూనుకోవాలి. కార్మికవర్గం ప్రజలతో ఐక్యమై సామ్రాజ్యవాదుల నయా వలసవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి. సామ్రాజ్యవాదుల దురాక్రమణలకు, కార్మికవర్గ, యావత్తు ప్రజలకు వ్యతిరేకమైన విధానాలకు వ్యతిరేకంగా పోరాడడం ద్వారానే ప్రజలకు అంగీకారమైన బ్రెగ్జిట్‌ను తీసికొనిరాగలరు. ★

**ప్రపంచ కార్మికులారా ఏకం కండి.**

**పోరాడితే పోయేది ఏమిలేదు బానిస సంకెళ్ళు తప్పా.**

# బి.జె.పి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం కశ్మీర్‌కు రాజ్యాంగం కల్పించిన స్వయం ప్రతిపత్తి అధికరణాలైన ఆర్టికల్ 370, 35-ఏ లను రద్దు చేయటాన్ని, కశ్మీర్ రాష్ట్రాన్ని విభజించడాన్ని అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఖండించండి.

# కశ్మీర్ ప్రజలకు అండగా ఉండండి. మద్దతుగా పోరాడండి.

సంఘ్ పరివార్ బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదుల బి.జె.పి ప్రభుత్వం తమ పథకంలో భాగంగానే కొద్ది రోజుల ముందు నుండే ఆర్టికల్స్ 370, 35–ఏ లను రద్దు చేయడానికి ముందు కాశ్మీర్ లోయను దిగ్బంధనం చేశారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నాయకత్వాన జాతీయ సలహాదారు అజిత్ ధోవల్, హెూ శాఖ కార్యదర్శి రాజీవ్ గౌబా ఇతర ఉన్నతాధికారులు సమావేశం నిర్వహించి ఉగ్రవాదుల దాడి ముప్పు వున్నదనే పేరుతో భారీ స్థాయిలో కశ్మీర్‌లో సైన్యాన్ని మోహరింపజేసి 144 సెక్షన్‌ను అమలుచేస్తూ, ఇంటర్నెట్, కమ్యూనికేషన్స్ బంద్ పెట్టి ప్రజలను బయట ప్రపంచంతో దూరం చేసారు. అమర్‌నాథ్ యాత్రికులను, విద్యాలయాలను మూసివేసి విద్యార్థులను కశ్మీర్ నుండి వెనక్కు పంపడం మొదలు పెట్టారు. మాజీ ముఖ్యమంత్రులు మొహబూబా ముక్తీ, ఒమర్ అబ్దుల్లాలను పోలీసులు గృహ నిర్బంధంలోకి తీసుకున్నారు. దేశవ్యాప్తంగా రెడ్ అలర్ట్‌ను ప్రకటించారు. భారత్ – పాకిస్థాన్ సరిహద్దులో బలగాలను మోహరించారు.

ఆ తర్వాతనే బి.జె.పి మోడీ ప్రభుత్వం కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే హక్కులు ఆర్టికల్స్ 370, 35–ఏలను రద్దు చేయాలని జమ్మూ-కశ్మీర్‌ను, జమ్మూ–కశ్మీర్, లడక్‌లుగా రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించే తీర్మానాన్ని పార్లమెంట్ (రాజ్యసభ, లోక్‌సభల)లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకున్నారు. టిఆర్ఎస్, వైఎస్ఆర్‌సిపీ, టీడీపీ పార్టీలు కూడా దీనికి మద్దతు తెలిపాయి. తదుపరి రాష్ట్రపతి కూడా ఆమోదం తెలిపారు. ఈ అప్రజాస్వామిక చర్యను ప్రజాస్వామిక వాదులు, ప్రజలు, వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీలు, ముస్లిం ప్రజలు వ్యతిరేకిస్తూ, నిరసనలు తెలియజేస్తున్నారు. ఈ చర్యను పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇతర దేశాలు కూడా వ్యతిరేకించాయి. ఐక్యరాజ్యసమితి చార్టర్, భద్రతాసమితి తీర్మానాల ప్రకారం కశ్మీర్‌లో చట్టాలను మార్చవచ్చును కాని ఏకపక్షంగా భారత ప్రభుత్వంకు ఈ చట్టాల్లో మార్పులు చేసే అధికారం లేదని ఐక్యరాజ్యసమితి తన ప్రకటనలో పేర్కొంది.

నిజానికి ఆర్టికల్ 370, 35–ఏ లను రద్దు చేస్తామని భాజపా 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లోనే తన ఎన్నికల ప్రణాళికలో చేర్చింది. ఇప్పుడు ఆ స్వప్నాన్ని నెరవేర్చుకుంటున్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినాన మోడీ త్రివర్ణ పతాకాన్ని ఢిల్లీ ఎర్రకోటలో కాకుండా కశ్మీర్‌లో ఎగురవేయబోతున్నాడు. ఇదే రోజున దేశంలో గ్రామ గ్రామాన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని భాజపా భావిస్తోంది.

భారత ప్రజలను ప్రధానమంత్రి మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్టికల్స్ 370, 35–ఏ లను రద్దు చేయడం ద్వారా కశ్మీర్‌లో నూతన యుగం ప్రారంభమవుతుందని, అక్కడ అభివృద్ధికి మార్గం సుగుమం అవుతుందని మాట్లాడారు. బీజేపీ తన చర్యను ఇలా సమర్థించుకుంటుంది. ఈ ఆర్టికల్‌ను ఉపయోగించుకొని అక్కడి పార్టీలు పిడిపి, ఎన్‌సిపిలు అధికారాన్ని చెలాయించడంతో పాటు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు స్వాహచేసి వారు, వారి కుటుంబాలు బాగుపడుతున్నాయి. కానీ పేద ప్రజలకు ఎలాంటి న్యాయం కలగడం లేదని, లడక్‌ను నిర్లక్ష్యం చేశారని, ముఖ్యంగా అక్కడి ప్రజలకు ఉపయోగపడే ఢిల్లీ చట్టాలు అన్నీ అక్కడ అమలుకావు అనే కారణాలు చూపుతున్నారు. 1947 ఆర్టికల్ 370, 35–ఏ ద్వారా కశ్మీరీలు మేము వేరు, మాకు స్వయం ప్రతిపత్తి హెూదా వుంది. అనే భావన వారిలో పెరిగింది. అలా వారు భారత్‌లో కశ్మీర్ అంతర్భాగం అనేదానికి విరుద్ధంగా పాకిస్థాన్‌కు దగ్గర చేస్తున్నదని. అదే నేడు 'ఆజాదీ కశ్మీర్' అనే భావనకు దారితీసింది. బీజేపీ ప్రభుత్వము దాని వందిమాగదులు లేవనెత్తుతున్న ఈ వాదన పచ్చి బూటకం. వీరు చరిత్రకు మసి బూసి మారేడు కాయచేసే వాదనలు ముందుకు తెచ్చి భారత ప్రజలను కశ్మీరీల ఆజాదీకి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నారు. ప్రధానంగా కాశ్మీర్‌లో ముస్లీంలు గల మెజారిటీ ప్రాంతాన్ని హిందువుల బస్తీలతో నింపి వారిని అణచివేయడం, అక్కడ కూడా హిందూ ఓటు బ్యాంకును సుస్థిరం చేసుకొని హిందూ రాష్ట్ర నిర్మాణాన్ని ముందుకు తీసుకపోవడం వారి ప్రధాన లక్ష్యం. ఈ చట్టాన్ని రద్దుచేయడం ద్వారా అక్కడ పెట్టుబడులు వచ్చి పరిశ్రమలు ఏర్పడి ఉద్యోగాలు, అభివృద్ధి జరుగుతుందనేది కూడా వట్టి బూటకం. మన దేశంలోనే జరగని అభివృద్ధి జమ్మూ–కశ్మీర్‌లో చేస్తామనడం హాస్యాస్పదం.

వాస్తవాలు ఏమంటే ఈరోజు ఆజాది కోసం పోరాడుతున్న కశ్మీర్‌ను 1947 అక్టోబర్ 26న బలవంతంగా భారత్ యూనియన్‌లో విలీనం చేశారు. ఇంకా ఈ విలీనం విధి విధానాలు అప్పటికింకా పూర్తి కాలేదు. వీటిపై 1949 జూలైలో నేషనల్ కాన్ఫరెన్స్ అగ్రనేత షేక్ అబ్దుల్లా భారత ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించాడు. పర్యావసానంగా కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రాజ్యాంగంలో చేర్చారు. దీని ప్రకారం రక్షణ, ఆర్థిక, కమ్యూనికేషన్ వ్యవహారాలు తప్ప మిగత వాటిలో కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి

వుంటుంది. ఈ రాష్ట్రంలో ఇతర చట్టాల్ని అమలు చేయాలంటే రాష్ట్ర సమ్మతిని పార్లమెంట్ తీసుకోవాల్సి వుంటుంది. పౌరసత్వం, ఆస్తిహక్కు ప్రాథమిక హక్కుల విషయంలో రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక చట్టాలు వుంటాయి. అందువల్ల ఏ ఇతర రాష్ట్రాల వారు భూముల్ని కొనలేరు. ఆర్టికల్ 360 కింద ఈ రాష్ట్రంలో కేంద్రం ఆర్థిక ఎమర్జెన్సీని విధించలేదు. ఆర్టికల్ 35-ఏ జమ్మూ-కశ్మీర్ ప్రజలకు ప్రత్యేక హక్కులు కల్పిస్తుంది. నివాస, స్థిరాస్థి హక్కుల్ని కల్గిస్తుంది. కశ్మీరి నివాసి అంటే 1954 మే 14వ తేదీ కన్నా ముందు లేదా ఆ తేదీ నాటికి రాష్ట్రంలో జన్మించిన వ్యక్తి లేదా పదేళ్ళపాటు రాష్ట్రంలో నివసించిన వ్యక్తి కశ్మీర్ శాశ్వత నివాసి అవుతాడు. ఆ వ్యక్తి రాష్ట్రంలో స్థిరాస్తుల్ని కల్గి వుండవచ్చు. కశ్మీరేతరుడు రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నిక కాకూడదని 1956 నవంబర్ 17వ తేదినా ఆమోదించిన రాష్ట్ర రాజ్యాంగం చెబుతుంది. ఇవన్నీ సంఘ్ పరివార్ హిందూ రాజ్యానికి ప్రతిబంధకాలు. బి.జె.పి తమకున్న మెజారిటీ బలంతో వీటన్నింటిని తొలగించడానికి ఈ చర్యకు ఉపక్రమించింది.

అసలు ప్రజాధారణ లేని సంఘ్ పరివార్ శక్తులు 90 దశకంలో రామమందిరం నినాదంతో కొంత బలం పుంజుకొని 2014లో సంపూర్ణ మెజారిటీతో అధికారంలోకి వచ్చాయి. మొదటి నుంచి బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదులు మైనార్టీ మతాల, మూలవాసుల, జాతుల సంస్కృతిని, భిన్నత్వాన్ని ఆమోదించకుండా శత్రువు భావాన్ని కల్గివున్నారు. అందుకే మన దేశంలో వేల సంవత్సరాలుగా సహజీవనం చేస్తున్నా మైనార్టీ మతాల ప్రజలలో భయాందోళనలు కల్గిస్తున్నారు. పౌర ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నారు.

భారతదేశం బహుళజాతులు, బహుళ భాషలు, అనేక సంస్కృతులు గల దేశం. ఈ జాతులను అభివృద్ధి చెందకుండా భారత దళారీ పాలక వర్గాలు సామ్రాజ్యవాదులకు ఊడిగం చేస్తూ, జాతులను దోపిడీ చేస్తూ ఐక్యత, సమగ్రత పేరుతో దేశాన్ని జాతుల బంధీఖానగా మార్చివేశారు. ఈ అణచివేతకు వ్యతిరేకంగా విడిపోయే హక్కుతో సహా స్వయం నిర్ణయాధికారం కోసం పోరాడుతున్నాయి. అందుకే మా పార్టీ జాతుల న్యాయమైన పోరాటాన్ని సమర్థిస్తున్నది. విడిపోయే హక్కును గుర్తిస్తున్నది. స్వయం ప్రతిపత్తి కోసం న్యాయమైన పోరాటం కొనసాగిస్తున్న కశ్మీర్ ప్రజలకు మావోయిస్టు పార్టీ పూర్తి మద్దతు తెలియజేస్తున్నది. జమ్మూ-కశ్మీర్‌లో ఆర్టికల్ 370, 35-ఏ లను రద్దు చేయడాన్ని మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.

**జమ్మూ-కశ్మీర్‌లో 370, 35-ఏ ఆర్టికల్‌లను రద్దుచేసిన వెంటనే తెలంగాణలో బి.జె.పి, టిఆర్ఎస్ పార్టీలు, వాళ్ళ ఎమ్ఎల్ఏలు, ఎంపీలు సంభరాలు జరుపుకోవడాన్ని వ్యతిరేకించండి.**

**ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మైనార్టీలు, దళితులు, ఆదివాసులు, అన్ని సెక్షన్ల ప్రజలు, వామపక్షాలు, బి.జె.పికి వ్యతిరేకంగా కలిసి వచ్చే ప్రతి సంస్థలు, వ్యక్తులు, శక్తులు పార్లమెంట్‌లో ఆమోదించి రద్దు చేసిన ఆర్టికల్స్ 370, 35-ఏ లను పునరుద్ధరించే వరకు మిలిటెంట్‌గా పోరాడాలని పిలుపునిస్తున్నాం.**

**370, 35-ఏ రద్దుకు నిరసనగా ఆగస్టు 15ను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "బ్లాక్ డే"గా పాటించాలని పిలుపునిస్తున్నాం.** ప్ర

---

**(10వ పేజీ తరువాయి).**

దెబ్బతిన్నాయి. రూపాయి, డాలరలు మారకంతో 76 రూపాయలకు పడిపోయింది. బి.జె.పి ప్రభుత్వం దళారీ నిరంకుశ పెట్టుబడిదారులలో మూడున్నర లక్షలు బ్యాంకు ఋణమాఫీ చేసి, ఆ భారాన్ని అంతా పేదప్రజలపై మోపుతున్నది. బి.జె.పి అనుసరిస్తున్న బ్రాహ్మణీయ హిందూత్వ రాజకీయాలతో మైనారిటీలు, దళితులు, ఆదివాసులు, జాతులపై ఘోరమైన హింసాకాండ కొనసాగిస్తున్నది. సెక్యులర్, ప్రజాస్వామిక, దేశభక్తియుత శక్తులపై దాడులు కొనసాగిస్తున్నది. 'అర్బన్ నక్సల్స్' పేరిట పదుల సంఖ్యలో మేధావులను, ప్రజాస్వామిక శక్తులను జైళ్లల్లో నిర్బంధిస్తున్నది. దేశంలో పాకిస్తాన్ వ్యతిరేకతను రెచ్చగొడుతూ తన రాజకీయ పబ్బం గడుపుకుంటున్నది. రాఫెల్ కుంభకోణంలో బి.జె.పి స్వయంగా మోడీ అడ్డంగా దొరికిపోయాడు.

ఇప్పటికీ దేశం ఈ సమస్యలతో సతమతమవుతుండగా, మోడీ రాబోయే పాలనలో సామ్రాజ్యవాదుల దోపిడీకి దేశాన్ని మరింత బార్లా తెరుస్తాడు. దేశ సహజవనరులు అన్నింటినీ సామ్రాజ్యవాదులు తన్నుకపోతారు. అందుకు దేశంలో ఫాసిస్టు పాలనతో ప్రజలపై తీవ్రమైన దమనకాండ కొనసాగిస్తారు. 'సమాధాన్' పథకాన్ని మరింత దూకుడుగా అమలు చేస్తూ ప్రజలపై ముఖ్యంగా ఆదివాసులపై, పేద ప్రజలపై అణచివేత పెంచుతారు. 'నూతన భారతం' పేరిట రాజ్యాంగాన్ని సవరించి హిందూ రాష్ట్ర రాజ్యస్థాపనకు ప్రయత్నాలు తీవ్రతరం అవుతాయి. 'గో రక్షణ' పేరిట మూకదాడులు పెరుగుతాయి. 2019 తర్వాత అసలు ఎన్నికలు అనేవి ఉండవని అంటూ బి.జె.పి నాయకులు ఇప్పటి నుండే ప్రచారాన్ని అందుకున్నారు. ప్రజల ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక హక్కులపై తీవ్రమైన దాడి మరింతగా పెరుగుతుంది. మోడీ 'సబ్ కా సాత్ - సబ్ కా వికాస్ - సబ్‌కా విశ్వాస్' అనే నినాదం కేవలం సామ్రాజ్యవాదుల మరింత విశ్వాస్ పొందడం కోసమే గానీ ప్రజల విశ్వాసం కాదని తేలికగానే అర్థమవుతుంది.

దేశంలో హిందూత్వ రాజకీయాలు బలం పుంజుకుంటున్నాయి. బి.జె.పి, ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ శాఖలు దేశవ్యాప్తంగా విస్తరించి, హిందూత్వ ప్రచారంతో హిందువుల్లో సంఘటితీకరణ జరిపి ఎన్నికల్లో విజయం సాధిస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో అభివృద్ధి అనే అంశాన్ని పక్కన పెట్టారు. బి.జె.పి చెప్పుకోవడానికి కూడా దేశంలో అభివృద్ధి ఆ పార్టీ ఏమిచేయలేదు. ఈ హిందూత్వ రాజకీయ ప్రమాదాన్ని ప్రజలంతా గుర్తించాలి. దేశంలో ప్రజలకు రాబోయే రోజులు మరింత గడ్డుగా వుంటాయి. అయితే ప్రజలు ధైర్యంగా బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి. బ్రాహ్మణీయ హిందూత్వ సిద్ధాంతాన్ని బహిర్గతపర్చాలి. ప్రజలు ఎక్కడికక్కడ తమ సమస్యలపై మిలిటెంట్ ఆందోళనలు చేపట్టాలి. ఈ ఆందోళనల్లో కలిసి వచ్చే వ్యక్తులు, శక్తులు, సంస్థలు, పార్టీలన్ని ఐక్యం కావాలి. విప్లవ పార్టీని మరింత సంఘటితం చేసుకోవాలి. దాన్ని కాపాడుకోవాలి. పిఎల్‌జిఏను పటిష్టం చేసుకుంటూ విప్లవోద్యమానికి అండగా నిలబెట్టాలి. దేశానికి అత్యంత ప్రమాదకరంగా మారిన బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడడం, దాన్ని సమాధి చేయడం ద్వారానే ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం విముక్తి లభిస్తుంది. ప్ర

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తెలంగాణ ఆర్టీసీ కార్మికుల పోరాటం

రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థకు ఘన చరిత్రే వున్నది. తెలంగాణలో ప్రజలకు ఆర్టీసీయే పెద్ద దిక్కు. పట్టణాలు, గ్రామాల హద్దులను చేరిపివేస్తు విస్తృత సేవలందిస్తున్నది. సుమారు కోటి మంది ప్రజలకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నది. ఆర్టీసీకి తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, గోవా, ఒడిస్సా, ఛత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాలలోని మెట్రోనగరాలతో సంబంధాలున్నాయి. చరిత్రలోకి పోతే, 1932లో నిజాం స్టేట్ రైల్వేలో భాగంగా భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ ప్రాంతంలో నిజాం రాష్ట్ర రైలు మరియు రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ (ఎన్ఎస్ఆర్ ఆర్‌టిడి) పేరుతో రోడ్డు రవాణా శాఖను ఏర్పాటు చేశారు. దాన్ని 1951 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రంలో విలీనం చేశారు. 1932లో ప్రభుత్వమే రహదారులను జాతీయం చేసి బస్సులను నడిపింది. 27 బస్సులు 166 మంది కార్మికులతో ప్రారంభమైన సంస్థ అంచెలంచెలుగా ఎదుగుతూ 10 వేల 500ల బస్సులు, సుమారు 50 వేల మంది సిబ్బందితో ఉన్నత స్థాయికి ఎదిగింది. ఆర్టీసీ రాష్ట్రంలో 11 రిజియన్లు 24 డివిజన్ల పరిధిలో మొత్తం 97 డిపోలున్నాయి. ఆర్టీసీ సొంత బస్సులు 8,360 అద్దె బస్సులు 2,100 మొత్తం 10, 460 బస్సులు సేవలు అందిస్తున్నాయి. వాటిలో సగానికి పైగా అంటే 6, 620 బస్సులు గ్రామీణ ప్రాంతాల్లో 3,840 బస్సులు పట్టణ ప్రాంతాల్లో నడుస్తున్నాయి. ఇందులో 453 ఏసీ బస్సులున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు మొత్తం 3, 692 రూట్లు తిరుగుతున్నాయి. ఒక్కో బస్సులో సగటున 956 చొప్పున రోజుకు దాదాపు కోటి మందిని గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి.



ఇలాంటి ఆర్టీసీని కార్పొరేట్ సంస్థలకు అమ్ముడు పోయిన సిఎం కేసీఆర్ ఆర్టీసీని నిర్వీర్యం చేసి ప్రైవేటుపరం చేయడానికి కంకణం కట్టుకున్నాడు. ఆర్టీసీకి చెందిన 80 వేల కోట్ల అస్తులను కాజేయడానికి పథకం వేసుకున్నాడు. ఆర్టీసీ కార్మికుల బ్రతుకులను చిన్నాభిన్నం చేయాలనుకున్నాడు. దీంట్లో భాగంగానే ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిటాడుతున్న ఆర్టీసీని అదుకోవాల్సిన కేసీఆర్ ప్రభుత్వం చేతులెత్తేసింది. గత బడ్జెట్‌లో 2018-19లో ఆర్టీసీకి 975.55 కోట్లు కేటాయిస్తే, ఈ సారి బడ్జెట్‌లో నయా పైసా కూడా ఇవ్వలేదు. నిజానికి బస్‌పాస్ రియింబర్స్‌మెంట్ సహా పలు పద్దుల కింద రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి 650 కోట్లు చెల్లించాలి. కాని అలాంటి కేటాయింపులు లేకపోవడంతో కార్పొరేషన్ డీలా పడిపోతున్నది. రెండవసారి అధికారాన్ని చేపట్టిన కేసీఆర్ మోనార్క్‌లా వ్యవహరిస్తూ ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదు, నిరంకుశంగా వ్యవహరిస్తున్నాడు.

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆర్టీసీకి రావాల్సిన నిధులను నెలనెలా విడుదల చేసి ఆర్టీసీని ఆదుకుంటామని టీఆర్ఎస్ పార్టీ హామీ ఇచ్చింది. ప్రభుత్వం మాట తప్పినా కార్మికులు అలుపెరగకుండా పని చేస్తున్నారు. 2014 తర్వాత 6,000 మంది కార్మికులు రిటైర్ అయ్యారు. ఆభారాన్ని మిగిలిన 50,000 మంది కార్మికులు మోస్తున్నారు. ఆర్టీసీ ఆదాయాన్ని, మైలేజి, అక్యుఫెన్సి రేటును పెంచినారు. ఇవ్వాల అధికార పార్టీ అనుసరిస్తున్న వైఖరి ఇచ్చిన హామీలకు పూర్తి విరుద్దంగా వున్నది. సంస్థకు రావల్సిన బకాయిలు ఇవ్వాలని, నష్టం వస్తున్న రూట్లలో నిలదొక్కుకోవడానికి వ్యయబిలటి పండు ఇవ్వాలని పన్ను రాయితీలను జారి చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ బాధ్యతను ప్రభుత్వం శాశ్వతంగా స్వీకరించాలంటే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి. ఈ డిమాండ్ల పరిష్కారానికి జూన్ నెల నుండే కార్మికులు యాజమాన్యంతో సంప్రదింపులు జరుపుతున్నారు. డిమాండ్ల సాధనకు రకరకాల రూపాలలో నిరసన తెలిపినారు, విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. రవాణా శాఖ మంత్రిని రెండు సార్లు కలిసి సమస్యల పరిష్కారానికి నిర్ణయం తీసుకోవాలని కోరినారు. ఎన్నికలకు ముందు 2018 ఆగస్టులో ప్రభుత్వం ఆర్టీసీ సమస్యలను పరిశీలించి పరిష్కారాలను సూచించాలంటు నిపుణుల కమిటీని వేసింది. ఈ కమిటీలో వివిధ రాష్ట్రాలకు చెందిన రవాణా రంగ నిపుణులు సభ్యులుగా ఉన్నారు. 2019 జూన్ నాటికి కమిటీ తన నివేదికను సిద్దం చేసింది. కాని ప్రభుత్వం నివేదికను స్వీకరించలేదు. ప్రభుత్వానికి ఆర్టీసీని బాగు చేయాలన్న పట్టింపు చిత్తశుద్ది లేదు.

ఈ నేపథ్యంలో చివరికి అనివార్య స్థితిలోనే ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పూనుకున్నారు. చివరికి కార్మికుల డిమాండ్లను తెలుసుకోవడానికి ముగ్గురు ఐ.ఎ.ఎస్ అధికారులతో కమిటీని వేశారు. విలీనానికి అంగీకరించి, అందుకు విదివిధానాలను తయారు చేసే బాధ్యతను కమిటీకి అప్పగిస్తే సమ్మెను ఉపసంహరించుకుంటామని కార్మికులన్నారు. కాని హామీ ఇచ్చే అధికారం కమిటీకి లేదు. ఆ అధికారం ప్రభుత్వానికే ఉంది. కాని అది ఆ పని చేయదలుచుకోలేదు. కార్మికులు ప్రభుత్వం ముందు ఉంచిన డిమాండ్లు మొత్తం 26 అందులో 6 తప్ప మిగతవి ఆర్టీసీ మేనేజ్‌మెంట్ పరిష్కరించదగినవే. కాని తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆర్టీసీ విభజన ప్రక్రియను పూర్తి చేయకపోగా, గత ఐదేళ్లలో ఎప్పుడు పూర్తిస్థాయి ఎమ్‌డీని

నియమించలేదు. ప్రభుత్వానికి ఆర్టీసీ పట్ల వున్న నిర్లక్ష్య ధోరణికి ఇంతకన్న సాక్ష్యం అవసరం లేదు. పన్ను రాయితీలు, విలీనానికి సంబంధించి ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలి. కాని ప్రభుత్వం కార్మికుల పట్ల సానుకులంగా స్పందించలేదు. ప్రజలకు పండుగ పూట సమస్యలు రాకుండా వుండాలన్న సోయి ప్రభుత్వానికి లేదు.

కార్మికుల డిమాండ్లను మానవత దృక్పథంతో పరిశీలించి పరిష్కరించకుండా అధికారులతో కమిటీ వేసి ఉన్నత స్థాయి సమావేశమంటూ రెండు రోజుల పాటు గంటల తరబడి చర్చించి బేరి అయినా కేసీఆర్ సమ్మెలో పాల్గొన్న 48,500 మంది కార్మికుల ఉద్యోగాలు కోల్పోయారని ఒక కలంపోటుతో తొలిగించి నియంతృత్వంగా ప్రకటించారు. ఇది సిఎం కేసీఆర్ ఆహంకారానికి నిదర్శనం. గతంలో తమిలనాడులో జయలలిత సమ్మె చేస్తున్న ఉద్యోగస్తులందరిని తొలిగిస్తూ, ఆ నిర్ణయాన్ని అమలు చేయలేక ప్రజలలో అభాసుపాలైంది. ఇప్పుడు కేసీఆర్ ప్రభుత్వం తీరుపై హైకోర్టు మండిపడింది. కేసీఆర్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలతో అగ్గిరాజేసి చలికాసుకుంటున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభలో కుక్క తోకనాడిస్తుంది గాని తోక కుక్కను ఆడించగలదా అని ప్రశ్నించారు. అలాంటి కేసీఆర్‌కు అన్ని వర్గాల ప్రజల మద్దతుతో కార్మికుల నిర్వధిక సమ్మె కొనసాగుతుండడంతో ఉక్కపోత మొదలైంది. రాష్ట్రంలో లాభాలు గడించే రూట్లను ప్రైవేట్ వారికి ధారదత్తం చేసి నష్టాలు వచ్చే రూట్లలో ఆర్టీసీ బస్సులను ఎందుకు నడుపుతున్నారని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులకు ఏడాదిగా అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వని కేసీఆర్ ఇప్పుడు ఆర్టీసీ కార్మికుల సమ్మె కారణంగా కొంత మంది నాయకులను పిలిపించుకొని భోజనం పెట్టి మరి మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి పంపించారు.

ఆ నాడు ఆర్టీసీ కార్మికులు పోరాటంలోకి రావటంతోనే సకలజనుల సమ్మె ఆనాటి ప్రభుత్వాన్నే వణికించింది. ఆ సమ్మె ఇకా తెలంగాణ వచ్చి తీరుతుందనే విశ్వాసం ఇచ్చింది. ఆ సందర్భంగా కేసీఆర్ తెలంగాణ ఉద్యమం ఆర్టీసీని కడుపులో దాచుకొని కాపాడుకుంటామని హామీ ఇచ్చాడు. ఆర్టీసీ కార్మికుల కాలికి ముల్లు గుచ్చుకుంటే తన నోటితో తీస్తానని నమ్మబలికాడు. అదే కేసీఆర్ ఇప్పుడు ఆర్టీసీని ప్రైవేట్ పరంచేసి, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కార్మికులను వీధులపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత టిఎస్ ఆర్టీసీకి 240 కోట్ల అప్పులను పంచితే కేసీఆర్ నిర్వాకం వల్ల ఆ అప్పులు కాస్త 3,200 కోట్లకు చేరుకున్నాయి. రోజుకో కోటి రూపాయాలు వడ్డీ చెల్లించాల్సి వస్తోంది. ఆర్టీసీ ఉద్యోగుల పిఎస్, పెన్షన్ నిధులు 1200 కోట్లను ప్రభుత్వం వాడుకుంది. ఆర్టీసీకి ప్రభుత్వం వేయి కోట్లు బాకాయి పడింది. ఆర్టీసీ కార్మికులు చిరుద్యోగులు, కష్ట జీవులు మిగతా అన్ని విభాగాల సిబ్బందికన్న నిజాయితి పరులు. ఉద్యోగ నిబద్దులు కాబట్టి ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లిస్తామన్నాడు. అదే కేసీఆర్ ఇప్పుడు వారిని ఉద్యోగాల నుండి తొలగిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఆర్టీసీ కార్మికుల కాళ్ళకు ముల్లు గుచ్చుకుంటే పంటితో తీస్తానన్న కేసీఆర్ నేడు వారి గుండెల్లో గుణపాలు గుచ్చుతున్నారు. ఆర్టీసీ కార్మికులకు మద్దతు ప్రకటించిన ప్రజాసంఘాల నాయకులను మావోయిస్టుల పేరుతో ముద్రలు వేసి అరెస్టు చేసి జైళ్లో పెడుతున్నారు. కేసీఆర్‌ను దేవుడిలా భావించిన ఉద్యోగ-కార్మికులు ఇప్పుడు దెయ్యంల చూస్తున్నారు.

మరో సకలజనుల సమ్మెకు సిద్దం కావాలని కార్మికులు, కార్మికనేతలు నిర్ణయించారు. సిఎం కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న కర్కశ వైఖరి చూసి ఇద్దరు కార్మికులు డ్రైవర్ శ్రీనువాస్‌రెడ్డి, కండక్టర్ సురేందర్ గౌడ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారు. మరో నల్గురు ఆర్టీసీ కార్మికులు గుండెపోటుతో మరణించారు. మరో వైపు కార్మికుల సమ్మెను కేసీఆర్ అవహేలన చేస్తూ వక్రీకరించి ప్రచారం చేస్తున్నాడు. అక్టోబర్ 19వ తారీఖున ఆర్టీసీ కార్దికులుతల పెట్టిన బందును తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల మద్దతులో బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది.

ఆర్టీసీ ఉద్యోగులను ఏకపక్షంగా తొలగించేందుకు సిఎం కేసీఆర్‌కు హక్కు లేదు. ఆర్టీసీ కార్మికులు, నేతలు, ప్రజాస్వామికవాదులు, ప్రజాసంఘాలు కలిసి ఇది పూర్తిగా చట్ట విరుద్దమని దీనిపై పోరాటం కొనసాగిస్తున్నారు. ఇటుకతో కొడితే రాయితో జవాబిస్తామని తెలిపారు. సెల్ఫ్ డిస్మిస్ అనేది అత్యంత ఘోరమైన పదమని నియంతలా మాట్లాడాడని ధ్వజమెత్తారు. ఉద్యోగులను సెల్ఫ్ డిస్మిస్ చేయడం చట్టంలో ఎక్కడ లేదు.

ఆర్టీసీ కార్మికులు తమ కోసం కన్న ప్రజా రవాణా భవిష్యత్ కోసం పోరాడుతున్నారు. ప్రజా రవాణా పౌరుల కనీస అవసరం అది అన్నం, ఆరోగ్యం, నీళ్ల వంటిది. ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలలో ప్రజా రవాణా వ్యవస్థను ప్రభుత్వ అధీనంలోనే పెట్టుకున్నాయి. న్యూయర్క్‌లో, యూరప్‌లో ప్రజా రవాణా వ్యవస్థ ప్రభుత్వంలోనే ఉన్నది. ప్రస్తుత ఆర్టీసీ సంక్షోభం స్వయంగా ప్రభుత్వం సృష్టించినదే. ప్రజలకు అవసరం లేని సెక్రటేరియట్, పురాతన కట్టడాలను కూల్చి కొత్త భవనాలు నిర్మిస్తున్నారు. ప్రజలకు అవసరమైన ఆర్టీసీని మాత్రం ధ్వంసం చేస్తున్నారు. కార్మికులు ప్రభుత్వం ముందుంచిన డిమాండ్లు న్యాయమైనవే. 1 సామాన్య ప్రజానీకానికి అండగ ఉండే ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయవద్దని అడుగుతున్నారు. 2 డొక్కు బస్సుల స్థానంలో కొత్త బస్సులు కొనాలి. అద్దె బస్సుల వల్ల ప్రైవేట్ వ్యక్తులే లాభ పడుతున్నారు. 3 ఆదాయం వచ్చే రూట్లలో ఆర్టీసీ బస్సులనే నడపాలి. 4 ప్రభుత్వం చెల్లించాల్సిన 3,200 కోట్ల రూపాయల బాకాయిలు చెల్లించాలి. ప్రధానంగా కార్మికులు ఈ డిమాండ్ల పైన పోరాడుతున్నారు. కేవలం జీతాల కోసమే సమ్మె చేస్తునట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కొద్ది మేరకు మాత్రమే జీతాలు పెంచారు తప్ప ఏ హామీలు నేరవేర్చలేదు. ఆర్టీసీ కార్మికులకు అధికంగా వేతనాలు

**మిగతా 36వ పేజీలో...**

# సిద్ధాంత వ్యాసం

# కామ్రేడ్ మావో సే-టుంగ్

కామ్రేడ్ మావో పేరు వినగానే అనేక విషయాలు గుర్తుకు వస్తాయి. చైనా విప్లవాన్ని విజయవంతం చేసిన కామ్రేడ్ మావో నేతృత్వం గొప్పది. చైనా కమ్యూనిస్టు పార్టీ చరిత్రను, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను, మావో జీవితాన్ని కలిపి ఆ విషయాలను అర్ధం చేసుకోవాల్సి ఉంది. చైనా ప్రజలు చేపట్టిన మార్గం..... చాలా వలస, పరాధీన దేశాల ప్రజలు తమ జాతీయ స్వాతంత్ర్యం కోసం, జనతా ప్రజాస్వామికం కోసం చేసే పోరాటంలో చేపట్టవలసిన మార్గం అని 1950 జనవరి 27న కొమినిఫాం పత్రిక సంపాదకీయం రాసింది.

1949 అక్టోబర్ విప్లవం విజయవంతం అయిన తరువాత చైనా పంథా అంతర్జాతీయ పంథాగా అనుసరించబడింది. కామ్రేడ్ మావో అంతర్జాతీయ నాయకుడుగా గుర్తింపు పొందాడు.

కామ్రేడ్ మావోగా ప్రసిద్ధి చెందిన మావో సె టుంగ్ 1893 డిసెంబర్ 26న హునాన్ రాష్ట్రంలోని షావోషాన్ గ్రామంలో ఒక ధనిక రైతు కుటుంబంలో జన్మించాడు. ఒక ప్రైవేటు బడిలో ప్రాథమిక విద్యను అభ్యసించిన తరువాత క్సీయాంగ్ క్సీయాంగ్ కౌంటీలోను, రాష్ట్ర రాజధాని చాంగ్సా స్కూలులోను, హునాన్ ఫోర్తు ప్రావిన్షియల్ నార్మల్ స్కూల్‌లోనూ ఉన్నత విద్య పూర్తి చేశాడు.

కుటుంబ సంబంధాల్లో పితృస్వామికంగా ఉండే తండ్రికి వ్యతిరేకంగా తల్లికి మద్దతుగా మావో పోరాటం చేశాడు. చిన్నతనం నుండి శారీరక దారుఢ్యం పట్ల శ్రద్ధ పెట్టేవాడు. ఈత కొట్టడంలో మంచి నేర్పరి. 18 ఏండ్ల వయస్సులో వ్యాయామ విద్య అవసరాన్ని చెబుతూ మంచి వ్యాసం రాశాడు. చిన్నతనం నుండి పెద్దవారు చెప్పిన కథలు వినడం వలన తైపింగ్ తిరుగుబాటులో రైతుల వీరోచిత పోరాటాలు, రైతాంగ పరిస్థితులను లోతుగా అర్ధం చేసుకున్నాడు. ఇది తరువాత చైనా భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఎంతో తోడ్పడింది. పెకింగ్ లైబ్రరీలో అసిస్టెంట్ లైబ్రేరియన్‌గా పని చేసిన కాలంలో మార్క్సిస్టు గ్రంథాలను అధ్యయనం చేశాడు. ఆ సమయంలో ఉన్న లైబ్రరీ నిర్వాహకుడు మార్క్సిస్టు కావడం, ఆయన కుమార్తె మావోకు చరిత్ర పట్ల అవగాహన కల్పించడంతో మావో అధ్యయనానికి ఎంతో ఉపకరించి విశాల దృక్పథం ఏర్పడడానికి, జీవిత లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవడానికి దోహదపడింది.

చైనా ప్రాచీన సాంప్రదాయ తత్వవేత్త కన్ఫ్యూషయన్ నుండి పశ్చిమ దేశాల నియో హెగేలియన్స్ వరకు అనేక తాత్విక రచనలను చదివిన మావోలో దేశం పట్ల ప్రగాఢమైన ప్రేమ, విప్లవం పట్ల అంచంచల విశ్వాసం ఉండేది. డాక్టరు సన్‌యట్‌సేన్ నాయకత్వంలో 1911లో చైనాలో బూర్జువా విప్లవం విజయవంతం అయ్యింది. 1913లో ఆ తిరుగుబాటుదారులు నిర్మించిన నూతన సైన్యంలో మావో 6 నెలలు పని చేసి అనుభవం సంపాదించాడు. ప్రజలకు సైన్యం అవసరాన్ని గుర్తించాడు.

మావో తొలినాళ్ళ రాజకీయ జీవితం మార్క్సిజాన్ని అధ్యనం చేయడం, ప్రచారాందోళనల్లో చురుగ్గా పాల్గొనడం, అందుకు అవసరమైన పత్రిక నిర్వహణ, నిర్మాణ కార్యకలాపాలను స్వతంత్రంగా సృజనతో చేపట్టడంగా కొనసాగింది.

వివిధ సెక్షన్ల ప్రజలతో ప్రజాస్వామికంగా చర్చించి, రాజకీయంగా చైతన్యపరుస్తూ భావసారూప్యతను సాధించాడు. చింగ్‌షాలో నూతన ప్రజా సమాజాన్ని (1918లో) ఏర్పాట్లు చేసి స్వతంత్రంగానే నడిపాడు. 1919 మే 4 ఉద్యమం నాటికి విద్యార్థి యువజన వర్గాల్లో గుర్తింపు పొందిన నాయకుడుగా చురుగ్గా పాల్గొన్నాడు. విప్లవ భావాల ప్రచారం కోసం కియాంగ్స్, కియాంగ్స్ వ్యూ అనే పత్రికను నిర్వహించాడు. ఆ వెంటనే సాంస్కృతిక అధ్యయన సమాజాన్ని స్థాపించాడు. చాంగ్సాలో కమ్యూనిస్టు గ్రూపును ప్రారంభించాడు. చైనా కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరుగా కామ్రేడ్ మావో 1921లో జరిగిన మొదటి జాతీయ కాంగ్రెస్‌లో ప్రతినిధిగా పాల్గొన్నాడు. హునాన్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాడు.

పార్టీ నాయకుడుగా కామ్రేడ్ మావో చాంగ్సా అన్ హుయి కార్మికోద్యమాలకు నాయకత్వం వహించాడు. 1923లో జరిగిన సీపీసీ 3వ జాతీయ కాంగ్రెస్ జాతీయ ఐక్య సంఘటనకు పిలుపునిచ్చింది. సన్‌యేట్‌సేన్ నాయకత్వంలోని కోమింగ్‌టాంగ్ పార్టీతో కలిసి పని చేయడానికి నిర్ణయించింది. 1924, 26లలో జరిగిన రెండు కొమింగ్‌టాంగ్ జాతీయ కాంగ్రెస్‌లలో కామ్రేడ్ మావోను ఉన్నత నాయకత్వంలోకి తీసుకుని ప్రచారశాఖ బాధ్యతలు ఇచ్చారు. రాజకీయ పత్రికకు సంపాదకుడుగా ఉంటూ, రైతు ఉద్యమ శిక్షణలో నిర్దేశకత్వం అందించాడు. 1924-26 మధ్య కాలంలో కార్మిక వర్గం, రైతాంగం సాగించిన గొప్ప పోరాటాలతో చైనా విప్లవం వేగంగా పురోగమించింది. 1925 మే 30 సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంలో అన్ని సెక్షన్ల ప్రజలు పాల్గొన్నారు. ఆ పోరాటాలకు స్థానికంగా మార్గదర్శకత్వం అందిస్తూ కామ్రేడ్ మావో ఒక మంచి నాయకుడుగా అభివృద్ధి చెందాడు.

చాలా ప్రాంతాల్లో సాయుధ ఘర్షణలకు దారితీసిన కార్మిక వర్గ ప్రజా తిరుగుబాట్లకు తోడు లక్షలాది సభ్యత్వాలతో హునాన్, హూపే, కియాంగ్సీ రాష్ట్రాల్లో రైతాంగ ఉద్యమాలు అభివృద్ధి అయ్యాయి. ఒక్క హునాన్ రాష్ట్రంలోనే 3 లక్షల మందితో రైతుకూలి సంఘం, లక్ష మందితో రైతాంగ ఆత్మరక్షణ పటాలం ఏర్పడ్డాయి.

1925లో డాక్టర్ సన్‌యెట్‌సేన్ మరణానంతరం కొమింగ్‌టాంగ్ పార్టీ నాయకత్వాన్ని చాంగ్ కై షేక్ చేజిక్కించుకుని కమ్యూనిస్టు పార్టీపై ఉచకోతకు పూనుకున్నాడు.

చైనా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి చెంటూషి మితవాద అవకాశవాదం కార్మిక వర్గ నాయకత్వాన్ని గుర్తించలేదు. బూర్జువా వర్గంపై భ్రమలతో, మొదటి అంతర్యుద్ధం కాలంలో తప్పుడు ఎత్తుగడల కారణంగా పార్టీ, విప్లవోద్యమం తీవ్రమైన నష్టాలకు, అనేక రకాల కష్టాలకు గురయ్యాయి. 1927 మొదటి అంతర్యుద్ధం వైఫల్యం తరువాత చైనాలో వర్గ సమీకరణలు మారాయి. బడా బూర్జువా వర్గం సామ్రాజ్యవాదంతోనూ, భూస్వామ్యం (యుద్ధ ప్రభువుల) తోనూ కలిసి

విప్లవ ప్రతిఘాతుక శక్తిగా కమ్యూనిస్టు పార్టీపై దాడులు కొనసాగించింది. 1928 జనవరి నుండి ఆగస్టు వరకు 8 నెలల కాలంలో లక్ష మంది కార్మికులు, రైతులు హత్యకు గురయ్యారు. దారుణమైన నిర్బంధంతో పాటు ప్రజలు తీవ్ర స్థాయిలో దోపిడీకి గురయ్యారు. తరువాత చింగ్‌కువోటాంగ్ అతివాద విధానాలు రైతాంగాన్ని నిర్లక్ష్యం చేయడం ఉద్యమానికి మరల తీవ్ర నష్టాన్ని కలిగించింది. ఈ క్రమంలోనే చైనాలో రైతాంగ పాత్రను అధ్యయనం చేయడంతో కామ్రేడ్ మావో సైద్ధాంతిక, రాజకీయ కృషి ప్రారంభమైంది. అది మార్క్సిస్టు సిద్ధాంత అభివృద్ధికి ఎంతో దోహదం చేసింది.

1926 మార్చిలో చేసిన చైనా సమాజంలోని వర్గ విశ్లేషణ ఆధారంగా 1927 మార్చిలో హునాన్ రైతు ఉద్యమంపై నివేదికను సమర్పించాడు. లెనిన్ థీసిస్ వలసలలోని జాతీయ విప్లవంపై ఆధారపడి సరియైన మార్క్సిస్టు దృక్పథం పద్దతులను అనుసరించి నూతన ప్రజాస్వామిక విప్లవానికి సంబంధించిన మౌలిక భావాలను అభివృద్ధిపరిచాడు.

వైఫల్యాల నుండి తీసిన గుణపాఠాల వెలుగులో ఎర్రసైన్యాన్ని నిర్మించేందుకు 1928లో కామ్రేడ్ మావో చైనాలో ఎర్ర రాజ్యాధికారం ఎలా మనగలుగుతుంది. చింకాంగ్ కొండల్లో పోరాటం అనే చారిత్రక రచనలు చేసి సైద్ధాంతిక ప్రాతిపదికను ఏర్పరిచాడు. అది వలస, అర్ధ వలస దేశాల్లో దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాకు పునాదిగా వుంది. ఆ పంథాకు ఆచరణ రూపం ఇచ్చే క్రమంలోనే విప్లవ స్థావర ప్రాంతాలను నిర్మాణం చేసి సోవియట్లు ఏర్పాటు చేసి చైనా సోవియట్ రిపబ్లిక్ తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పరిచారు.

1930 నాటికి చింకాంగ్ పర్వతాల్లోని కేంద్ర స్థావర ప్రాంతం, అనేక రాష్ట్రాల్లో స్థావర ప్రాంతాలు, ప్రజా సాయుధ శక్తులు 60 వేల సంఖ్యలో ఏర్పడ్డాయి. అతి కొద్ది కాలంలోనే ఆ సంఖ్య లక్షకు చేరింది. చాంగ్ కై షేక్ యుద్ధ ప్రభువులకు మధ్యనున్న అంతరంగిక ముఠా కక్షల్ని, ఘర్షణలను వినియోగించుకొని విప్లవ శక్తులు బలపడ్డాయి.

ఈ విజయాలు మరల పార్టీలో అతివాదాన్ని తెచ్చి నష్టపరిచాయి. లీలీషాన్ నాయకత్వంలో పట్టణాల్లో తిరుగుబాట్లకు ప్రాధాన్యతనిచ్చిన దుస్సాహసిక పథకం, అలాగే వాంగ్‌మింగ్ నాయకత్వంలోని 3వ అతివాద పంథా–గెరిల్లా యుద్ధతంత్రాన్ని, చలన యుద్ధతంత్రాన్ని నిర్లక్ష్యం చేసి స్థావర యుద్ధతంత్రం చేపట్టి అనేక నష్టాలకు గురిచేసాయి. 2వ అంతర్యుద్ధంలో 4 చుట్టివేత దాడులను ఓడించిన ఎర్రసైన్యం 10 లక్షల సైన్యంతో జరిగిన 5వ చుట్టివేతలో ఓటమి పాలైంది. 1927 నుండి 1935 మధ్య కాలంలో 3 లక్షల మంది ప్రజలు ఊచకోతకు గురయ్యారు. ఓటమి నుండి విజయాలవైపు పుకొగమించే క్రమంలో 1934 అక్టోబరులో వ్యూహాత్మక మలుపుగా పిలవబడే చారిత్రక దీర్ఘ యాత్ర – లాంగ్‌మార్చ్‌కు – పిలుపు ఇవ్వడంతో శత్రు వలయాన్ని ఛేదించుకుంటూ ఎర్రసైన్యం ఉత్తరం వైపుకు పుకోగమించింది. 11 రాష్ట్రాల్లో 12 వేల కిలో మీటర్ల దూరాన్ని 12 నెలల పాటు దీర్ఘయాత్ర చేసిన ఎర్రసైన్యం సంఖ్య రీత్యా బాగా తగ్గినా రాజకీయంగా, నిర్మాణపరంగా పటిష్టవంతం అయ్యింది. దేశవ్యాప్తంగా విస్తృత ప్రభావాన్ని వేసింది. సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ భావాన్ని కల్పించింది. ప్రపంచ విప్లవోద్యమ చరిత్రలో చైనా లాంగ్‌మార్చ్ ఒక గొప్ప ఉత్తేజకరమైన సంఘటనగా నిలిచిపోయింది. ఈ కాలంలో 1935 జనవరిలో సున్‌యి మహాసభలో కామ్రేడ్ మావోకు పార్టీపై సంపూర్ణ ఆధిపత్యం లభించింది. లాంగ్‌మార్చ్ కాలంలో దారిపొడవున పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేస్తూ విత్తనాలను వెదజల్లిన యంత్రంగా రాజకీయ కృషి చేసింది.

చైనా కమ్యూనిస్టు పార్టీ ఎదుర్కొంటున్న సమస్యల పట్ల 3వ ఇంటర్నేషనల్ శ్రద్ధ చూపిన వలస, అర్ధ వలసల్లో విప్లవాలను అర్థం చేసుకొవడం, అభివృద్ధి చేయడంలో వెనుకబడి ఉంది. 1935లో మావో నాయకత్వం నెలకొనే వరకు చైనాలో ఆధిపత్యం వహించిన మితవాద, అతివాద పంథాలను సకాలంలో సరిదిద్దలేకపోయింది.

**జపాన్ వ్యతిరేక ప్రతిఘటన ఎత్తుగడలు**

కామ్రేడ్ మావో ఈ కాలంలో మార్క్సిస్టు, లెనినిస్టు ఐక్యసంఘటన ఎత్తుగడలను అభివృద్ధి పరిచాడు. చైనా అంతర్గత, బహిర్గత వైరుధ్యాలను అత్యంత ప్రతిభతో విశ్లేషించి జపాన్ దురాక్రమణతో ప్రధాన వైరుధ్యం మారిన విషయాన్ని చెబుతూ జపాన్ వ్యతిరేక విశాల ప్రజా ఐక్య సంఘటన ఎత్తుగడలను రూపొందించాడు. మార్క్సిస్టు తత్వశాస్త్రంలో గతితార్కిక నియమాలను అందులో వైరుధ్య అంశాన్ని లోతుగా అధ్యయనం చేసి విస్తృతగా వివరించి వైరుధ్య నియమాన్ని అభివృద్ధి పరిచాడు.

ప్రధాన వైరుధ్యం మారిందని గుర్తించిన మావో వ్యూహాన్ని మార్చి నూతన ఎత్తుగడలతో వ్యూహాత్మకంగా జపాన్‌తో వ్యవహరించడంతో వేల సంఖ్యలో ఉన్న ఎర్రసైన్యం జపాన్ యుద్ధం ముగిసేనాటికి లక్షలలోకి పెరిగింది.(1937లో వేల నుండి 1945 10 లక్షలకు చేరింది) మావో రాసిన చైనా విప్లవ యుద్ధంలోని వ్యూహాత్మక సమస్యలు మార్క్సిస్టు – లెనినిస్టు మిలటరీ విజ్ఞాన శాస్త్రాన్ని నిర్దిష్ట పరిస్థితులకు అన్వయిస్తూ రాసింది. జపాన్ వ్యతిరేక గెరిల్లా యుద్ధంలో వ్యూహాత్మక సమస్యలు దీర్ఘకాల ప్రజాయుద్ధం గురించి చేసిన రచనలు మొత్తం కలిపి మార్క్సిస్టు మిలటరీ విజ్ఞాన శాస్త్రాన్నే నూతన స్థాయికి తీసుకవెళ్ళాయి. చైనా విప్లవానికి మార్గదర్శకత్వం అందించడమేగాక ప్రపంచ వ్యాప్తంగా జాతీయ విముక్తి యుద్ధాలకు పునాదులను వేశాయి.

మావో దీర్ఘ దృష్టి గొప్పది. జపాన్ వ్యతిరేక యుద్ధం ముగిసిన వెంటనే జరిగిన సీపీసీ 7వ కాంగ్రెస్‌లో మిశ్రమ ప్రభుత్వం గురించి అనే నివేదికను సవరిస్తూ కొమింగ్‌టాంగ్‌తో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు నిర్దిష్ట కార్యక్రమాన్ని ఇచ్చాడు. అమెరికా అండతో చాంగ్ కై షేక్ ఈ ప్రతిపాదనను వ్యతిరేకించి 3వ అంతర్యుద్ధం మొదలు పెట్టాడు. అంతర్యుద్ధం వద్దని చాంగ్ కై షేక్‌తో సహకరించాలని లేకుంటే చైనా జాతి నశించి పోతుందని స్టాలిన్ ఇచ్చిన సలహాను చైనా ప్రస్తుత పరిస్థితులకు పొసగదని గుర్తించిన మావో అంతర్యుద్ధాన్ని కొనసాగించాలనే నిర్ణయించాడు. చైనా కమ్యూనిస్టు పార్టీ ఎర్రసైన్యం 4 సంవత్సరాల పాటు పోరాడి విప్లవ ప్రతిఘాతుక దాడులను ఓడించి దేశ వ్యాపిత విజయాన్ని సాధించింది.

1949లో సీపీసీ 28వ జన్మదిన వార్షికోత్సవంలో ప్రజల ప్రజాస్వామిక నియంతృత్వం గురించి ప్రసంగిస్తూ మనం విప్లవ

యుద్ధంలో మౌలిక విజయం సాధించాం. అని ప్రకటించాడు. అయితే ఇది మొత్తం ప్రయాణంలో మొదటి అడుగు మాత్రమేనని గుర్తు చేశాడు. 1949 అక్టోబర్ 1న కొత్తరాజ్యం అవతరించింది. కామ్రేడ్ మావో ఈ సందర్భంగా యావత్ ప్రపంచానికి సందేశం ఇస్తూ చైనా ప్రజా గణతంత్ర స్థాపనని, కేంద్ర ప్రజా ప్రభుత్వ స్థాపనను సత్యనిష్టతో ప్రకటించాడు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా జరిగిన సైద్ధాంతిక చర్చ గ్రేట్ డిబేట్‌గా ప్రసిద్ధి పొందింది. శాంతియుత పరివర్తన, శాంతియుత పోటీ, శాంతియుత సహజీవనం అనే కృశ్చవ్ వర్గ సంకర రాజకీయాలను ఖండిస్తూ, వర్గ పోరాట ప్రాధాన్యతను వివరించాడు. పెట్టుబడిదారి పునరుద్ధరణ ప్రమాదాన్ని గుర్తించి అంతర్జాతీయంగా మావో జరిపిన సిద్ధాంత పోరాటం మార్క్సిజం – లెనినిజం సిద్ధాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు కార్మిక వర్గ నియంతృత్వం ఆవశ్యకతను మరింత దృఢతరం చేసింది. సోవియట్ యూనియన్‌లో కృశ్చేవ్ ముఠా కామ్రేడ్ స్టాలిన్‌పై చేసిన దుష్ప్రచార దాడిని ఖండించి, కామ్రేడ్ స్టాలిన్‌లో ఉన్న విప్లవకర లక్షణాలను వివరిస్తూ, నిజమైన విప్లవకారుగా నిర్ధారిస్తూ ప్రపంచ సోషలిస్టు విప్లవంలో స్టాలిన్ పాత్రను గుర్తింపజేశాడు.

అదే సందర్భంలో సోషలిస్టు సమాజంలోకి పరివర్తన చెందాక వర్గపోరాటాన్ని నిర్లక్ష్యం చేయటాన్ని, ఉత్పత్తి శక్తుల సిద్ధాంతాన్ని ఖండిస్తూ, వాటికి వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడాడు. సోషలిస్టు సమాజపు అభివృద్ధికి వర్గపోరాటం కీలకమని నొక్కి చెప్పాడు.

చైనాలో గొప్ప ముందంజ, ప్రజా కమ్యూన్‌ల అవతరణ, దిద్దుబాటు ఉద్యమం పురోగమించడంతో పార్టీలోని లీషావ్‌చీ లాంటి శక్తులు ఆత్మరక్షణలోకి నెట్టబడ్డాయి. ప్రజా కమ్యూన్లు సోషలిస్టు సమాజపు రాజ్యాధికార మౌలిక నిర్మాణంగా అభివృద్ధి చెందాయి.

కామ్రేడ్ మావో సాంస్కృతిక విప్లవం అనే ఒక నూతన రూపాన్ని అభివృద్ధి చేశాడు. పార్టీలో, అధికారంలో వుండి పెట్టుబడిదారి మార్గాన్ని చేపట్టిన వారిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఆ ఉద్యమం కొనసాగింది. విప్లవంలో ప్రజాపంథాను అమలు చేయడం, అభివృద్ధి చేయడంతో పాటు రాజకీయాలను ఆధిపత్య స్థానంలో ఉంచడంతో కేడర్, సైన్యం, ప్రజల మధ్య త్రిముఖమైత్రి అభివృద్ధి చెంది గొప్ప శ్రామిక వర్గ సాంస్కృతిక విప్లవం పురోగమించింది. ఇది అంతర్జాతీయ కార్మిక వర్గ సిద్ధాంత ఆయుధాగారానికి సమకూరిన అత్యంత ముఖ్యమైన ఆయుధం అయ్యింది. వర్గపోరాటం, కార్మిక వర్గ నియంతృత్వాలతో పాటు ఉపరితలంలో వర్గపోరాటాన్ని గుర్తించడం విప్లవకారుల నేటి కర్తవ్యంగా గుర్తించబడుతుంది.

సోషలిస్టు నిర్మాణ కాలమంతటా ప్రత్యేకించి సాంస్కృతిక విప్లవ కాలంలో ఆర్థిక పునాది – ఉపరితలాల మధ్య, ఆర్థిక రాజకీయాల మధ్య సరైన గతితార్కిక సమతులనాన్ని నెలకొల్పే వైఖరిని చేపట్టాడు. ప్రజల పాత్రకు ప్రాధాన్యతను ఇస్తూ విప్లవాన్ని అర్థం చేసుకోవాలి–ఉత్పత్తిని పెంచాలి అనే నినాదాన్ని విస్తృతంగా ప్రచారం చేశాడు.

నూరు పువ్వులు వికసించనివ్వండి–వెయ్యి ఆలోచనలు సంఘర్షించనీయండి అనే దిద్దుబాటు ఉద్యమం, సోషలిస్టు ఎద్యుకేషన్ ద్వారా ప్రజా బాహుళ్యాన్ని మితవాదులకు వ్యతిరేకంగా సమీకరించాడు. ప్రజల మధ్య వైరుధ్యాలతో సక్రమంగా వ్యవహరించే తీరు అనే రచనలో కేంద్రీకృత ప్రజాస్వామ్యం అమలుకు ప్రజాపంథా గ్యారంటీ ఇస్తుందని సృష్టిస్తున్నాడు.

సోషలిస్టు సమాజ నిర్మాణం, కమ్యూనిజానికి పురోగమించడం గురించి చెబుతూ కామ్రేడ్ మావో రష్యా అనుభవంలో 5 ప్రధాన పొరపాట్లను పేర్కొన్నాడు.

1. ఉత్పత్తి సంబంధాలకు, ఉత్పత్తి శక్తులకు మధ్య ఉన్న వైరుధ్యానికి తగినంత ప్రాధాన్యతను ఇవ్వలేదు; 2. సోషలిస్టు నిర్మాణంలో ప్రజా పంథాను అనుసరించలేదు. 3. వర్గ పోరాటాన్ని నిర్లక్ష్యం చేశారు. 4. భారీ పరిశ్రమలకు ప్రాధాన్యతను ఇచ్చి అందులోని ప్రధాన వైరుధ్యాన్ని గుర్తించలేదు. పరిశ్రమలకు, వ్యవసాయానికి మధ్య సమతులనం లేదు; 5. రైతుల పట్ల అపనమ్మకం కొనసాగింది.

రష్యా అనుభవం నుండే కాక చైనా అనుభవం నుండి కూడా అనేక గుణపాఠాలు తీసి సోషలిస్టు నిర్మాణానికి అన్వయించడంతో మార్క్సిస్టు–లెనినిస్టు సిద్ధాంతం గొప్పగా పురోగమించింది.

కార్మిక వర్గపు పోరాట ఎత్తుగడలను చైనా విప్లవ నిర్దిష్ట పరిస్థితులకు కామ్రేడ్ మావో శాస్త్రీయంగా అన్వయింపజేశాడు. నూతన ప్రజాస్వామిక విప్లవంలో ఐక్యసంఘటన, సాయుధ పోరాటం, పార్టీ నిర్మాణం అనే మూడు మంత్రదండాలను గొప్పగా సమన్వయించాడు. ఐక్యసంఘటన అంటే సాయుధ పోరాటాన్ని నిర్వహించేందుకు ఉపయోగపడే ఐక్యసంఘటనగానూ, పార్టీ అంటే ఐక్యసంఘటన ప్రజాసైన్యం అనే రెండు ఆయుధాలను ధరించిన వీరయోధగా మావో వివరించాడు. మూడు మంత్రదండాలుగా గొప్పగా అభివృద్ధి చేసి మార్క్సిస్టు అవగాహనను నూతన స్థాయికి అభివృద్ధి చేశాడు. పార్టీ పని విధానాన్ని తాత్వికంగా చర్చించి సరిదిద్దడంతో పాటు సూత్ర రీత్యా క్రమబద్ధీకరించడం చేశాడు.

రెండు పంథాల మధ్య పోరాటానికి మావో ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చాడు. వర్గాలు ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీలో సరైన భావాలకు మధ్య వైరుధ్యం సమాజం లోపల వర్గ వైరుధ్యాలకు తాలూకు ప్రతిబింబాలే అని స్పష్టంగా చెప్పాడు.

తత్వశాస్త్రం మాయాజాలం కాదు అని చైనా రైతాంగానికి వైరుధ్య నియమాన్ని సరళం చేసి అందించిన కామ్రేడ్ మావోకు ప్రపంచ పరిణామాల పట్ల సమగ్రత, శాస్త్రీయత ఎంత గొప్పగా వున్నాయో మనకు స్పష్టమవుతోంది. ప్రపంచ సోషలిస్టు విప్లవోద్యమంలో మార్క్సిజం–లెనినిజం అబివృద్ధే మావోయిజంగా గుర్తించి ఆచరిస్తున్నాం. 1976లో సెప్టెంబర్ 9న కామ్రేడ్ మావో అమరుడయ్యాడు. ఆయన ప్రపంచ సోషలిస్టు విప్లవానికి చేసిన సైద్ధాంతిక రాజకీయ కృషి మనల్ని నడిపిస్తుంది.

కామ్రేడ్ మావో అంటే దీర్ఘకాల ప్రజాయుద్ధం, గెరిల్లా యుద్ధవ్యూహం, నూతన ప్రజాస్వామిక విప్లవం, లాంగ్‌మార్చ్, మూడు మంత్రదండాలు, రెండు పంథాల మధ్య పోరాటం, ప్రజాపంథా, చైనా అక్టోబర్ సోషలిస్టు విప్లవం, గొప్ప శ్రామిక వర్గ సాంస్కృతిక విప్లవం

మార్క్సిజం–లెనినిజం–మావోయిజం వర్ధిల్లాలి.

ప్రపంచ సోషలిస్టు విప్లవం వర్ధిల్లాలి.

# కామ్రేడ్ గణపతితో పీపుల్స్‌మార్చ్ ఇంటర్వ్యూ

*కామ్రేడ్ గణపతి సిపిఐ (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శి బాధ్యతల నుండి విరమించుకొని కామ్రేడ్ బసవరాజు నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని పీపుల్స్‌మార్చ్ కామ్రేడ్ గణపతితో చేసిన ఇంటర్వ్యూని ఈ సంచికలో యథాతథంగా ప్రచురిస్తున్నాం.*

– పీపుల్స్‌మార్చ్ సంపాదక మండలి

*పీపుల్స్‌మార్చ్ (పీఎం) : మీరు సిపిఐ (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శి బాధ్యతల నుండి విరమించుకోవటానికి గల కారణాలేమిటి?*

కా. గణపతి : నేను మన పార్టీ ప్రధాన కార్యదర్శి బాధ్యతల నుండి విరమించుకోవడానికి పెరుగుతున్న అనారోగ్యం, పెరిగిన వయసు కారణం. ఎడతెరిపి లేకుండా కొనసాగుతున్న విప్లవ ప్రతీఘాతుక దాడిలో మన పార్టీ కేంద్రకమిటీకి చాలా తీవ్రమైన నష్టం కలిగింది. మన పార్టీ ముందుకు నూతన సవాళ్లు, నూతన అవకాశాలు వచ్చాయి. ఇలాంటి పరిస్థితుల్లో అత్యున్నత స్థానం నుండి మన పార్టీకి చురుకుగా, సమర్థవంతంగా నాయకత్వం వహించగలిగే కేంద్రకమిటీలోని మరో కామ్రేడ్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం మంచిదని కేంద్రకమిటీకి నేను ప్రతిపాదించాను. మన పార్టీ నాయకత్వ కమిటీల సుదీర్ఘమైన, సుసంపన్నమైన అనుభవాలను గమనంలో ఉంచుకొని, పార్టీ–విప్లవ ప్రయోజనాలే సర్వస్వంగా భావించి నేను చేసిన ప్రతిపాదనపై కేంద్రకమిటీ 5వ సమావేశం క్షుణ్ణంగా, లోతుగా చర్చించి ఆమోదించింది. ఈ సమావేశంలో కామ్రేడ్ నంబాళ్ల కేశవరావును ఏకగ్రీవంగా నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా నేను మన పార్టీ నూతన ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాళ్ల కేశవరావుకు హార్దిక విప్లవాభినందనలు తెలియజేస్తున్నాను. ఆయన నాయకత్వంలో మన కేంద్రకమిటీ మరింత బలమైన, సమిష్టి, కేంద్రీకృత నాయకత్వంగా అభివృద్ధి అవుతూ భారత విప్లవోద్యమానికి సమర్థవంతంగా నాయకత్వం వహిస్తుందని ఆశిస్తున్నాను. నేను ఒక వెటరన్‌గా మన పార్టీ అభివృద్ధి కోసం, భారత విప్లవ పురోగమనం కోసం చివరి వరకు నా శాయశక్తులా కృషి చేస్తాను.

గత యాభై యేళ్ల కాలంలో ప్రపంచంలోని పలు దేశాలలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధాలు జిగ్‌జాగ్ మార్గంలో కొనసాగుతున్నట్లుగానే ఆయా కమ్యూనిస్టు పార్టీల కేంద్ర నాయకత్వంలో తరాలు మారినట్లుగానే మన విప్లవంలోనూ, పార్టీలోనూ జరుగుతున్నది. ఇది ప్రపంచ సోషలిస్టు విప్లవ గమనంలో ఈ కాలపు స్వభావాన్ని తెలుపుతున్నది. నాయకత్వం, తరాలు మారతాయేగానీ ప్రపంచ సోషలిస్టు విప్లవం, ఇందులో భాగంగా భారత నూతన ప్రజాస్వామిక విప్లవం అంతిమ విజయం సాధించే వరకూ దీర్ఘకాలిక క్రమం గుండా సాగుతూ కొనసాగుతూనే ఉంటాయి. ప్రజలే చరిత్ర నిర్మాతలు, భవిష్యత్తు నూతన తరాలదే!

*పీఎం : గత ఏడెనిమిది సంవత్సరాల నుండి మన దేశంలో విప్లవోద్యమం బలహీనపడటానికి కారణాలేమిటి? నేటి ఈ పరిస్థితిని అధిగమించడానికి చేసిన కృషి ఏమిటి?*

కా. గణపతి : భారత విప్లవోద్యమం 8 యేళ్ల నుండి బలహీనపడడానికి ముఖ్య కారణాలు విప్లవ ప్రతీఘాతుక దాడి తీవ్రతా, మన స్వీయాత్మక పొరపాట్లు, బలహీనతలూ. శత్రు దాడి విషయానికి వస్తే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ఆపరేషన్ గ్రీన్ హంట్' 'సమాధాన్' పేర్లతో దాడి కొనసాగిస్తున్నాయి. విప్లవోద్యమ ప్రాంతాల్లో ప్రభుత్వం ఐదున్నర లక్షల మంది పోలీసు, పారామిలటరీ బలగాలను మోహరించి కార్పెట్ సెక్యూరిటీని ఏర్పరచి విస్తరించింది. ఫలితంగా ప్రజాపునాది బలహీనపడింది. ఉద్యమ ప్రాంతం కుదించబడింది. విశాలమైన మైదాన, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వర్గ పోరాటాన్ని విస్తరింపజేయలేకపోయాం. మన స్వీయాత్మక పొరపాట్ల, బలహీనతల విషయానికి వస్తే ముఖ్యంగా, శత్రు దాడిలో మనం గణనీయంగానే పార్టీ నాయకత్వంతో పాటు స్వీయాత్మక శక్తులను నష్టపోయింది. పార్టీలో కేంద్ర కర్తవ్యం, ఇతర తక్షణ కర్తవ్యాల అంతస్సంబంధాలను అవగాహన చేసుకుని అందుకు అనుగుణంగా పనిచేయడంలో లోపభూయిష్టత ఉంది. సామాజిక పరిశోధన ఆధారంగా పార్టీ నూతన వర్గ పోరాట కార్యక్రమాన్ని, ఎత్తుగడలను రూపొందించలేకపోయింది. పార్టీలో కార్మికవర్గేతర ధోరణులను సరిదిద్దుకోవడానికి చేపట్టిన రెక్టిఫికేషన్ క్యాంపెయిన్‌ను నిర్వహించడంలో కొనసాగిన లోపాల వల్ల ఆశించిన ఫలితాలను సాధించలేకపోయాం. వీటన్నింటి వల్ల కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ఉద్యమాలు నిర్మించడంలో చాలా పరిమితులు ఏర్పడ్డాయి.

నేటి ఈ పరిస్థితిని అధిగమించడానికి దేశంలో ఉద్యమం మరింత వెనుకపట్టు పట్టకుండా తిరిగి పురోగమింపజేయడం కోసం మారుతున్న అంతర్జాతీయ, దేశీయ పరిస్థితులకు, ఉత్పత్తి సంబంధాలలో, సామాజిక పరిస్థితులలో వచ్చిన మార్పులకు అనుగుణంగా ఎత్తుగడలను రూపొందించుకొని ప్రజాయుద్ధాన్ని అభివృద్ధి చేయడం ప్రస్తుత ప్రధాన కర్తవ్యంగా మా పార్టీ భావిస్తున్నది. ఇందుకోసం 1991 నుంచి అమలులోకి వచ్చిన ఎల్‌పీజీ విధానాల వల్ల దేశంలో ఉత్పత్తి విధానంలో, సామాజిక సంబంధాలలో వచ్చిన మార్పులను అధ్యయనం చేసి, సరైన ఎత్తుగడలను రూపొందించే సామాజిక పరిశోధనా కృషి కొనసాగుతున్నది. పార్టీ, పీఎల్‌జీఏ, ఐక్యసంఘటనను సైద్ధాంతికంగా, రాజకీయంగా, నిర్మాణపరంగా, సైనికంగా సంఘటితం చేసుకోవడం, నాయకత్వాన్ని, కేడర్లను, పీఎల్‌జీఏ బలగాలను కాపాడుకోవడం, గెరిల్లాయుద్ధాన్ని సాగించడం, దెబ్బతింటున్న ప్రజాసంఘాలను పునర్నిర్మాణం చేసుకుంటూ ప్రజాపునాదిని బలోపేతం చేసుకోవడం, ప్రజా సమస్యలపై పోరాటాలలో కదులుతున్న ప్రజానీకాన్ని వర్గ, సెక్షనల్ సంఘాలలో సంఘటితం చేయడం, వాటిని సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వ్యతిరేక సాయుధ వ్యవసాయ విప్లవ వర్గ పోరాటాల రాజకీయాలతో చైతన్యవంతం చేయడం, స్థానిక స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు మిత్ర శక్తులను, మధ్యస్థ సెక్షన్లను విప్లవోద్యమం వైపు నిలబెట్టుకోవడానికి కృషి చేయడం, ప్రధాన శత్రువును ఒంటరి చేసి ఉద్యమ పురోగమనానికి తోడ్పడేలా వివిధ వైరుధ్యాలను ఉపయోగించుకోవడం, ఉద్యమ ప్రాంతాలను పునస్సంఘటితం చేస్తూ వాటి పరిధిని పెంచుకోవడం ద్వారా ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేసేందుకు కృషి చేస్తున్నాం.

*పీఎం : దేశంలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిజం తీవ్రస్థాయికి*

*చేరుకుని దేశ పీడిత ప్రజలకు పెద్ద ముప్పుగా మారింది కదా! దీనిని మన పార్టీ ఎలా ఎదుర్కోవాలని భావిస్తున్నది?*

కా. గణపతి : అంతర్జాతీయంగా ఫాసిజం అనేది ఒక అత్యంత అభివృద్ధి నిరోధక, విప్లవ ప్రతీఘాతుక, సైద్ధాంతిక, రాజకీయ ఉద్యమం. ఇది ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో తీవ్రతరం అయినప్పుడు, ప్రజా ఉద్యమాల, విప్లవోద్యమాల ప్రమాదం తలెత్తినప్పుడు పాలకవర్గాలు అమలు చేసేదే ఫాసిజం. మన దేశంలో ముందుకు వచ్చిన హిందూ ఫాసిజానికి ఇలాంటి అంతర్జాతీయ నేపథ్యమే ఉంది. మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ ఫాసిస్టు శక్తులు ప్రజలలో గల సాంప్రదాయక శక్తులను, పట్టణ మధ్యతరగతిలోని, లంపెన్ కార్మికవర్గంలోని ఒక సెక్షన్‌ను ఉన్మాదపూరితం చేస్తున్నాయి. ఇవి పార్లమెంటులో తమ మెజారిటీని వినియోగించుకొని అత్యంత నిరంకుశ పాలన కొనసాగిస్తూ ప్రజా ఉద్యమాలను క్రూరంగా అణచివేస్తున్నాయి, పార్లమెంటరీ ప్రతిపక్ష పార్టీలపై కూడా దాడి చేస్తూ వివిధ రూపాలలో లొంగదీసుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ విధంగా అవి సైద్ధాంతిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక విధానాలను, దూకుడుగా, దురుసుగా అమలు చేస్తున్నాయి. ఈ ఫాసిస్టు విధానాలను దూకుడుగా అమలు చేస్తున్నందువల్ల ప్రజలలో తలెత్తుతున్న వ్యతిరేకత, నిరసన, ఉద్యమాలు విప్లవ సంక్షోభంగా పరివర్తన చెందే అవకాశాలు రోజు రోజుకూ పెరుగుతుండడంతో దీనిని పక్కదారి పట్టించి అణచివేయడం కోసం ఆర్ఎస్ఎస్-బీజేపీలో కరుడుగట్టిన మోడీ ముఠాను అమెరికా సామ్రాజ్యవాదులు, దేశ పాలకవర్గాలు అధికారంలోకి తెచ్చాయి. అవి దేశంలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని అమలు చేస్తున్నాయి. ఇదే మోడీ ప్రభుత్వానికీ, గత ఇతర పార్టీల ప్రభుత్వాలకు మధ్య గల ప్రధానమైన తేడా. దీని వల్ల దేశంలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు దాడి తీవ్రస్థాయికి చేరుకుంది.

మోడీ ముఠా కేంద్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకున్నప్పటి నుండీ దేశాన్ని 'హిందూ రాజ్యం'గా మార్చే ఎజెండాతో పని చేస్తున్నది. 'కనిష్ట ప్రభుత్వంతో గరిష్ట పాలన' అంటూ మోడీ ముఠా సమస్త ప్రభుత్వ అధికారాలను తన గుప్పెట్లో, తన ఆర్ఎస్ఎస్ గుప్పెట్లో, దాని నమ్మినబంట్ల గుప్పెట్లో పెట్టుకుంది. హిందుత్వాన్ని, బూటకపు జాతీయతను దూకుడుగా ముందుకు తెచ్చింది. నామమాత్ర ప్రజాస్వామ్యాన్ని, ఫెడరలిజాన్ని సైతం రూపుమాపుతుంది. న్యాయవ్యవస్థను ఫాసిజీకరించింది. సుప్రీంకోర్టుకు చెందిన 4 గురు జడ్జిలు ప్రజల ముందుకు వచ్చి 'ప్రజాస్వామ్యం' ప్రమాదంలో ఉందని మాట్లాడాల్సి రావడమే దీనికి నిదర్శనం. దేశంలో ఎమర్జెన్సీ లాంటి పరిస్థితిని అమలు చేస్తున్నది.

ఇక మన పార్టీ బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని ఎలా ఎదుర్కొంటుంది అనే విషయానికి వస్తే, ఇప్పటికే దానికి వ్యతిరేకంగా మత మైనారిటీలు, దళితులు, పీడిత జాతుల ప్రజలు చాలాకాలంగా పోరాడుతున్నారు. అయితే ఈ పోరాటాలు విడి విడిగా జరుగుతూ క్రమంగా పుంజుకుంటున్నాయి. భారత ప్రజలపై కొనసాగుతున్న బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు దోపిడీ, అణచివేత కారణమైన రాజకీయాలను లక్ష్యంగా చేసుకుని యావత్తు పీడిత ప్రజానీకాన్ని సమీకరించడం, మన వర్గ సంఘాలు, ఇతర సంఘాల ద్వారా బ్రాహ్మణవాద హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా నిరంతరం ప్రచార, ఆందోళనలను నిర్వహించడం, ఆ రాజకీయాలను ఓడించడం కోసం విశాల ఐక్యసంఘటనను నిర్మించి మిలిటెంట్ ఉద్యమాన్ని అభివృద్ధి చేయడం నేటి మన అత్యంత ముఖ్యమైన రాజకీయ కర్తవ్యం. వీటికి సరైన దిశ, సరైన నాయకత్వం అందించి విప్లవం వైపుగా మరలించే కర్తవ్యం మన పార్టీదే. మనం దళిత ప్రజలను, మత మైనారిటీలను, ప్రత్యేకించి ముస్లిం ప్రజలను, లౌకిక, ప్రజాస్వామికవాదులను కదలించడానికి చొరవ చేయాలి. గ్రామీణ, పట్టణ మధ్యతరగతి వర్గం, లంపెన్ కార్మికవర్గం మధ్య హిందూ ఫాసిస్టు శక్తులకు గల సామాజిక పునాదిని ధ్వంసం చేయడానికి మనం ఈ వర్గాల ప్రజల్లోకి కింది వరకూ వెళ్లి పని చేసేందుకు భావజాలపరంగా, సాంస్కృతికంగా, ఆచరణాయుతంగా కృషిని కొనసాగించాలి. ఈ సమస్యపై కలిసి వచ్చే వారందరితో వారెంత ఊగిసలాడే మిత్రులైనప్పటికీ, తప్పనిసరిగా కలిసి పనిచేయాలి. ఇందుకోసం ప్రజాశక్తిని పూర్తిగా వెలికితీయాలి. వివిధ రకాల ఎత్తుగడలను చేపట్టి ప్రజలను క్రియాశీలంగా, మిలిటెంటుగా చట్టబద్ధ-చట్టవ్యతిరేక, బహిరంగ-రహస్య పోరాట రూపాలలో సమీకరించడం ద్వారానే దేశంలో పెరుగుతున్న బ్రాహ్మణవాద హిందూ ఫాసిజం ముప్పును తిప్పికొట్టగలుగుతాం. అయితే ఇందులో వివిధ సంఘాలు, సంస్థలు, వేదికల సంయుక్త కృషి ఎంతో కీలకమైంది. అవి విశాల ఐక్యసంఘటనగా ఏర్పడి కార్యాచరణకు పూనుకుంటేనే బ్రాహ్మణవాద హిందూ ఫాసిజాన్ని నిలువరించి ఓడించడం సాధ్యమవుతుంది. దేశవ్యాప్తంగా బ్రాహ్మణవాద హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా బలమైన ఐక్యసంఘటనకు ఈ కృషి పునాదిగా తోడ్పడగలదని మన పార్టీ భావిస్తున్నది.

*పీఎం : మోడీ ప్రభుత్వం 2022 నాటికి భారతదేశంలో మావోయిస్టు ఉద్యమాన్ని పూర్తిగా తుడిచిపెట్టడానికి రూపొందించిన 'సమాధాన్' వ్యూహాత్మక దాడిని ఎలా తిప్పికొట్టాలనుకుంటున్నారు?*

కా. గణపతి : ఈ 'సమాధాన్' దాడి కూడా 2009 నుండి 2017 మే వరకు కొనసాగిన విప్లవ ప్రతీఘాతుక ఆపరేషన్ గ్రీన్‌హంట్ వంటి వ్యూహాత్మక దాడే. మోదీ ముఠా చెబుతున్న 'నవ భారత్' నిర్మాణం కోసం తలపెట్టినదే 'సమాధాన్' వూహాత్మక ఫాసిస్టు దాడి. అది 2022 నాటికి నిర్మించతలపెట్టిన 'నవ భారత' నిర్మాణపు లక్ష్యాల గురించి పైకి ఏమి చెప్పినప్పటికీ, దాని అసలు లక్ష్యాలు - దేశంలో నయా ఉదారవాద విధానాలు దూకుడుగా అమలు జరుపుతూ సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ బూర్జువా, బడా భూస్వాముల దోపిడీ, పీడనలను తీవ్రతరం చేయడం; బ్రాహ్మణవాదాన్ని దేశ ప్రజలందరిపై రుద్దడం, దీనికి వ్యతిరేకంగా కొనసాగే ప్రజల ప్రతిఘటనను కాలరాచి వేయడం; దేశంలో బ్రాహ్మణవాద కుల వ్యవస్థను, అగ్ర కులాల ఆధిపత్యాన్ని సుస్థిరం చేయడం, దళిత తదితర పీడిత కులాలను, మత మైనారిటీలను, దేశాన్ని జాతుల బందిఖానా మార్చివేసే 'అఖండ్ భారత్' కుట్రలకు వ్యతిరేకంగా ఆజాదీ నినాదంతో పోరాడుతున్న కశ్మీర్, ఈశాన్య జాతుల విముక్తి పోరాటాల్ని అణచివేయడం; ఈ దోపిడీ పీడన అణచివేతలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని నడిపే మావోయిస్టు పార్టీనీ నిర్మూలించడం, 'బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు రాజ్యాన్ని' స్థాపించడం - ఇవే 'నవ భారత' నిర్మాణపు అసలు లక్ష్యాలు. 'నవ భారతాన్ని'

నిర్మించడమే 'సమాధాన్' దాడి లక్ష్యం. ఇప్పటికే ఈ 'సమాధాన్' దాడిలో 195 మంది మావోయిస్టు విప్లవకారులను, 100 మంది విప్లవ ప్రజలను, వందలాది మంది, దళితులు, ముస్లిములు, ఆదివాసులను, 300 మందికి పైగా కశ్మీర్ పోరాటయోధులను భారత దళారీ పాలకవర్గాలు హత్య చేసాయి.

'సమాధాన్' వ్యూహంలో భాగంగా భారత దళారీ పాలకవర్గాలు విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో విప్లవోద్యమ ప్రాంతాల్లో పెద్దఎత్తున పారా మిలటరీ, కమాండో, స్పెషల్ పోలీసు బలగాలను మోహరించి కార్పెట్ సెక్యూరిటీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నారు. ఇంటలిజెన్స్ వ్యవస్థను బలోపేతం-విస్తృతం చేసుకుని ఫలితాలు సాధించేలా గెరిల్లా బేసులలో, వ్యూహాత్మక ప్రాంతాలలో, ఉద్యమం నూతనంగా విస్తరించిన ప్రాంతాలలో కౌంటర్ గెరిల్లా ఆపరేషన్స్‌ను తీవ్రతరం చేస్తున్నారు. విప్లవోద్యమం బలంగా ఉన్న ఆదివాసీ ప్రాంతాల్లో పెరుగుతున్న మధ్యతరగతి సెక్షన్లను సంస్కరణలను అమలు చేస్తూ విప్లవోద్యమం వైపు వెళ్ళకుండా వారిని పక్కదారి పట్టిస్తున్నారు. 'అర్బన్ మావోయిస్టుల' పేరుతో సామాజిక కార్యకర్తలపై దాడుల్ని తీవ్రతరం చేస్తున్నారు. మా పార్టీకి నిధులు అందకుండా నిరోధిస్తున్నారు.

మా పార్టీ ప్రజలపై యుద్ధంగా సాగుతున్న ఈ క్రూరమైన, బహుముఖ 'సమాధాన్' దాడిని ఓడించే లక్ష్యంతో శత్రుదాడిలో వచ్చిన తీవ్రమైన మార్పుకు దీటుగా పార్టీని, పీఎల్‌జీఏని, ఆర్‌పీసీలను, విప్లవ ప్రజాసంఘాలను తీర్చిదిద్దడం కోసం కృషి చేస్తున్నది. విశాల ప్రజారాశులను సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటంలో సమీకరిస్తూ ప్రజా పునాదిని పెంచుకుంటున్నది. పార్టీ నూతన నాయకత్వ శక్తులను తర్ఫీదు చేసుకుంటున్నది. నాయకత్వ శక్తులను బోల్షివీకరిస్తూ అన్యవర్గ ధోరణులను సరిదిద్దుతున్నది. ప్రజాయుద్ధాన్ని-గెరిల్లా యుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేస్తూ 'సమాధాన్' దాడిని ప్రతిఘటిస్తున్నది. ఈ క్రమంలో రాజకీయ సమీకరణ శక్తిని, నిర్మాణ, పోరాట శక్తిని పెంపొందించుకుంటున్నది. కార్మిక, కర్షక తదితర పీడిత వర్గాలను, పీడిత సామాజిక సముదాయాలను విశాల ప్రజా పోరాటాలలోకి సమీకరించడం, వాటితో పాటు జాతుల విముక్తికై పీడిత జాతులు సాగిస్తున్న పోరాటాలతో సమైక్యం కావడం, ఈ పోరాటాలను దీర్ఘకాల ప్రజాయుద్ధంతో సమన్వయిస్తూ సమైక్యంగా ఉమ్మడి శత్రువును ఎదుర్కోవడం ద్వారానే సమాధాన్ దాడిని ఓడించగలమని మా పార్టీ భావిస్తున్నది.

*పీఎం : అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం బలహీనంగా ఉంది కదా! ఈ ఉద్యమ ఎలా పురోగమిస్తుందనుకుంటున్నారు?*

కా. గణపతి : అవును! అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం బలహీనంగానే ఉంది. ఇందుకు భౌతిక, స్వీయాత్మక కారణాలు ఉన్నాయి. ప్రపంచంలో మరొక విప్లవ వెల్లువ సృష్టికి కావాల్సిన భౌతిక పరిస్థితి పరిపక్వమవుతున్నది. దీనిని వెన్నంటే కార్మికవర్గ విప్లవకర స్వీయాత్మక శక్తి పుంజుకునే అనుకూల పరిస్థితి పెంపొందుతున్నది. దీనిని గమనంలో ఉంచుకొని అంతర్జాతీయ కార్మికవర్గం, విప్లవకర కమ్యూనిస్టు పార్టీలు సమాయత్తం కావాల్సిన అవసరం ఉన్నది. సామ్రాజ్యవాద వ్యవస్థలో గుత్తపెట్టుబడిదారులు వారి ప్రభుత్వాలు అభివృద్ధి చేస్తున్న అత్యంత ఆధునిక టెక్నాలజీ గానీ, ఉత్పత్తిలో తీసుకువస్తున్న బ్రహ్మాండమైన పెరుగుదల గానీ, సైనిక రంగంలో తీసుకువచ్చిన అత్యంత వినాశకరమైన అభివృద్ధి గానీ, పరిపాలన, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలన్నింటిలోనూ తీసుకువస్తున్న మార్పులెంతటివైనా, నయావలసల్లోనూ, అర్ధవలసల్లోనూ, వారు, వారి దళారీలు తీసుకువచ్చే మార్పులేవైనా మానవాళిలోనే అత్యల్ప సంఖ్యలో గల గుత్త పెట్టుబడిదారుల, వారి దళారీల ప్రయోజనాల కోసం మానవాళిలోనే కోటానుకోట్ల అశేష శ్రామిక ప్రజలను దోచుకుని, వారి రక్తమాంసాలను పీల్చి పిప్పి చేసేవే. వారి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను, పురోగతిని హరించివేసి వారి పోరాటాలను అణచివేసేవే. వారు సాగించే ప్రపంచ యుద్ధాలూ, దురాక్రమణ యుద్ధాలూ, జోక్యందారీ విధానాలూ, ఫాసిజం ద్వారా మానవాళిని నిరంతరాయంగా వినాశనంలోకీ, అశాంతి-అభద్రతల్లోకీ నెట్టడం తమ ఆధిపత్యాన్ని చెలాయించుకోవడానికే. వారు వివిధ రంగాలలో తీసుకు వచ్చిన, తీసుకు వస్తున్న సోకాల్డ్ అభివృద్ధి వేతన బానిసత్వ వ్యవస్థ స్వభావాన్ని గానీ, అర్ధవలస, అర్ధఫ్యూడల్ వ్యవస్థ స్వభావాన్ని గానీ మార్చజాలవనే విషయాన్నీ అంతర్జాతీయ కార్మికవర్గం, కమ్యూనిస్టు పార్టీలు ఎలాంటి సందేహానికి తావులేకుండా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది; పెట్టుబడిదారీ-సామ్రాజ్యవాద వ్యవస్థకు, నయావలస/అర్ధవలస-అర్ధభూస్వామ్య వ్యవస్థకు సోషలిజమే అసలైన ప్రత్యామ్నాయమనే విషయాన్ని లోతుగా గ్రహించాల్సిన అవసరం ఉంది.

ప్రతి దేశంలోనూ మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వెలుగులో సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులను నిర్దిష్టంగా అధ్యయనం చేసి సరైన రాజకీయ పంథాను, విప్లవ దశను, విప్లవ పంథాను, విప్లవ వ్యూహం-ఎత్తుగడలను రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకు ఆయా దేశాల చరిత్రనీ, ప్రత్యేకంగా కార్మికవర్గ విప్లవ చరిత్రనీ, అంతర్జాతీయ కార్మికవర్గ చరిత్రనీ అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. అంతర్జాతీయ కార్మికవర్గం సాధించిన మహత్తర విజయాల గురించే కాకుండా, అందులో కలిగిన ఓటముల, జరిగిన తప్పుల, పొరపాట్ల గురించి కూడా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. విజయాలకు పొంగిపోవడం, ఓటములకు కుంగిపోవడం కాకుండా తప్పుల నుండి, పొరపాట్ల నుండి నేర్చుకొని విజయాలు సాధించడానికి పోరాడే కార్మికవర్గ సాహసాన్ని ప్రదర్శించాలి.

నిరంతరాయంగా ప్రజా పోరాటాలకు, విప్లవాలకు వెరిచే సామ్రాజ్యవాదులు, ప్రతీఘాతకులు తాము గతంలో పొందిన అపజయాల నుండి నేర్చుకుని చెల్లాచెదురైన కార్మికవర్గ విప్లవ శక్తులు తిరిగి తలెత్తకుండా, తలెత్తిన విప్లవాలను రక్తపాతంలో ముంచెత్తడానికి కొనసాగిస్తున్న సైద్ధాంతిక, రాజకీయ, సైనిక, సాంస్కృతిక దాడిని తిప్పికొట్టడానికి సన్నద్ధం కావాల్సిన, సాహసించాల్సిన చారిత్రక బాధ్యత కార్మికవర్గంపై, విప్లవ పార్టీలపై ఉంది. జిగ్‌జాగ్ మార్గంలో సాగుతుందనే చారిత్రక అనుభవాన్ని గమనంలో ఉంచుకొని అంతర్జాతీయ కార్మికవర్గం, విప్లవకర కమ్యూనిస్టు పార్టీలు తమ చారిత్రక

బాధ్యతను నెరవేర్చడానికి పూనుకోవాల్సిన అవసరం ఉంది.

కార్మికవర్గం స్వీయ బలంపై ఆధారపడడానికి అత్యంత ప్రాధాన్యతనీయాలి. ప్రజలతో పెనవేసుకుపోతూ సమైక్యం కావడానికీ, మిత్ర శక్తులను గెలుచుకోవడానికి, శత్రువులను, ముఖ్యంగా ప్రధాన శత్రువును ఒంటరి చేసి దాడి చేసి విజయం సాధించడానికి వ్యూహాత్మక దృష్టిలో తగిన ఎత్తుగడలు రూపొందించుకొని ప్రజలను కదిలించాలి. విప్లవంలో విజయాన్ని సాధించే లక్ష్యంతో శత్రువుల మధ్య వైరుధ్యాలను వినియోగించుకోవాలే గానీ, వారిపై ఎన్నడూ నమ్మకం పెట్టుకోకూడదు, ఆధారపడకూడదు. ప్రపంచంలో జరిగిన ప్రతీ ఒక్క విప్లవం సందర్భంగా శత్రువులు ఏకమై విప్లవంపై దాడి చేసారే గానీ విప్లవానికి తోడ్పడిందేమీ లేదు. శత్రువులతో చేసుకునే తాత్కాలిక రాజీలు, ఒప్పందాలు ఈ దృష్టితోనే చేసుకోవాలి.

నిరంతరాయంగా వ్యూహం, ఎత్తుగడల పట్ల శ్రద్ధ వహించాలి. అంతర్జాతీయంగా, దేశీయంగా సామాజిక పరిస్థితులలో, వర్గ వైరుధ్యాలలో ఘర్షించే శక్తుల బలాబలాల్లో, విప్లవోద్యమాల ఆటుపోట్లలో మార్పులు జరుగుతాయి గనుక వాటిని సకాలంలోనూ, పీరియాడికల్ గానూ అధ్యయనం చేస్తూ విప్లవ నాయకత్వం ముందుచూపుతో వ్యూహాత్మక దృష్టిలో ఎత్తుగడలు రూపొందించుకొని/ మెరుగుపర్చుకొని పని చేయాలి.

ప్రజలకు ఎన్నడూ దూరం కాకుండా చూసుకోవాలి. ప్రజాపునాది మరింత మరింత లోతుగా, విస్తృతంగా పెంపొందించుకోవాలి. కార్మికవర్గాన్నీ, రైతాంగాన్నీ, అశేష పీడిత ప్రజానీకాన్నీ రాజకీయంగా సమీకరించడానికి ప్రాధాన్యతనివ్వాలి. ప్రత్యేకంగా నూతన తరాలను/ యువతారాన్నీ విప్లవంలో సమీకరించడానికి సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ, విద్య, సామాజిక, సాంస్కృతిక, క్రీడా, మీడియా రంగాలలో ప్రత్యేక దృష్టితో పని చేయాలి. భావజాల రంగంలోని పనికి, సాంస్కృతిక రంగంలోని పనికి, విద్యార్థి, మేధావులలోని పనికి, మీడియాలోని పనికి ప్రత్యేక ప్రాధాన్యతనివ్వాలి.

కార్మికవర్గ విప్లవకర పోరాటాలన్నింటితో భుజం-భుజం కలిపి పోరాడాలి. సామ్రాజ్యవాదులకు, భూస్వామ్య, దళారీ నిరంకుశ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా జరిగే ప్రజాస్వామిక, జాతీయ విముక్తి పోరాటాలన్నింటికీ మద్దతునివ్వాలి. సకల దేశాలలోని కార్మికవర్గంతో, విప్లవ కమ్యూనిస్టు పార్టీలతో, వివిధ పీడిత వర్గాల, పీడిత సామాజిక సముదాయాల, పీడిత జాతుల ప్రజలతో సమైక్యం కావడానికీ, మద్దతు నందించడానికీ, సంఘటితం కావడానికీ నిరంతరాయంగా కృషి చేయాలి. విప్లవం విజయవంతమైన దేశం/దేశాలలో గత సోషలిస్టు వ్యవస్థలలోని పాజిటివ్, నెగెటివ్ అనుభవాల వెలుగులో కార్మికవర్గ నియంతృత్వం కింద సోషలిస్టు నిర్మాణాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఉపరితలంలో నిరంతరాయంగా విప్లవాన్ని కొనసాగించాలి. ఈ కార్మికవర్గ అంతర్జాతీయత ప్రతి దేశంలోని విప్లవ విజయానికి, దాని ఉనికికీ ఒక షరతుగానే ఉంటుందనే దృష్టితో పని చేయాలి.

ఎన్నడూ ఎంఎల్ఎం మౌలిక సూత్రాలను విడనాడకూడదు. వీటిని సృజనాత్మకంగా తమ విప్లవ పరిస్థితులకు అన్వయించుకోవాలి. అన్ని విషయాలలోనూ రాజకీయాలను ఆధిపత్యంలో ఉంచుతూనే వర్గ పోరాటాన్ని కీలకమైన లింకుగా తీసుకోవాలి. ఎల్లప్పుడూ వర్గపంథాను, ప్రజాపంథాను అనుసరించాలి. ఆచరణ నుండి నేర్చుకోవాలి. విమర్శ-ఆత్మవిమర్శను నిజాయితీగా కొనసాగిస్తూ తప్పులు సరిదిద్దుకునే, పార్టీని శక్తివంతం చేసే, ఆచరణ నుండి నేర్చుకునే పద్ధతిని అనుసరించాలి. అన్ని రకాల రివిజనిజాన్నీ వ్యతిరేకించాలి. వివిధ రకాల బూర్జువా భావజాల ధోరణులకు వ్యతిరేకంగా పోరాడాలి. స్వీయశక్తిని కాపాడుకుంటూ పెంపొందించుకోవడానికీ, నూతన విజయాల సాధనకూ,తగిన ఎత్తుగడలు రూపొందించుకోవాలి.

ఈ విధంగా మాత్రమే, వివిధ దేశాల అసమాన విప్లవ భౌతిక పరిస్థితిపై, విప్లవ స్వీయ శక్తుల అసమాన బలంతో పాటు సమర్థవంతంగా నాయకత్వం వహించడంపై ఆధారపడి ప్రపంచవ్యాప్తంగా వివిధ స్థాయిల్లో విప్లవోద్యమాలు చెలరేగుతాయి, పురోగమిస్తాయి. ముందుగా బలహీనమైన లింకు వద్ద విప్లవ నాయకత్వం సమర్థవంతంగా నాయకత్వం వహించగలిగినప్పుడు దేశీయంగా అంతర్జాతీయంగా పరిస్థితి అనుకూలించినప్పుడు విప్లవం/ విప్లవాలు విజయం సాధించడం సాధ్యం అవుతుంది. ఈ విధంగానే తప్ప స్వీయాత్మక కోర్కెలపై ఆధారపడి విప్లవాలు విజయం సాధించవు. ఈ విధంగా మాత్రమే, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం నేటి స్థితిని అధిగమించి పురోగమించగలుగుతుంది. ఈ విధంగా అది మానవ ఇతిహాసంలోనే అత్యంత సంక్లిష్టమైన, కష్టభూయిష్టమైన, రక్తపాతంతో కూడిన కోటానుకోట్ల పీడితులు సాహసాన్ని ప్రదర్శించే, త్యాగాలు చేసే, అద్భుతాలు సృష్టించే విప్లవాల ద్వారా పెట్టుబడిదారీ విధానాన్నీ, అర్థవలస- అర్థభూస్వామ్య విధానాన్నీ, శ్రమ దోపిడీనీ, నయా ఉదారవాద విధానాలనూ, వేతన బానిసత్వాన్నీ సకల సామాజిక అణచివేతలనూ రద్దు చేసి, సోషలిజం-కమ్యూనిజం అనే మహాశయాన్ని వాస్తవికం చేయగలుగుతుంది.

*పీఎం : నక్సల్బరీ ఉద్యమం ఆరంభమై 50 ఏళ్లు గడిచిపోయాయి కదా! భారత విప్లవ విజయం గురించి మీ అంచనా ఏమిటి?*

కా. గణపతి : అవును! నక్సల్బరీ ఉద్యమం ఆరంభమై 50 యేళ్లు గడిచిపోయాయి. అయినా భారత నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కాలేదు. అంతేకాదు భారత విప్లవోద్యమం నేడు గడ్డు స్థితిని ఎదుర్కొంటున్నదని మన కేంద్రకమిటీ అంచనా వేసింది. ప్రతీఘాతుక విప్లవం విప్లవ ఉనికిని రూపమాపటానికి అత్యంత తీవ్రస్థాయిలో దాడి కొనసాగిస్తున్నది. మన దేశం అంతర్జాతీయ ప్రతీఘాతుకానికి అత్యంత బలమైన దుర్గాల్లో ఒకటి. ఈ దుర్గం ప్రజల స్వాధీనమైతే ప్రపంచంలో సామ్రాజ్యవాదుల, ప్రతీఘాతకుల పునాది కదిలిపోతుంది. అందువల్ల మన విప్లవంపై జరుగుతున్న దాడి కేవలం భారత ప్రతీఘాతుక పాలకవర్గాలు కొనసాగిస్తున్న దాడి మాత్రమే కాదు. ఇది ప్రపంచ ప్రతీఘాతుక కేంద్రమైన అమెరికా సామ్రాజ్యవాదులతో సహా సామ్రాజ్యవాదులందరూ కొనసాగిస్తున్న దాడి కూడా. ఎందుకంటే, మన దేశం దాని అర్థవలస, అర్థభూస్వామ్య స్వభావం వల్ల నిరంతరాయంగా సామాజిక విప్లవ అభివృద్ధికి అనుకూలంగా ఉంది గనక. అంతే గాకుండా నేటి మన విప్లవ ఎల్లలు మన దేశానికి

సంబంధించినవైతే, ఈ విప్లవ స్వభావం అంతర్జాతీయమైనదీ, దీని మూలాలు, దీని ప్రభావాలు, దీని పర్యవసానాలు అంతర్జాతీయమైనవి. ఈ విషయం దేశీయ, అంతర్జాతీయ ప్రతీఘాతుకులందరికీ స్పష్టంగా తెలుసు. భారత విప్లవ ఆటుపోట్లను అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ఆటుపోట్ల నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే ప్రపంచంలో సోషలిస్టు విప్లవ శిబిరంగానీ, విప్లవ స్థావరం గానీ ఉనికిలో లేని పరిస్థితిలో అలాంటి స్థావరాన్ని నెలకొల్పడానికీ, అలాంటి శిబిరాన్ని ఏర్పరచడానికి మన పార్టీ, ప్రతీ మావోయిస్టు పార్టీ తమ తమ విప్లవాలను విజయవంతం చేయటానికి సమర్థవంతంగా నాయకత్వం వహించాల్సిన అవసరం ఉంది. ఒక అంతర్జాతీయ కార్మికవర్గ అగ్రగామి డిటాచ్‌మెంట్‌గా మన వంతు బాధ్యతగా ఈ కర్తవ్యాన్ని మనం నెరవేర్చే లక్ష్యంతో సమర్థవంతంగా పని చేయాలి. ఈ దృష్టితో కూడా మన పార్టీ తక్షణ కర్తవ్యంగా నేటి ఉద్యమ గడ్డు పరిస్థితిని అధిగమించి పురోగమించటానికీ, మన విప్లవానుభవాల నుండే కాకుండా అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ అనుభవాల నుండి కూడా నేర్చుకోవటానికి మరింత తీవ్రంగా కృషి చేయాలి; మన తప్పులను, పొరపాట్లను సరిదిద్దుకోవడానికీ, బలహీనతలను తొలగించుకోవడానికీ నిజాయితీగా కృషి చేయాలి; సామాజిక పరిస్థితులలో, విప్లవ యుద్ధంలో కలిగిన మార్పులపై ఆధారపడి ఎత్తుగడలలో, కర్తవ్యాలలో చేసుకునే మార్పులను దృష్టిలో పెట్టుకొని పార్టీనీ, పీఎల్‌జీఏను, ప్రజలను సైద్ధాంతికంగా, రాజకీయంగా, నిర్మాణపరంగా సుశిక్షితం చేసుకోవడంపై కేంద్రీకరించాలి; ప్రజాపునాదినీ స్వీయాత్మక శక్తులనూ పెంపొందించుకోవటానికీ, ప్రజా రాజకీయ సమీకరణకూ ప్రత్యేక ప్రాధాన్యతనివ్వాలి; దేశంలోని వివిధ ఉద్యమ ప్రాంతాల నిర్దిష్ట సామాజిక-భౌగోళిక పరిస్థితిని, అక్కడి మన శక్తిని, ఉద్యమ స్థాయిని దృష్టిలో పెట్టుకొని వర్గ పోరాటాన్నీ గెరిల్లా యుద్ధాన్నీ తీవ్రతరం, విస్తృతం చేయాలి.

అలాగే ఈ సందర్భంగా నేను మీకు మరో విషయం స్పష్టం చేయదలుచుకున్నాను. అదేమంటే, నక్సల్బరీ ఉద్యమం ఆరంభమై 50 యేళ్లు గడిచినా భారత నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కాకపోయినప్పటికీ ఈ కాలంలో మన విప్లవం అందించిన సుసంపన్నమైన అనుభవాలు గానీ, పెంపొందించుకున్న స్వీయాత్మక శక్తి గానీ, ప్రజాపునాది గానీ, నెలకొల్పిన విప్లవ సాంప్రదాయాలు గానీ, సమాజంపై కలిగించిన గొప్ప ప్రభావం గానీ, ఈ కాలంలో ప్రపం కమ్యూనిస్టు ఉద్యమం అందించిన మహత్తర అనుభవాలు గానీ భవిష్యత్తులో భారత విప్లవ పురోగమనానికి కావలసిన సైద్ధాంతిక, వ్యూహాత్మక, ఎత్తుగడలపర మన అవగాహనను పెంపొందించాయనే విషయాన్ని మనం గమనంలో ఉంచుకోవాలి. జిగ్‌జాగ్ మార్గంలో సాగే దీర్ఘకాలిక ప్రజాయుద్ధంలోని నేటి స్థితిలో తీవ్రమైన సవాళ్లతో పాటు గొప్ప అవకాశాలు కూడా మన ముందున్నాయి. మన యావత్తు పార్టీ సమైక్యంగా, దృఢంగా, సాహసోపేతంగా, సమర్థవంతంగా పనిచేయడం ద్వారానే మన పార్టీ నేడు గడ్డు స్థితిని అధిగమించి విజయవంతంగా పురోగమిస్తుందని నేనువిశ్వసిస్తున్నాను. అజేయమైన మార్క్సిజం-లెనినిజం-మావోయిజం అరుణ పతాకాన్ని చేబూని ప్రజాయుద్ధాన్ని కొనసాగిస్తున్న మన పార్టీ అంతిమ విజయం సాధించే వైపుగా ముందడుగు వేస్తుందని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను.

*పీఎం : ఈ సందర్భంగా మీరు మన పార్టీ శ్రేణులకు, విప్లవ శ్రేయోభిలాషులకు, అశేష పీడిత ప్రజానీకానికి ఇచ్చే సందేశం ఏమిటి?*

కా. గణపతి : మన పార్టీలోని అన్ని స్థాయిల కేడర్లు, సభ్యులు, శ్రేయోభిలాషులు గత వంద సంవత్సరాల భారత కమ్యూనిస్టు ఉద్యమానికి, గత 170 సంవత్సరాల అంతర్జాతీయ కార్మికోద్యమానికి నిజమైన ఉత్తమ వారసులుగా భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడం కోసం, తద్వారా ప్రపంచ సోషలిస్టు విప్లవ విజయం కోసం ప్రపంచంలో సోషలిజం-కమ్యూనిజం ఆశయ సాధన కోసం మార్క్సిజం-లెనినిజం- మావోయింతో తమ ప్రాపంచిక దృక్పథాన్ని మలచుకోవాలనీ-ప్రగాఢం చేసుకోవాలనీ, సాదా జీవితం-కఠోర శ్రమ, అలుపెరుగని అధ్యయనం, వెరుపెరుగని పోరాటశైలిని అలవరుచుకోవాలనీ, మావో బోధించిన మూడు అంశాల గొప్ప పనిశైలితో పని చేయాలనీ, దీర్ఘకాలిక ప్రజాయుద్ధ క్రమంలో ఎదురయ్యే కష్టనష్టాలను సహించే లక్ష్యసాధనకు దృఢ సంకల్పంతో పోరాడే చైతన్యాన్ని పెంపొందించుకోవాలనీ, విప్లవ క్రమంలో ఎదురయ్యే అగోచరమైన ప్రమాదాలను తప్పించగలిగే ముందుచూపును, సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలనీ, ప్రజలతో అత్యంత సన్నిహితంగా పెనవేసుకుపోవాలనీ, మిత్రులందరినీ సమీకరించి సమైక్యపరచడానికీ, ప్రధాన శత్రువును ఒంటరి చేసి శత్రువులను ఒక్కొక్కరిని ఓడించడానికి వ్యూహం-ఎత్తుగడల పట్ల శ్రద్ధ వహిస్తూ వీటిని సమర్థవంతంగా వినియోగించడంలో పట్టు సాధించాలనీ, ఆధునిక టెక్నలాజికల్ వార్‌ఫేర్ కనుగుణంగా ప్రజాయుద్ధ వ్యూహం-ఎత్తుగడల అధ్యయనం పట్ల శ్రద్ధ వహిస్తూ దీర్ఘకాలిక ప్రజాయుద్ధానికి సమర్థవంతంగా నాయకత్వం వహించాలనీ, నిరంతరం విమర్శ-ఆత్మవిమర్శలను కొనసాగిస్తూ పార్టీ ముందుకు వచ్చే అతివాద, మితవాద అవకాశవాద ధోరణులకు వ్యతిరేకంగానే గాకుండా సమాజంలో ముందుకు వచ్చే వివిధ రకాల బూర్జువా భావజాల ధోరణులకు వ్యతిరేకంగా పోరాడుతూ పార్టీని, ప్రజలను చైతన్యపరిచి సమైక్యపరచాలనీ, ప్రతి విషయంలోనూ రాజకీయాలను ఆధిపత్యంలో ఉంచుతూనే వర్గ పోరాటాన్ని కీలకమైన లింకుగా తీసుకోవాలనీ, స్వార్థానికీ, పెత్తందారీతనానికీ, ఆధిపత్య భావజాలానికీ, వ్యక్తివాదానికీ, పదవీ వ్యామోహానికీ గురి కావడానికీ, పేరు ప్రతిష్టలకు పాకులాడకుండా, రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ప్రజలకు నిజమైన, నిస్వార్థమైన, నమ్మకమైన సేవకులుగా తుది వరకూ పని చేస్తూ సమాజంలో కమ్యూనిస్టు సంస్కృతిని పెంపొందించాలనీ, పోరాట క్రమంలో మన పార్టీని, ప్రజాసైన్యాన్ని, ప్రజా రాజకీయాధికారాన్ని అజేయమైన శక్తిగా పెంపొందించే దూరదృష్టితో, దృఢ సంకల్పంతో పని చేస్తూ వేనవేల-లక్షలాది అమరుల ఆశయాన్ని పరిపూర్తి చేస్తారని ఆశిస్తున్నాను, ప్రగాఢంగా విశ్వశిస్తున్నాను. దీనినే భారత ప్రజలంతా, ప్రపంచ ప్రజలంతా మనందరి నుండీ మన పార్టీ నుండీ కోరుకుంటున్నారు. ఇదే మన పార్టీలోని అన్ని స్థాయిల కేడర్లకు, సభ్యులకు, శ్రేయోభిలాషులకు నేనందించే సందేశం! ప్ర

# అణుబాంబుల కోసమే యురేనియం త్రవ్వకాలు.

# నల్లమల యురేనియం త్రవ్వకాలకు వ్యతిరేకంగా పోరాడండి.

నల్లమల అడవి ప్రాంతంలో అమ్రాబాద్, పదర తదితర ప్రాంతాల్లోని ప్రజలను నిర్వాసితులను చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టనున్న యురేనియం త్రవ్వకాలను సి.పి.ఐ. మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. యురేనియం త్రవ్వకాల ప్రయత్నాలను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేస్తున్నాము.

ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల పరిధిలో 1.99లక్షల హెక్టార్లలో నల్లమల అడవులు విస్తరించి వున్నాయి. ఆ అడవిలో కోయజాతి, చెంచు తెగలకు చెందిన ఆదివాసి ప్రజలు దాదాపు 12 వేల మంది నివసిస్తున్నారు. అపారమైన వృక్ష సంపద, దేశంలోనే రెండవ అతిపెద్ద అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు వున్నది.

2008 నుంచి అణుశక్తి సంస్థ ఖనిజాన్వేషణ మొదలుపెట్టింది. ఈ అన్వేషణ 2014 వరకు కొనసాగింది. ఈ అన్వేషణ ఫలితంగా 2014లో నల్లమల అడవుల్లో యురేనియం నిల్వలు వున్నట్లు తేలింది.

మే 22న అటవీ సలహా మండలి సమావేశం జరిగింది. ఇందులో ఆమోదించిన అంశాల ప్రకారం అమ్రాబాద్ అభయారణ్యంలోని 3కిలోమీటర్ల విస్తీర్ణంలో యూరెనియం తవ్వకాలు జరుగుతాయి. 20వేల టన్నుల యూరెనియం అక్కడ వున్నట్టు ప్రాథమిక అంచనా. ఈ తవ్వకానికి 4000కి పైగా పైచిలుకు బోర్లు వేస్తారు. అణుశక్తి విభాగం ప్రతిపాదనలో లోపాలున్నట్లు చెబుతూనే మరోపక్క దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అనుమతలివ్వడం జరిగిందని కేంద్ర అటవీ సలహా మండలి చెబుతుంది. దీనిని బట్టి చూస్తే సామ్రాజ్యవాద ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అనుమతులిచ్చిందనేది వాస్తవం.

విద్యుత్ అవసరాల పేరుతో అణుథర్మల్ విద్యుత్ ఉత్పత్తి అనివార్యమని కేంద్ర ప్రభుత్వం ప్రజలను పక్కదోవ పట్టించేలా ప్రయత్నిస్తుంది. దేశంలో తయారవుతున్న విద్యుత్‌ను సరిగ్గా ఉప్పయోగించుకోలేని పాలకులు, మానవాళిని వినాశనం చేయగలిగే



దీనితో అణుశక్తి విభాగం ఉడిమిల్ల, నారాయణపూర్, అమ్రాబాద్ ప్రాంతాల్లో డ్రిల్లింగ్ అనుమతుల కోసం ప్రతిపాదన పంపింది. నాగార్జున సాగర్ ప్రాంతంలోని గిడ్డల్ అటవీ రక్షిత ప్రాంతాల్లో 7 చదరపు కిలోమీటర్ల పరిధిలోని 2 బ్లాకులలోనూ, అమ్రాబాద్ టైగర్ రిజర్వులోని 76 చదరపు కిలోమీటర్ల పరిధిలోని 2 బ్లాకుల్లో యురేనియం అన్వేషణ, సర్వేకు అనుమతులు కోరింది. అంటే యురేనియం త్రవ్వకాలకు మూడేళ్ళ క్రితమే బీజం పడింది. పర్యావరణ శాస్త్రవేత్తలు, ఆదివాసి, ప్రజాసంఘాల నిరసనలకు భయపడిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుట్టు చప్పుడు కాకుండా యూరెనియం నిక్షేపాలపై రహస్య సర్వేలు నిర్వహించాయి. శాసనసభ ఎన్నికలకు ఏడాదిన్నర ముందే ఇది వివాదస్పదం కావడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తవ్వకాలకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

అత్యంత ప్రమాదకరమైన యురేనియం ఖనిజంను వేలికితీయడం దుర్మార్గమైన చర్య. యురేనియం విద్యుత్ ఉత్పత్తి చేయడం ఎంతటి ప్రమాదకరమో జార్ఖండ్ రాష్ట్రంలో జాదుగూడ, తమిళనాడులోని కూడం కులంలో చూడవచ్చు. 1986 రష్యాలో చెర్నబిల్ ప్రమాదం నుండి మొదలుకొని 2011 జపాన్‌లో పుకుషిమా ప్రమాదం వరకు ఈ తవ్వకాలు ఎంత మారణహోమాన్ని సృష్టించాయో ప్రపంచం ముందు కనిపిస్తున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో హిరోషిమాపై ప్రయోగించబడిన అణ్వాయుధం వల్ల లక్షలాది మంది ప్రజలు విగతజీవులైనారు. అణ్వాయుధా బలాన్ని బట్టి మిలటరీ శక్తిని గొప్పగా భావించే సామ్రాజ్యవాద దళారీ పాలకులు యురేనియంను అణుబాంబుల తయారికీ ఉపయోగించి మానవాళి విధ్వంసానికి పూనుకుంటున్నారు. నల్లమల ప్రజలను బలవంతంగా అడవి నుండి

తరలించే ప్రయత్నాలను చేస్తుంది. ప్రత్యామ్నాయ ఇందన వనరులు వదిలి అణువిద్యుత్ విధానం చేపట్టడమే కుట్ర. నల్లమల ప్రాంతం జీవ వైవిద్యానికి ప్రసిద్ధి చెందింది. ఆదివాసీ రాజ్యాంగ లక్ష్యాలను ఉ ల్లంగిస్తూ నల్లమలను అణుక్షేత్రంగా మార్చివేయడాన్ని ప్రజలు ప్రతిఘటిస్తున్నారు. కృష్ణా జలాలను అణు ప్రమాదానికి గురిచేసే దుర్మార్గాన్ని నల్లమల పరిసర ప్రాంతమైన ఆంధ్రా, తెలంగాణ ప్రజలు మాత్రమే కాదు యావత్ దేశ ప్రజలు కూడా ఖండించాలని కోరుతున్నాము.

యూరేనియం తవ్వకాలు మొదలుపెడితే ఇక్కడ వున్న ఆదివాసి ప్రజలు 11వేల మంది నిర్వాసితులౌతారు. అడవుల్లో జీవిస్తున్న జంతువుల మనుగడ దెబ్బతింటుంది. అడవిని నరకటం వలన పర్యావరణం మొత్తం దెబ్బతింటుంది. అంతేకాకుండా నల్లమలలో నాగార్జునసాగర్, కృష్ణా, శ్రీశైలం జలాలు ప్రవహిస్తాయి. యూరెనియంను శుద్ధి చేసిన తర్వాత కలుషితమైన నీరు ఈ జలాశయాలలోకి కలుస్తుంది. ఆ కాలుష్యమైన నీటి వలన ప్రజలు అనారోగ్యాల పాలవుతారు. యూరేనియం వివిధ ఖనిజాల సమ్మేళనం. దానిని శుద్ధి చేస్తున్న క్రమంలో ఏ మాత్రం పొరపాటు జరిగినా అక్కడ వున్న జంతుజాలం, ఆదివాసి ప్రజలకు ప్రమాదం జరుగుతుంది. అంతేకాకుండా భూమి తన సారాన్ని కోల్పోయి భూకంపాలు సంభవించే అవకాశం కూడా వుంది.

కేంద్ర అటవీ సలహా మండలి చెప్పినట్టు ఏ విధమైన దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అనుమతినిచ్చారు? నల్లమలలో యూరేనియం తవ్వకాలకు అనుమతులివ్వడం ద్వారా అధికారులకు, అణుశక్తి సంస్థలకు, రాజకీయ నాయకులకు ప్రయోజనం చేకూరుతుందే తప్పా దేశంలోని ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదు.

2008 నుండి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు యురేనియం తవ్వకాల కోసం నల్లమల ప్రాంతాల్లో సర్వే చేస్తునే ఉన్నాయి. 2008 నుండి ఇప్పటి వరకు 11 సంవత్సరాలు పూర్తి అవుతుంది. కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు ఒక దళారీ పాత్ర పోషిస్తూ అడ్డంగా ఉండి తీవ్రంగా ప్రతిఘటిస్తున్న ఆదివాసులను అభివృద్ధి నాటకంతో అడవి నుండి వెళ్లగొట్టాలని ప్రయత్నిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కుట్రపూరితంగా సామ్రాజ్యవాద కంపెనీలైన డిబీర్ సంస్థలకు అడవిలోని వజ్రాలు, సున్నపురాయి, యురేనియంలను అప్పగించడానికి గత 12 సంవత్సరాల క్రితమే ఎంఓయు చేసుకున్నాయి. యురేనియం వెలికి తీసేందుకు అభయారణ్యాలు అంటే ( పులుల సంరక్షణ) పేరుతో అక్కడ వున్న ప్రజలను భయపెట్టే ప్రయత్నం చేసింది కాని అసలు కుట్ర బయట పడింది. యురేనియాన్ని తవ్వి విదేశీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడమే పాలకుల లక్ష్యం.

## యురేనియం తవ్వితే పొంచి ఉన్న ముప్పు

యురేనియం తవ్వకాల వల్ల జరిగే ప్రయోజనం ఒక వెంట్రుక వాసైనా లేకపోగా నష్టం మాత్రం సముద్రమంత వుంది. యురేనియం తవ్వకాలను ఆపివేయాలని ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు చెప్తున్నాయి. యురేనియం అణుబాంబుల తయారిలో వాడటం జరుగుతుంది. దాని వ్యర్థపదార్థాల మూడు రకాలైన ఆవరణ వ్యవస్థలు విధ్వంసమవుతాయి. (1) లితోస్పియర్ (భూవరణం) (2) హైడ్రోస్పియర్ (జలావరణం) (3) అట్మోస్పియర్ (వాతావరణం) ఈ తవ్వకాల వలన 105 సెల్సియస్ నుంచి 305 సెల్సియస్ వరకు ఉష్ణోగ్రత పెరిగి దాదాపు 70 రకాల వన్య ప్రాణులు నశిస్తాయి. దాని వర్థపదార్థాల వల్ల వాగులలో, నదులలో నీరు కలుషితమయి జలరాశులు నశించిపోతాయి. ఆ నీరు త్రాగడం మూలంగా శ్వాసకోశ, జీర్ణాశయ, చర్మ వ్యాదులు వస్తాయి. పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు వివిధ రకాల రోగాల బారిన పడతారు. నాగర్ కర్నూలు వనపర్తి, గద్వాల, మహబుబ్‌నగర్, నల్లగొండతో పాటు ఎపిలోని గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాలలో సారవంతమైన భూములు బీటలువారి పంటలు నాశనమవుతాయి. యురేనియం తవ్వకాల వల్ల పర్యావరణం దెబ్బతింటున్నది, వృక్ష సంపద నాశనమవుతున్నది, వన్యప్రాణులు (జీవరాశులు) నశించిపోతాయి. భూ గర్భ జలాలు అడుగంటి, సారవంతమైన భూములు బీటలు వారి ఎడారిలా మారుతుంది, ప్రజల జీవితాలు అలకల్లోలం అవుతాయి, పరిసర గ్రామాలలో మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. ఇంతటి దుష్పరిణామాలు వాటిల్లుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైన లేదు. ప్రభుత్వం దుర్మార్గంగా సామ్రాజ్యవాదుల కోరిక మేరకు నల్లమలలో యురేనియం తవ్వకాలకు పూనుకుంటుంది.

## అణు బాంబుల విస్పోటన దుష్పలితాలు

యురేనియం 18వ శతాబ్దంలో కనుగొన్నారు. యురేనియం అణుబాంబులకు ముడి పదార్థం. ఇందులో కొన్ని రసాయనాలు కలిపి అణుబాంబులు తయారు చేస్తారు. 1945లో హిరోషియా, నాగసాకీల మీద అణుబాంబులు ప్రయోగించింది. ఇది వినియోగించిన ప్రతి చోట గడ్డి పోస కూడా మొలవడం లేదు. దీన్ని దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా నిషేదించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు చేస్తే తాత్కాలికంగా నిలిపివేశారు. ఇప్పటికి తీవ్రమైన ప్రతిఘటనలున్నా యురేనియాన్ని ఎగుమతి చేస్తూనే ఉన్నారు. రానున్న కాలంలో యురేనియాన్ని యుద్ధాలలో వినియోగించవచ్చనే దురాలోచనతో రష్యా, సైబిరియాలో కొన్ని వేల కోట్ల డాలర్లు ఇచ్చి డంప్ చేయిస్తున్నది.

నల్లమల ప్రాంతంలో జరిగిన ప్రజాపోరాటాల ఫలితంగా అడవిని ప్రజలు రక్షిస్తున్నారు. అడవి సంపద, ఖనిజ సంపద, ప్రజలు రక్షించడ్డారు. నల్లమల విప్లవోద్యమాన్ని నెత్తుటేరుల్లో పారించిన పాలక వర్గాలు ఇదే అదునుగా ఖనిజల కోసం అడవి బిడ్డలని వినాశనం చేస్తున్నారు. భారత అణుదార్మిక సంస్థ, భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం అణుబాంబుల కోసం అడవిని ఆక్రమించే కుట్రలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేయాలని నల్లమల ప్రజలకు పిలుపునిస్తున్నాము. ప్రపంచవ్యాప్తంగా అణుదార్మిక ఉత్పత్తులపై వ్యతిరేక ఉద్యమాలు నడుస్తుండగా భారత ప్రభుత్వం దూర్మార్గపు విధానాన్ని చేపట్టింది. 2003లో నాగర్జునసాగర్ ప్రాంతంలో యురేనియం త్రవ్వకాలకు వ్యతిరేకంగా ప్రజలు రాజీలేని పోరాటం సాగించి విజయం సాధించారు. అదే స్పూర్తితోని యురేనియం కార్పోరేషన్ ఆఫ్ ఇండియాను నల్లమల నుండి తరిమికొట్టాలని మావోయిస్టు పార్టీ పిలుపునిస్తుంది. యురేనియం త్రవ్వకాలకు వ్యతిరేకంగా నల్లమల ప్రజలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మావోయిస్టు పార్టీ మద్దతు ప్రకటిస్తుంది. పర్యావరణ వేత్తలు, ప్రజా సంఘాలు, తెలంగాణ ప్రజలు నల్లమల ప్రజలకు అండగా నిలబడాలని పిలుపునిస్తున్నాము.

# కామ్రేడ్ నీలిగొండ ప్రమీల (మీన, జిలాని, శారద) స్థూపం




గత సంవత్సరం ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో అమరత్వం చెందిన డివిజన్ కమిటీ సభ్యురాలు కామ్రేడ్ నీలిగొండ ప్రమీల (జిలాని బేగం, మీనా, శారదా) సొంత గ్రామం తెలంగాణలోని జనగామ జిల్లా బచన్న పేట మండలం పోచన్న పేట గ్రామంలో నిరుపేద దళిత కుటుంబంలో జన్మించింది. కామ్రేడ్ జిలాని బేగం అమరత్వం చెంది నేటికి సంవత్సరం (12-10-2019) అవుతుంది. కామ్రేడ్ జిలాని బేగం మొదటి వర్ధంతి సందర్భంగా పోచన్న పేట గ్రామంలో అమరుల బంధుమిత్రుల కమిటీ నేతృత్వంలో స్థూపాన్ని కట్టినారు. కామ్రేడ్ జిలాని బేగం తల్లి రాములమ్మ స్థూపాన్ని అవిష్కరించగా అమర వీరుల బంధుమిత్రులందరు, గ్రామస్తులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు వినమ్రంగా నివాళ్ళు అర్పించారు.

## భద్రాద్రి కొత్తగూడెం - తూర్పుగోదావరి డివిజన్‌లో పోరాటాలు - ప్రచారం

### చర్ల శబరి ఏరియాలో 15వ పార్టీ వారోత్సవాలను జరుపుకున్న ప్రజలు

చర్ల ఏరియాలో పూజారి కాంకేర్ ఆర్పీసి పరిధిలోని 13 గ్రామాలలోని 470 మంది ప్రజలు వార్షికోత్సవ సభకు హాజరైనారు. మిలీషియా రక్షణలో 6 గంటల పాటు సభ కొనసాగింది. ఆర్‌పీసీ అధ్యక్షుడు జెండాను కామ్రేడ్ లక్మాల్ ఆవిష్కరించగా కా. అరుణ కమాండర్ పార్టీ పుట్టిన దినాన్ని పురస్కరించుకొని ప్రజలకు పార్టీ ఆవిర్భావం గురించి ఎలా ఎదుగుతూ వచ్చిందో తెలియజేస్తూ ఈరోజు నాయకులు ప్రజలనుద్దేశించిపార్టీ 15వ ఆవిర్భావ వారోత్సవాల గురించి మాట్లాడినారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మన పార్టీని నిర్మూలించే లక్ష్యంతో దాడులు కొనసాగిస్తున్నాయని దాన్ని మనందరం ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. యువతి, యువకులు సంఘాలలో పీఎల్‌జీఏలో భర్తి కావాలని, మన పార్టీని బలోపేతం చేయాలనీ. అప్పుడే మనకు నిజమైన విముక్తి లభిస్తుందని ప్రజలకు పిలుపునిచ్చారు. జేఎన్‌ఎమ్ బృందం ఆటపాటలతో ప్రజలను ఉత్సాహపరిచింది. ప్రజలు పార్టీని బలోపేతం చేయాలని, సమాధాన్ దాడికి వ్యతిరేకంగా పోరాడుదాం అంటూ ప్రజలు నినాదాలు చేస్తూ సభను ముగించారు.

శబరి ఏరియాలో 10 గ్రామాల నుండి 270 మంది



శత్రువు కొనసాగిస్తున్న సమాధాన్ దాడిని ప్రతిఘటిస్తూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చింది.

జేఎన్‌ఎమ్ నాయకుడు, ఆదివాసీ రైతుకూలి సంఘం నాయకులు తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ఆదివాసుల భూములను హరితహారం పేరుతో ఆక్రమించుకొంటుందని దానికి వ్యతిరేకంగా మన మంత ఐక్యతతో పోరాడాలని పిలుపునిచ్చారు. జేఎన్‌ఎమ్ బృందం ఆటపాటలతో, ప్రజల నినాదాలతో సభను ముగించడం జరిగింది.

చెన్నాపురం ఏరియాలో 20 గ్రామాల నుండి 600 మంది మహిళలు, పురుషులు హాజరైనారు. చర్ల కమాండర్ కామ్రేడ్ రజిత ఏరియా బాధ్యులు, రైతుకూలి సంఘం నాయకులు, జేఎన్‌ఎమ్ ప్రజలతో గొల్లగుప్ప ఏరియాలో పార్టీ 15వ ఆవిర్భావ సభను ఏరియా కమాండర్ కామ్రేడ్ తులసి నాయకత్వాన కొనసాగింది. అల్లివాగు పంచాయతీలో 5 గ్రామాల ప్రజలు 200 మందితో సభను నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్‌లో ప్రజల సమస్యలను చర్చించడం జరిగింది. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా పార్టీ వెంట వుంటామని ప్రజలు శపథం చేశారు.

చర్ల శబరి ఏరియాలో పోస్టర్ల ద్వారా ప్రచారం పార్టీ 15వ వార్షికోత్సవాల ప్రాముఖ్యతను పేర్కొంటూ చర్ల ఏరియాలో కరపత్రాలు, పోస్టర్స్ ద్వారా రాజకీయ ప్రచారం దుమ్ముగూడెం సైడు 6 గ్రామాలలో మేయిన్ రోడ్డు వెంట పోస్టర్లు సత్యనారాయణపురం, ముసిలేరు,

చర్లలో పోస్టర్లు వేశారు. శబరి ఏరియాలో చింతూరు, భద్రాచలం ఇంకా తదితర గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. గ్రామాలలో పార్టీ 15వ వార్షికోత్సవాల మీటింగ్స్ జరిగాయి.

## చర్ల-శబరి ఏరియాల్లో చైనా 70వ వార్షికోత్సవాలు నిర్వహించిన పీఎల్‌జీఏ, ప్రజలు

చర్ల శబరి ఏరియాలో చైనా విప్లవం 70 సంవత్సరాలు నిండిన సందర్భంగా చర్ల, దుమ్ముగూడెం ఏరియాలో పోస్టర్ల ద్వారా అక్టోబర్ విప్లవాన్ని ఎత్తి పడుతూ ప్రచారం చేయడం జరిగింది. చెన్నాపురం ఏరియాలో 15 గ్రామాలలోని 400 మంది ప్రజల సమక్షాన అక్టోబర్ విప్లవాన్ని ఎత్తిపడుతూ చైనా విప్లవ మార్గమే మన మార్గమంటూ చైనా విప్లవం కొనసాగిన తీరు తెన్నులను ప్రజలకు చెప్పారు. పూజారి కాంకేర్ పరిదిలోని 8 గ్రామాలలో 270 మంది ప్రజలతో మీటింగ్ కొనసాగింది. ఈ సందర్భంగా వక్తలు కామ్రేడ్ మావో చూటేల గురించి చెప్పారు. చైనా ప్రజల మహోన్నత త్యాగాల గురించి, చైనా లాంగ్‌మార్చ్, సాంస్కృతిక విప్లవం గురించి చెప్పారు. ఈ సందర్భంగా చైనా మార్గమే మన మార్గమంటూ రెండు సభలలో ప్రజలు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు.

## టీఆర్ఎస్ నేత నల్లూరి శ్రీనివాసరావు భూస్వామి, ఇన్‌ఫార్మర్ హతం.

నల్లూరి శ్రీనివాసరావు గ్రామం బెస్త కొత్తూరు. చర్ల మండలం. టీఆర్ఎస్ పార్టీ నేతగా చలామణి అవుతూ ఆదివాసులకు అప్పులు ఇస్తూ ఆదివాసీ భూములను ఖబ్జా చేయడం మొదలు పెట్టాడు. ఇలా ఆదివాసుల నుండి 150 ఎకరాల వరకు భూములు ఆక్రమించుకున్నాడు. అప్పులు తీసుకున్న ప్రజలు ఇతని భూముల్లోనే పని చేస్తూ పండిన పంటను అప్పుల క్రిందనే తీసుకునేవాడు. ఆదివాసులు తిరగబడితే మావోయిస్టుల పేరుతో అరెస్టులు చేయించేవాడు. ఇలా శ్రీనివాసరావు ఆగడాలకు అంతు లేకుండా పోయింది. ఏపార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీలోకి చేరి తన ఆధిపత్యాన్ని కొనసాగించేవాడు. సీఐ,ఎస్ఐలు శ్రీనివాస్ కంట్రోల్లో ఉండేవారు. శ్రీనివాస్ భూస్వామి కావడంతో పై రాజకీయ నాయకుల అండా, పోలీస్ అధికారుల అండా వుండేది. కాబట్టి తన చుట్టూవున్న గ్రామాలపై పోలీసులతో దాడులు చేయించి ప్రజలను తన కంట్రోల్లో పెట్టుకొంటూ మానసికంగా తీవ్రంగా ఇబ్బంది పెట్టాడు. ఇలా శ్రీనివాసరావు భూస్వామిగా, ఇన్‌ఫార్మర్‌గా, పెత్తందారుగా కొనసాగుతూ ప్రజా శత్రువుగా మారడంతోనే ప్రజలు, మిలిషియా, (జూలై 2019) పీఎల్‌జీఏ నల్లూరి శ్రీనివాసరావును ప్రజా కోర్టులో చర్చించి ఖతం చేయడం జర్గింది. ఈ సందర్భంగా ఇన్‌ఫార్మర్లకు, అధికార పార్టీ టీఆర్ఎస్ నేతలకు ఈ పద్ధతులలో ఉంటే శిక్షలు తప్పవని హెచ్చరికలు చేయడం జర్గింది.

## జేఎమ్‌డబ్ల్యూపీలో పోరాటాలు, ప్రచారం

పార్టీ 15వ వార్షికోత్సవాల సందర్భంగా వాజేడు, వెంకటాపురం, మహదేవ్‌పూర్, ఏటూర్ నాగారం మండలాల్లో పోస్టర్లు వేసి ప్రచారం చేయడం జర్గింది.

చైనా 70 వార్షికోత్సవాలను కొనసాగించాలని వాజేడ్, వెంకటాపురం ఏరియాలో పోస్టర్ల ద్వారా ప్రచారం చేశారు.

డీఎస్‌సీ టీచర్ పోస్టుల విషయంలో అవకతవకలు కొనసాగుతుండడంతో జేఎమ్‌డబ్ల్యూపీ కార్యదర్శి పేరుతో డీఎస్‌సీ టీచర్ పోస్టుల నియామకాలను సరిగ్గా కొనసాగించాలని స్టేట్‌మెంట్ ద్వారా ప్రచారం చేయడం జర్గింది.

ఏటూర్ నాగారం ఐటిడిఏలో పీఓ, ఇతర ఆధికారులు కొనసాగిస్తున్న అవినీతి విధానాలను ఎండగడుతూ పత్రిక ప్రకటనల ద్వారా ప్రచారం చేయడం జర్గింది. అటవీ హక్కుల పత్రాలను ఐటిడీఏ పీఓ ఆదివాసులకు ఇవ్వకుండా ఆపివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పత్రికా ప్రకటనల ద్వారా ప్రచారం చేయడం జర్గింది.

జయ శంకర్ భూపాల్‌పల్లి జిల్లా

పలిమెల మండలంలోని పలు గ్రామాల్లో మహాముత్తారం మండలంలోని లోతట్టు అటవీ ప్రాంతాలైనా సింగంపల్లి, కనుకునూర్ గ్రామాల్లో కరపత్రాలు, పోస్టర్స్ పడ్డాయి. ఈ పోస్టర్లు ఆ ప్రాంతంలో పడడంతోటి కాటారం, మహాముత్తారం, పలిమెల, మహదేవ్‌పూర్ ప్రాంతాలకు పోలీసులు కూంబింగ్ ప్రారంభించారు. గోదావరి, ఇంద్రావతి, ప్రాణహిత నది వెంబడి పోలీసులు అప్రమత్తమయ్యారు. మేడిగడ్డ, కాలేశ్వరం ప్రాజెక్టుల వద్ద హై అలర్ట్ ప్రకటించారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర బార్డర్‌లో పోలీసులు సమన్వయంతోటి కూంబింగ్ ప్రారంభించారు. రోడ్ల వెంబడి వాహనాలను చెకింగ్ కొనసాగించారు.

పోడు భూముల రక్షణకై సంఘాల నాయకత్వాన లింగాల, దుబ్బగూడెం, మామిడి గూడెం, కొడిశల, కర్నెగండి, గంగారం, మడగూడెం, ముత్తారికట్ట తదితర గ్రామాలలో ఆదివాసీలు ఫారెస్టు పోలీసు వాళ్ళకు వ్యతిరేకంగా పోరాడుతూ పోడు భూములను సాగుచేసుకొంటూ పంట చేళ్ళను వేసుకొన్నారు. దళాలు ఏరియాలో తిర్గుతూ ప్రజలకు అండగా ఉండడంతో ఆదివాసీలపై ఫారెస్టు వాళ్ళ దాడులు తగ్గాయి.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో హరితహారం పేరుతో ఆదివాసీలపై ప్రభుత్వ దౌర్జన్యం ప్రజల పోరాటం.

గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం హరితహారం పేరుతో ఆదివాసీలు సాగు చేసుకుంటున్న అటవీ భూములను గుంజుకొంటుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈ దాడులు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. ప్రజలు తమ భూములు కాపాడుకోవడానికి ఫారెస్ట్, పోలీసు అధికారులతో ఘర్షణ పడుతున్నారు. కొన్ని చోట్ల ప్రతిఘటించి తమ భూములు కాపాడుకుంటున్నారు. మరికొన్ని చోట్ల ప్రభుత్వం బలప్రయోగం ద్వారా గుంజుకుంటుంది. అటవీ హక్కుల చట్టం 2006ను పాతరేస్తుంది. తల మడుగు మండలంలో పల్లి (బి) గ్రామశివారుకు ఆనుకుని 100 ఎకరాలకు పైగా ఫారెస్టు భూమిని గ్రామానికి చెందిన ఆదివాసీలు 2005కు ముందు నుండే సాగు చేసుకుంటున్నారు. అక్కడనే ఊరు కట్టుకుని నివాసం వుంటున్నారు. ప్రతి సంవత్సరం ఫారెస్టు అధికారులతో ఘర్షణ పడుతూనే పంటలు వేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. సాగు చేసుకుంటున్న వారి భూములలో ప్రభుత్వం హరితహారం పేరుతో మొక్కలు నాటడం కోసం ఫారెస్టు అధికారులు ట్రాక్టర్లతో వచ్చి చేతికొచ్చిన పంటలను ధ్వంసం చేస్తుంటే ఆదివాసి ప్రజలు ముఖ్యంగా మహిళలు తీవ్రంగా ప్రతిఘటించి

ఫారెస్టుఅధికారులను తరిమి కొట్టారు.

కాగజ్‌నగర్ మండలంలోని వంజరి గ్రామ పంచాయతిలో కొలాంగోంది గ్రామం వుంది. ఇది చాలా పాత గ్రామం దాదాపు 200 సంవత్సరాల చరిత్ర వుంది. అప్పటి నుండి కనీసం త్రాగునీటి కోసం బోరుబావి కూడా ప్రభుత్వం వేయలేదు. రోడ్డు కరెంటు సంగతి దేవుడెరుగు. వీరు సాగు చేసుకుంటున్న భూములకు చుట్టూ రెవెన్యు భూములున్నాయి. ఈ భూముల మధ్యలో వీరి గూడెం 12 కుటుంబాలతో వుంది. దాదాపు 70 ఎకరాల వరకు వీరు ఊరి చుట్టుసాగు చేసుకుంటున్నారు. ఇందులో కొంత రెవెన్యు భూమి వుంది. పట్టాలు కూడా ఇచ్చారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం వీరికి ఎప్పుడో పట్టాలు రావాలి. కాని సర్వే చేయలేదు. 2016 జులైలో ఫారెస్టు అధికారులు పెద్ద సంఖ్యలో వచ్చి ఊరిలో వున్న మగవాళ్ళందరినీ కొట్టారు. కొందరిని ఎడ్లబండ్లకు కట్టేసికొట్టారు. మహిళలను బెదిరించారు. అందరు ఊరు విడిచి బయటికి పారిపోయారు. మరుసటి రోజు గ్రామంలోని ఆదివాసులు మహిళలు, పురుషులు, పిల్లలు కలిసి 200 మందితో కాగజ్‌నగర్ పట్టణంలో ధర్నా నిర్వహించారు. దీనితో తాత్కాలికంగా హరితహారం ప్రోగ్రాంను అపుకున్నారు. ఆదివాసీ సంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు పలికాయి. తిరిగి కొలాంగూడెం వెళ్ళారు. ఫారెస్టు వారు కూడా తాత్కాలికంగా ఆగారు. సార్సాల గ్రామంలో అనిత ఆధ్వర్యంలో 40 మంది సిబ్బంది నాలుగైదు వాహనాలు తీసుకొని ఉదయం 8గం॥లకు గ్రామంపై పడ్డారు. దొరికిన వారిని దొరికినట్టు వ్యాన్‌లలో ఎక్కించారు. వారి సరుకుల డబ్బాలను బట్టలు,మిగతా సామాన్‌లు పడేశారు. పశువులను విడిచి పెట్టారు. గుడెశలను కూల్చివేశారు. కాగజ్‌నగర్‌లోని వెలిగి ఫారెస్టు డిపోకు వారిని తరలించారు. ఈ దౌర్జన్యాన్ని అన్ని పార్టీలు, ప్రజా ఆదివాసీ సంఘాలు ఖండించాయి. సంఘం స్థానిక నాయకత్వం ఆదివాసీల వెన్నంటి వుంది. సిఎల్‌సి హైకోర్టులో హెబియస్ పిటిషన్ వేసింది. అయినా ఇప్పటి వరకు కొలాంలకు ఎలాంటి న్యాయం జరగలేదు. వారికి న్యాయం చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నాం. ఈ మండలంలోనే 35 ఎకరాల ప్రభుత్వ భూమి వుంది. చాలా సారవంతమైన భూమి రోడ్డు పక్కనేవుంది. తలా మూడెకరాలతో పాటు గూడెం కూడా వేసుకోవచ్చు. సంఘం నాయకత్వం పోరాడి భూమి సాధించామన్నారు.

తిర్యాణి మండలం మంగీ గ్రామ పంచాయతిలో ఎర్రబండ అనే చిన్న గూడెం వుంది. 20 ఇండ్లుంటాయి. వీరు 2005 నుండి వుంటున్నారు. కాని గతేడాది ఫారెస్టు వాళ్ళు ఈ ఊరికెళ్లి ఇందులో రెవెన్యు భూమి పోను మిగతా భూమి ఫారెస్టుదని ఊరు కూడా ఫారెస్టులో వుంది. కాబట్టి గ్రామాన్ని ఖాళీ చేయాలని బెదిరించారు. గ్రామస్థులందరిని తీసుకొని అటవీశాఖ మంత్రిని కలిశాము. అప్పటి నుండి వేదింపులు ఆగాయి. ఇదే మండలంలోని ఘడెలపల్లి గ్రామ సమీపంలో 30 ఎకరాల రెవెన్యు భూమిని ప్రజలు సాగు చేసుకుంటున్నారు. ఫారెస్టు వారు ప్రజలను కొట్టి భయపెట్టారు. ప్రజలు ఆశలు వదులుకున్నారు. సంఘం మద్దతుతో తిరిగి సాగు చేయడం ప్రారంభించారు.

కాగజ్ నగర్ మండలంలో కొత్త సార్సాలలో మన్యవార్‌లు (ఆదిమతెగ) రెవెన్యు భూములతో పాటు కొంత అటవీ భూమిని కూడా సాగు చేసుకుంటున్నారు. వీరి రెవెన్యు భూములకు పట్టాలు కూడా వున్నాయి. రోడ్డుకు పక్కన వుండటంతో కొందరు ఆదివాసేతరులు కూడా కొత్తగా ఫారెస్టు భూములను సాగులోకి తెచ్చారు. అధివాసేతరులు చట్టంకు విరుద్ధంగా సాగు చేసుకుంటున్నప్పుడు ప్రభుత్వం మౌనంగా వుంది. నేడు ఆదివాసీల చేతిలో కాకుండా ఆక్రమదారుల చేతుల్లోనే అటవీ భూములున్నాయని దుష్ప్రచారం చేస్తుంది. నిజానికి ఆదివాసీల భూములు తీసుకోకుండా ఆదివాసేతర ఆక్రమణదారులనే తొలగించవచ్చు. కాని ప్రభుత్వం ఈ పేరుతో ఆదివాసీల భూములను కూడా గుంజుకుంటుంది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫారెస్టు అధికారి అనిత ప్రజల పట్టా భూములతో పాటు చట్టానికి లోబడివారు సాగుచేసుకుంటున్న ఫారెస్టు భూములను కూడా స్వాధీనం చేసుకోవడానికి వచ్చింది. కృష్ణ ఆయన అనుచరులతో పాటు ప్రజలు కూడా ఈ దాడిలో పాల్గొన్నారు. సంఘటన జరిగిన తరువాత వందలాది పోలీసులు ఫారెస్టు సిబ్బందితో ఇక్కడ మొక్కలు నాటారు. ప్రజలు వాటిని పీకివేసి ప్రజల భాగస్వామ్యం లేకుండా మొక్కలు, చెట్లు నాటలేరని ప్రభుత్వ అధికారులను ప్రతిఘటించారు.

జైపూర్ మండలం ముదిగుంట గ్రామంలో 200 ఎకరాల రెవెన్యు భూమి వుంది. ఇది ఫారెస్ట్ భూమని ఫారెస్ట్ వారి వాధన ప్రజల అనుభవంలో అదివరకు అక్కడ గ్రామం వుండేది. కాబట్టి ఇది మా భూమే అని ఆ గ్రామంలోని భూమిలేని పేదలు సంఘం నాయకత్వంలో దీనిని సాగు చేసుకుంటున్నారు. ఫారెస్టు వారు అడ్డుపడ్డారు. ప్రజలు ప్రతిఘటించారు. అటవీశాఖ మంత్రి జోగు రామన్న ఈ సమస్య విచారణ జరిపిస్తానని హామీ ఇవ్వడంతో ప్రజలు శాంతించారు.

ఉట్నూర్ మండలం బీర్‌సాయిపేట గ్రామపంచాయతీలో దర్మాజిపేటలో 40 ఇండ్లతో కూడిన కొలాంగూడెం వుంది. ఈ గూడెంలో దాదాపు 200 ఎకరాల ఫారెస్టు భూమిని వారు 1990 కి ముందే సాగు చేసుకుంటున్నారు. 1990లో ఫారెస్టు వారు ఆ ఊరిని తగలబెట్టారు. ప్రజలను ఐ.టి.డి.ఏ. ఆఫీసుకు తరలించారు. అప్పుడు ఒక స్వచ్ఛంద సంస్థ హైకోర్టులో పిటిషన్ వేయడంతో తిరిగి వారికాభూముల్లో కొనసాగడాన్ని అనుమతి లభించింది. ఇలాంటి గ్రామాలను కూడా అటవీ హక్కుల చట్టం-2006 క్రింద సర్వే చేయలేదు. ఈ ఏడాది వేసవిలో వీరు ఖాళీ చేయాలని ఫారెస్టు వారు నోటీసులు పంపారు. దీంతో ఆదివాసీలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

జైనత్ మండలం సాత్‌నాల నుండి ఇంద్రవెల్లి మండలం.......వరకు వేసిన రోడ్డు మార్గంలో సుందర్‌గిరి నుండి గట్టెపల్లి వరకు రోడ్డుకు

అవతల వైపువున్న భూములన్నింటికి ఫారెస్టు వారు భారీ ట్రెంచ్‌కొడుతున్నారు. ఈ ట్రెంచ్ అంతిమంగా తమ భూములు గుంజుకోవడానికేనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చివరికి విసిగి పోయిన ప్రజలు సంఘం నాయకత్వంలో వందలాది ఆదివాసులు కదిలి పనులను అడ్డుకున్నారు. దీంతో భయపడిన అధికారులు పనులను నిలిపివేశారు.

పోడు భూముల పట్టాల కోసం సంఘాల మద్దతుతో, ప్రజలే స్వంతంగా కొన్ని చోట్ల పోరాడుతున్నారు. ప్రతిఘటన, నిరసన, న్యాయం పోరాటాలు కొనసాగుతున్నవి. ఇవే కాకుండా పట్టాలు ఇవ్వాలనే పోరాటం ఈ ఏడాదిలో పెద్ద ఎత్తున ప్రజలు కదిలారు. ఆదిలాబాద్‌లో 1000 మంది, ఉట్నూర్‌లో 500 మంది ఆసిఫాబాద్‌లో 1500 మంది హాజరయ్యారు. ఈ ధర్నా, సంఘం నాయకత్వంలో జరిగాయి. అటవీ భూముల పరిరక్షణ, పట్టాలకోసం జరుగుతున్న పోరాటాలను ప్రభుత్వం దిగి వచ్చే విధంగా భారీ ఆందోళనగా చేపడుతున్నారు.

### సింగరేణి... ఓపెన్ కాస్టులకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలు

సింగరేణి యజమాణ్యం ఓపెన్‌కాస్టులతో గ్రామాలను మాయం చేసి బొందల గడ్డలుగా మార్చుదానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు, కార్మికులు కలిసి కట్టుగా వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తున్నారు. ఆకనపల్లి, లింగాపురం, పాతబెల్లంపల్లి, జెండా వెంకటాపూర్, శ్రావణపల్లి, ఆవడం, చిత్తాపూర్‌లలో వేలాది మంది ప్రజలు, కార్మికులు సింగరేణి అధికార్లను, సర్వే డిపార్ట్‌మెంట్‌ను అడ్డుకొని శిలా ఫలకాలను పగలగొట్టి ఓపన్‌కాస్టులు వేయకుండా అడ్డుకున్నారు. 5 ఇంక్లయిన్ బొగ్గుబావిని సింగరేణి యాజమాన్య ఓపెన్‌కాస్టుగా మార్చుదానికి చేసిన ప్రయత్నాన్ని వేలాది మంది కార్మికులు, కార్మిక కుటుంబాలు అడ్డుకోవడంతో సింగరేణి యాజమాన్యం తన ప్రయత్నాన్ని విరమించుకుంది.

### డిమాండ్‌లను సాధించుకున్న అంగన్‌వాడి కార్యకర్తలు

అంగన్‌వాడీ కార్యకర్తలతో వివిధ పేర్లతో చేయించే వెట్టిచాకిరిని రద్దు చేయాలని, జీవో 14ను రద్దు చేయాలి, రేషన్ డీలర్లు బియ్యం సప్లై చేయాలి, పెంచిన వేతనాలు చెల్లించాలి, అంగన్‌వాడీ కార్యకర్తల పనిభారాన్ని తగ్గించాలి, ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పెంచాలి, నాణ్యమైన పోషకాహారం సకాలంలో సరఫరా చేయాలి, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి, ఆసరా, కళ్యాణలక్ష్మి పథకాలు వర్తింపచేయాలి, అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు భర్తీ చేయాలి, సూపర్‌వైజర్ పరీక్ష వెంటనే నిర్వహించాలని ఈ విధమైన డిమాండ్లతో సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి డిమాండ్‌లను సాధించుకున్నారు.

### రభి పంటకు నీరందించాలని రైతుల రాస్తారోకో

రభీ పంటకు సాగునీరు వస్తుందనీ వరి పొలాలు సాగుచేశాము, కానీ వరిపొలాలకు సరిపడ నీరందడం లేదు. దీనితో పంటలు ఎండిపోయే పరిస్థితి వుంది అని ఆగ్రహించిన రైతులు ఉట్నూర్ రహదారిపై బైటాయించి ఎత్తిపోతల పథకం ద్వారా నీరందించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించి రహదారిని అడ్డుకున్నారు.

### ఎఫ్‌డిఓ కార్యాలయం ముట్టడి

తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలు, చేతివృత్తి దారులు, పశు పోషణ వ్యవసాయ కూలీలను, ఒక చేత ముద్ద, ఒక చేతదెబ్బ అన్నట్టు ఆదుకుంటామని చెపుతూనే మరోపక్క తొక్కేస్తున్నారు. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్నారు. ఒకపక్క హరితహారం అంటూ, మరోపక్క వ్యవసాయ పట్టాలు ఇస్తామంటూ కాలయాపన చేస్తూ రాష్ట్రంలో అటవీ ప్రాంతంలో నివసిస్తున్న వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. అడవిని నమ్ముకుని వడ్రంగులు పనిముట్లను తయారుచేసేవారు, బుట్టలు, తడకలు, చాటలు అల్లుకుని జీవనం గడిపె మేధరులు, చేతివృత్తుల వారిని నట్టేట ముంచారు.

సుప్రీంకోర్టు ఇటీవల అడవి నుండి ఆదివాసులను వెళ్ళగొట్టాలని తీర్పు చెప్పింది. అడవుల్లో విద్యుత్ కట్ చేయాలని ఆదేశించింది. దీనితో అక్కడ జీవించే వారి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ చిన్నచూపు చూస్తుంది. గొర్లు, బర్రెలు ఇస్తూ వాటిని అడవిలో మేపవద్దు అంటున్నారు. వాటిని ఎక్కడ మేపి కడుపు నింపుకోవాలి. బుట్టలు, తడకలు అల్లుకుని జీవనం గడిపేదెట్లా అంటూ మమ్మల్ని నట్టేట ముంచారు, గొర్లు, బర్లు మేపే వారికి నమ్మకం ద్రోహం చేశారు. ఆదివాసుల బేధఖలు చేసి మాన ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఆదివాసి, మేధరి, వండ్రంగి, పశుపోషకులపై దాడులు వెంటనే నిలిపివేయాలని, అడవి మీద ఆధారపడి జీవించే ఆదివాసులు, చేతివృత్తులవారు, పశుపోషకులు వారి జీవన ఆధార రక్షణకై డిమాండ్ చేస్తూ, బూటకపు నినాదమైనా జంగల్ బచావో జంగల్ బడావో పేద ఆదివాసీ ప్రజలను నిర్మూలించేదని, జల్ జంగల్ జమీన్ కాపాడుకోవడమే మన లక్ష్యమని నినదించారు.

అనంతరం జన్నారం మండల కేంద్రంలోని రామాలయం నుండి ఫారెస్టు డివిజన్ కార్యాలయం వరకు, చాటా, చీపురు, బుట్టలు తయారి వస్తువులతో, వడ్రంగులు, కర్ర, గొంగడీలతో పశువుల కాపరులు, ఆదివాసీలు సాంప్రదాయక ఆయుధాలతో గుదుప, గొడ్డలి, బాణం, ఈటెలతో జన్నారం పట్టణంలో 2500 మంది భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఎఫ్‌డీవో కార్యాలయం ముందు మండుటెండలో ధర్నా నిర్వహించి, వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎఫ్‌డివోకు అందజేశారు.

### ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ గ్రామసభలను అడ్డుకున్న ఆదివాసీ రైతాంగం.

ఓరియంట్ సిమెంట్ కంపెనీ ముడిసరుకు కోసం నిర్వహించే గ్రామ సభలను రద్దు చేయాలని కోరుతూ గిరిజన సంఘాల నాయకులు, టిఎఫ్‌సి మినరల్ డెవలప్‌మెంట్ సొసైటి అధ్వర్యంలో 27న నిర్వహించే గ్రామసభలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఓరియంట్ కంపెనీ ఏర్పడి 38 సంవత్సరాలు గడిచినప్పటికీ స్థానిక ఆదివాసులకు ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వలేదు, ఉపాధిని కల్పించలేదు, అంతేకాక కంపెనీ నుండి వెలువడే దుమ్ము ధూళీతో పంటలు దెబ్బతింటున్నాయని, ఆదివాసీ రైతాంగం నష్టపోతున్నారని, మైన్స్ ఏరియాలో పేలుతున్న బత్తి దెబ్బలకు భూగర్భజలాలు అడుగంటిపోయి, ఇల్లు బీటలు వారుతున్నాయి. ఈ విషయంలో ఎన్నిసార్లు అధికార్లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. కంపని యజమానులు ఆదివాసి ప్రజల అటవీ భూములను లాక్కొని ఆదివాసులను బేధఖలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కంపెనీ యజమానులు గ్రామసభలు నిర్వహిస్తున్నారు. 38 సం॥రాల క్రితం 280 ఎకరాలలో ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ వుంటే, ఇప్పుడు విస్తరిస్తూ (క్రమక్రమంగా పెంచుతూ) 1300 ఎకరాల భూభాగాన్ని ఆక్రమించుకున్నారు. ఆదివాసీల కంపనీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ గ్రామసభలు అడ్డుకున్నారు. తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని సమర్పించి, వారి హామీలను నెరవేర్చుకున్నారు.

### ఆర్టీసీ కార్మికుల ధర్నా

ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. పలుమార్లు సమస్యలపై విన్నవించిన పట్టించుకోకపోవడంతో మండిపడ్డ కార్మికులు ధర్నాకు దిగారు. బడ్జెట్‌లో ఆర్టీసీకి ఒక శాతం నిధులు కేటాయించాలని, 2014 ఏప్రిల్ నుండి జరగవలసిన వేతన సవరణ చేయాలని, ప్రభుత్వం చెల్లించాల్సిన రియంబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలని, ఐఏఎస్ అధికారిని పూర్తి స్థాయి ఎమ్‌డిగా నియమించాలని 5సం॥రాల లీవ్ ఇన్‌క్యాష్‌మెంట్ చెల్లించాలని, పనిభారం తగ్గించాలని, డి.ఏ ఏరియల్స్ చెల్లిస్తూ కొత్త డి.ఏ ప్రకటించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ సమస్యలు పరిష్కరించాలని మంచిర్యాల బస్ డిపో ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు.

### మందమర్రి డివిజన్‌లో కార్మికుల నిరసన

మందమర్రి డివిజన్‌లో పనిచేస్తున్న లోడింగ్, అన్‌లోడింగ్, కాంటా, హమాలీ కార్మికులుగా పనిచేస్తున్న వారిని సింగరేణి పర్మనెంట్ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్‌తో నిరసన పోరాటం కొనసాగించారు. సీఎంపిఎస్ మెడికల్ సౌకర్యం కల్పించాలని, సేఫ్టీ పరికరాలు, బూట్లు, హెలిమెంట్లు, బ్లౌజులు, మాస్కులు అందజేయాలని, హమాలి ఛార్జీలను పెంచాలని, కెకె–2 నర్సరీలలో పనిచేస్తున్న కార్మికులను పర్మనెంట్ కార్మికులుగా గుర్తిచాలని, జిఎం కార్యాలయంలో డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్మికులు జిఎం కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేశారు.

### స్మశాన వాటిక కొరకు పోరాడి కాపాడుకున్న గ్రామస్తులు

నిర్మల్ జిల్లా ఖానపూర్ మండలం పాత ఎల్లాపూర్ గ్రామంలో ప్రజల ఉమ్మడి భూమి (సర్వే నెం. 108/5)లో ఊరి అవతల పొలిమేరలో స్మశానవాటిక భూమిని భూ కబ్జా దారులు ఆక్రమించుకొని శవాలను పూడ్చి పెట్టకుండా, కాల్చకుండా అడ్డుకుంటూ ప్రజలనే బెదిరిస్తున్నారు. ఈ స్మశాన వాటిక భూకబ్జాదారులకు వ్యతిరేకంగా పాత ఎల్లాపూర్ గ్రామ ప్రజలు ఆందోళనలు చేపట్టారు. ఈ సందర్భంగా పీడిత ప్రజలు తమ స్మశాన వాటిక స్థలంలో భూకబ్జాదారులు, రాజకీయ నాయకులు, భూములు మింగుతున్నారని స్మశాన వాటిక భూమిని మింగే భూదోపిడీ విధానానికి వ్యతిరేకంగా పాత ఎల్లాపూర్ ప్రజలు ఉమ్మడి పోరాటాలు చేసి, ఖానపూర్ తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందించి అనంతరం భూమిని స్వాధీనం చేసుకుని, ఉమ్మడి ప్రజల ఆస్తి అయిన స్మశానవాటిక భూమిని కాపాడుకున్నారు.

### బిల్ట్ కార్మికుల ర్యాలీ

ములుగు జిల్లా, మంగపేట మండలం కమలపురంలోని బిల్ట్ ఫ్యాక్టరీలో యజమాన్యం ఫల్ప్ ఉత్పత్తిని బంద్ చేసి ఐదున్నర ఏళ్లు అవుతున్న ప్రభుత్వం, యజమాన్యం పట్టించుకోకుండా చర్చల పేరుతో కాలయాపన చేస్తుండడంతో బిల్ట్ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం ఫ్యాక్టరీ పనులను బంద్ పెట్టి వెంటనే పెండింగ్‌లో వున్న వేతనాలను చెల్లించాలని, ఫల్ప్ ఉత్పత్తిని పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ మహిళ కార్మికులు, క్లర్కులు, ఉద్యోగస్తులు, రెగ్యూలర్ కార్మికులు నిరసన తెలియజేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి తమ డిమాండ్లను నెరవేర్చే వరకు పోరాటం ఆపేది లేదని అల్టిమేటం ఇచ్చారు.

### ప్రగతి భవన్ ముట్టడి
### తక్షణమే నియామకాలను చేపట్టాలని ఆందోళన

ఎస్టీటి అభ్యర్థుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఏడాది క్రితమే ఫలితాలొచ్చినా పోస్టింగ్‌లు ఇవ్వకుండా ఈ జాప్యం ఏమిటని వారంతా నిరసన గళమెత్తారు. తక్షణమే నియమకాలు చేపట్టాలంటూ ప్లకార్డులతో పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ మేరకు వ్యూహాత్మకంగా భారీ సంఖ్యలో ఎస్టీటీ అభ్యర్థులు ప్రగతి భవన్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో ఎక్కడికక్కడ బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున పోలీసులు అక్కడికి చేరుకొని అభ్యర్థులను అడ్డుకున్నారు. రోడ్డు మీద బైఠాయించిన వారిని

బలవంతంగా ఈడ్చుకెళ్లి వ్యాన్లలో పడేశారు. ఈ చర్యను నిరసిస్తూ పోలీసులను కొందరు అభ్యర్థులు అడ్డుకున్నారు. ఈ పెనుగులాటలో కొందరు అభ్యర్థులు రోడ్డుమీదే సొమ్మసిల్లి పడిపోయారు. అభ్యర్థులను బొల్లారం, తిరుమలగిరి పోలీస్ స్టేషన్లకు తరలించారు. కొందరిని గోషామాల్ స్టేడియానికి తరలించారు.

రెండేళ్ల క్రితం నోటిఫికేషన్ రాగా ఏడాది క్రితం ఫలితాలు వచ్చాయని అప్పటి నుంచి నియామకాలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా ప్రభుత్వమేమో కేసులు వున్నాయంటూ జాప్యం చేస్తోంది. టీఆర్టీ నోటిఫికేషన్ విడుదలైనప్పుడు, పరీక్షకు ముందు ఉన్న పాత కేసులు టీఎస్‌పీఎస్సీ సాకుగా చూపుతూ కాలయాపన చేస్తోంది. ఎస్జీటీ ఉర్దూ, తెలుగు మీడియా అభ్యర్థులకు పోస్టింగ్‌లు ఇచ్చి మిగతా వారికి పలు కారణాలతో పోస్టింగ్‌లు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు. వెంటనే నియామకాలు షెడ్యూల్‌ను టీఎస్‌పీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## కాంట్రాక్టు కార్మికుల సమ్మె

శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి విభాగంలో పని చేస్తున్న కాంటాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, అన్‌స్కిల్డ్ వేతనాలు ఇస్తూ శ్రమ దోపిడి చేస్తున్నారని, పర్మినెంట్ కార్మికులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న కాంటాక్టు కార్మికులకు చాలీ చాలని వేతనాలు ఇస్తూ సింగరేణి యాజమాన్యం శ్రమదోపిడి చేస్తుందన్నారు. పిట్టర్, ప్లబింగ్, కార్పెంటర్, మేస్త్రీ క్యాటగిరి పనులు స్కిల్డ్, సెమీ స్కిల్డ్‌లను వర్తించినప్పటికి అన్‌స్కిల్డ్ వేతనాలు చెల్లించడం పొట్టకొట్టడమే అన్నారు. కాంట్రాక్టర్ల అజమాయిషి పెరిగి వారి సొంత పనులు చేయిస్తూ, చేయకుంటే కార్మికులను బెదిరిస్తున్నారని, శ్రీరాంపూర్ ఏరియాలోని పార్కులు, నర్సరీలలో బినామి కాంటాక్టర్లు రాజ్యమేలుతున్నారు. మహిళా కార్మికులను ఇబ్బంది పెడుతూ కార్మిక సంఘాల్లోకి ఎందుకు వెళ్తున్నారని బెదిరిస్తున్నారు. ఈ పద్దతిని మార్చుకోవాలని కాంట్రాక్టర్‌ని హెచ్చరించారు.

జైపూర్ ఎస్‌టిపిపి ప్లాంట్‌లో వివిధ విభాగాలలో పని చేస్తున్న, కాంట్రాక్టు కార్మికులకు లాభాల బోనస్ చెల్లించలేదని నిరసన వ్యక్తం చేస్తు శుక్రవారం రోజున సమ్మెకు దిగారు. పవర్ మేక్ కంపెని ఆధ్వర్యంలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు విధులు బహిష్కరించి సమ్మె చేపట్టారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలో దసరాకు ముందు లాభాల బోనస్ చెల్లించేవారని, పండగ మూడు రోజులు వున్నప్పటికి చెల్లించలేదన్నారు. యాజమాన్యానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికి పట్టించుకోవడం లేదన్నారు. సుమారు వెయ్యి మంది కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు వెళ్ళడంతో పనులు నిలిచిపోయాయి. ❑

## కామ్రేడ్ జాడి వీరస్వామికి విప్లవ జోహార్లు

కామ్రేడ్ జాడి వీరస్వామి వయసు (22) దామరతోగు గ్రామం తల్లిదండ్రులకు మొదటి సంతానం చిన్న తనంలోనే తల్లిదండ్రులు చనిపోయారు. కామ్రేడ్ జాడి వీరస్వామి హైదరాబాద్‌లోని అనాద ఆశ్రమంలో వుంటూ డిగ్రీ వరకు చదువుకొని తను పుట్టి పెరిగిన గ్రామానికి తిరిగి వచ్చాడు. గ్రామంలో ఇన్ని సంవత్సరాలు అయినరా కూడా ఎలాంటి మార్పు జరగలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా గ్రామంలో ఎలాంటి మార్పు జరగకపోగా పెత్తందారుల దోపిడీని కళ్లారా చూసిన కామ్రేడ్ వీరస్వామి ఈ దోపిడీ వ్యవస్థను కూల్చివేయకుండా ఈ వ్యవస్థ మారదని ఆలోచించి ప్రజల కోసం విప్లవ మార్గంలో పని చేయాలనే ఆలోచనతో మణుగూరు దళంలో సభ్యుడిగా చేరాడు.



ఆగస్టు 20వ తారీఖున బుగ్గతోగు గ్రామంలో ప్రజలతో మాట్లాడుతూ చీకటి కావడంతో ఆ గ్రామంలోనే అన్నం తిని ఇంటిలో నిద్రిస్తున్నప్పుడు ఇన్‌ఫార్మర్ ద్రోహి ఇచ్చిన సమాచారంతో గ్రేహౌండ్స్ పోలీసులు అర్ధరాత్రి గ్రామాన్ని చుట్టుముట్టి ఇంటిలో నిద్రిస్తున్న కామ్రేడ్ జాడి వీరస్వామిని ప్రాణాలతో పట్టుకొని చిత్రహింసలు పెట్టి ఆగస్టు 21వ తారీఖు ఉదయం 6-30 గంటలకు కాల్చి చంపారు.

# తెలంగాణలో శత్రువు కొనసాగిస్తున్న వ్యూహాత్మక "సమాధాన్" దాడులు

తెలంగాణలో అన్ని ప్రాంతాలల్లో రోడ్లు సెల్‌టవర్ల, నిర్మాణాలు మరిన్ని పెంచారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దులలో ప్రతి 5 కిలో మీటర్లకు ఒక కోబ్రా, సీఆర్‌పీఎఫ్ క్యాంపులను ఏర్పర్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మొదలు తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాలలో సాధారణ ప్రజలు మొదలు ప్రజా సంఘాలపై దాడులు, అరెస్టులు కొనసాగుతున్నాయి. ఏజెన్సీలో నిరంతరం గ్రేహౌండ్స్, సీఆర్‌పీఎఫ్ బలగాల కూంబింగ్స్ కొనసాగుతున్నాయి. దళాలపై దాడులు జరుగుతున్నాయి. జూలై, ఆగస్టు నెలల్లో భద్రాద్రి కొత్తగూడెం, రోళ్ళగడ గ్రామంలో కా॥ లింగన్న (న్యూడెమోక్రసి), బుడుగుతోగు గ్రామంలో మణుగూరు దళ సభ్యుడు కా॥ జాడి వీరస్వామిని, గ్రామస్తుడు ఎట్టి నందయ్యలను గ్రేహౌండ్స్ పోలీసులు పట్టుకొని చిత్రహింసలు పెట్టి బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్య చేశారు.

దశాబ్దాలుగా ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడు భూములను కేసీఆర్ ప్రభుత్వం హరితహారం పేరుతో కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి, ఖనిజ సంపదను దోసుకోవడానికి భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్, ములుగు, జయశంకర్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఆదివాసులను మావోయిస్టులుగా ముద్రలు వేస్తూ జూన్ నుండి ఇప్పటి వరకు వందలాది మందిని అరెస్టులు చేసి తీవ్రంగా చిత్రహింసలకు గురిచేస్తున్నారు. వారిలో కొందరిపై ఊపా, పీడి చట్టాలు మోపి జైలుకు పంపారు. ఆదివాసుల పంట చేళ్ళను అనేక గ్రామాలలో ధ్వంసం చేశారు.

కొలామ్‌గోండిగూడెం, పరికెగూడెం మరో పది వలస ఆదివాసుల ఇల్లను ధ్వంసం చేసి కాల్చివేశారు. ఫ్రెండ్లీ పోలీషింగ్, సంతకాల పేరుతో ప్రజలను పోలీసు స్టేషన్ల చుట్టూ త్రిప్పుకుంటున్నారు. మావోయిస్టుల సమాచారం ఇవ్వాలని ఒత్తిడి తేవడం, బెదిరించడం, చిత్రహింసలకు గురిచేస్తూ అక్రమ కేసులు బనాయించి జైళ్ళో పెట్టడం నిత్యకృత్యం అయ్యాయి. గ్రామాలను, గూడాలను పట్టణాలలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నారు. రోడ్లపై నిరంతరం చెకింగ్స్ కొనసాగిసున్నారు. ఇన్‌ఫార్మర్లతో పాటు పెద్ద గ్రామాల నుండి మొదలు పట్టణాల వరకు నిఘా నేత్రాలు సీ.సీ కెమెరాలు అమర్చుతున్నారు. ఆదివాసులను మావోయిస్టులుగా ముద్రలు వేస్తూనే, ఆదివాసీ సంఘాల పేరుతో పోలీసులే విప్లవ వ్యతిరేక కార్యక్రమాలను, విషపూరిత దుష్ప్రచారాన్ని చేస్తున్నారు.

కా॥ సుజాత, డివిసీఎం, కా॥ రమేష్ ఏసీఎంలను అక్రమంగా అరెస్టులు చేసి తెలంగాణ జైళ్ళో బందించారు. వీరి కేసులు కొట్టి వేయబడి విడుదలయే పరిస్థితి రావడంతో వెంటనే కుట్రతో ఛత్తీఁగఢ్ కేసులు పెట్టి తిరిగి జైళ్ళోనే బందించారు. ప్రజాసంఘాల నాయకత్వాన్ని వైట్‌కాలర్, అర్బన్ మావోయిస్టులు అంటూ, మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్‌ను పంపుతున్నారని హత్యానేరం, కుట్రకేసులు మోపి జైళ్ళో పెడుతున్నారు. విరసం నేత వరవరరావు, విద్యార్థి భరత్‌తో పాటు మరికొందరిని ఇతర రాష్ట్రాల జైళ్ళలో బంధించారు.

దేశవ్యాప్తంగా ప్రజాస్వామిక వాదుల అరెస్టును నిరసిస్తూ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో 13 ఎప్రిల్ 2019 నాడు హైదరాబాద్‌లో సభ నిర్వహించ తలపెట్టింది. ఈ సభకు వచ్చిన టీచర్లను, ప్రజాస్వామిక వాదులను సభకు అనుమతి లేదంటూ పోలీసులు ప్రొఫెసర్ హరగోపాల్‌తో పాటూ 100 మందిని అరెస్టు చేశారు. 17 మే 2019 నాడు సాయిబాబ, వరవరరావులు తదితరులను విడుదల చేయాలని లోయర్ ట్యాంక్ బండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులు నిరసన ప్రదర్శన నిర్వహించింది. నిరసన కారులను పోలీసులు అరెస్టు చేసారు. భీమాకోరేగావ్ కుట్ర కేసును ఎత్తివేయాలని, ఆ కేసులు నిర్భంధించిన వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

యురేనియం, ఆర్టీసీ కార్మికుల న్యాయమైన పోరాటాలకు మద్దతుగా పోరాటాలు కొనసాగిస్తున్నందుకు ఇటీవలనే విద్యార్థి నాయకులు నాగన్న, బలరామ్, మద్దిలేటి అసిస్టెంట్ ప్రో॥ జగన్, మహిళ నాయకురాలు శిల్ప, తెలంగాణ ప్రజాఫ్రంట్ నాయకుడు నలమాస క్రిష్ణ, తదితరులను మావోయిస్టు పార్టీకి సహకరిస్తున్నారనే కుట్రతో అక్రమంగా అరెస్టులు చేసి జైళ్ళో పెట్టారు. ఇంకా అనేక మంది ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేస్తామంటూ పేపర్లలో ప్రకటించారు. 23 ప్రజా సంఘాలు మావోయిస్టు అనుబంద సంఘాలుగా పని చేస్తున్నాయంటూ పోలీసు అధికార్లకు నిషేదం విధించారు.

కేసీఆర్ ప్రభుత్వం పోలీసుల ద్వారా ప్రజా సంఘాల రాష్ట్ర నాయకత్వాన్ని అరెస్టులు చేయిస్తూ జైళ్ళో పెడుతూ, క్రింది కార్యకర్తలను కౌన్సిలింగ్ చేస్తూ సంఘాలలో పని చేయవద్దని, చేస్తే జైళ్ళో పెడతామంటూ హెచ్చరికలు చేస్తున్నారు. ప్రజా సంఘాలలో కోవర్టులను చొప్పించి రహస్యాలను సేకరిస్తూ నష్ట పరుస్తున్నారు.

తీవ్ర అనారోగ్యంతో వున్న వెటరన్ కామ్రేడ్స్, సహచరులు నర్మద, కిరణ్‌లు హైదరాబాద్‌లో ఒక హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా తెలంగాణ, మహారాష్ట్ర పోలీసులు సంయుక్తంగా కలిసి జూన్ 2019లో పథకం ప్రకారం దాడి చేసి వారిని అరెస్టు చేశారు. సిరొంచ (మహారాష్ట్ర) బస్టాండ్‌లో వారిని అరెస్టు చేసినట్లు తప్పుడు ప్రకటన ఇచ్చారు. మహారాష్ట్రలోని గడిచిరోలి జిల్లాలోని కేసులు పెట్టి కోర్టులో హాజరు పరిచారు. ఆరోగ్య పరిస్థితిని, వయోభారాన్ని దృష్టిలో పెట్టుకోకుండా కోర్టు వారిని రెండు ధఫాలుగా పోలీసు రిమాండ్‌కు అనుమతించారు.

విప్లవ కారులను నరహంతకులుగా చిత్రీకరించి వారిని పట్టించినవారికి బహుమతులు అందిస్తామంటూ తెలంగాణవ్యాప్తంగా పోటోలతో కూడిన పోస్టర్లు అతికిస్తున్నారు. విప్లవ కారుల కుటుంబాలతో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. సరపరాలను, ఆర్థిక వనరులను అడ్డుకుంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సీజీ, తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సంయుక్త ఆపరేషన్స్ చేపడుతున్నాయి. నిరంతరం సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం సమాచార ఆధారిత దాడులు కొనసాగిస్తున్నారు. చాలా దాడులు తృటిలో తప్పాయి. ప్రజలకు అనేక సమస్యలు ఉన్నప్పటికి శత్రువు దాడి తీవ్రంగా కొనసాగుతున్నది. ఈ అణచివేతల నుండే ప్రజలను సంఘటిత పరిచి విప్లవ వెల్లువను సృష్టించుదాం.

**17వ పేజీ తరువాయి...**

ఉన్నాయని ప్రభుత్వం చెబుతున్నట్లుగా ఎవరికి అధిక జీతాలు లేవు. ఎవరికి నెలకు 50 వేల జీతం లేదు. వేలాదిగా వున్న కార్మికులు 20,30 వేల జీతగాళ్లే. రిటైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఫించన్ నెలకు 1 నుండి 3,000 లోపు మాత్రమే వస్తోంది. రోడ్డు సౌకర్యంలేని పల్లెలకు, తండాలకు బస్సులు నడిపే ఆర్టీసీ కార్మికుల బాధలు ఇవి.

ప్రపంచ బ్యాంకు నిర్దేశిత ఆదేశాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేయబోతున్నది. ఇక ఆర్టీసీకి ఆకలి దారిద్ర్యం తప్ప మిగిలేది ఏమి ఉండదు. ప్రైవేట్ రంగ రవాణా వ్యవస్థలో విపరీతమైన దోపిడీ ఉంది. అక్కడ శ్రామికులకు శ్రమ గౌరవం లేదు. జీవన గౌరవం లేదు. జీవన భద్రత అంతకన్నా లేదు. అదే పరిస్థితిని ఆర్టీసీ కార్మికులకు కల్పించబోతున్నారు.

వివిధ జిల్లాలలో వున్న ఆర్టీసీ ఆస్తులను కాజేస్తున్నారు. హన్మకొండ హంటర్ రోడ్డులో ఆర్టీసీ టైర్ రీ ట్రేడింగ్ సెంటర్‌ను మూయించారు. ఈ సెంటర్‌లో పని చేస్తున్న కార్మికులను ఇంటికి పంపించారు. ఇప్పుడు ఈ స్థలాన్ని టిఆర్ఎస్ ఎమ్.పి పసునూరి దయాకర్ 76 కోట్ల విలువైన నాలుగు ఎకరాల సెంటర్ భూమిని 33 ఏళ్ల లీజ్ పేరుతో ఆక్రమించుకున్నారు. ఈ విధంగా ఆర్టీసీ ఆస్థులను కాజేస్తున్నారు.

ప్రభుత్వాలు వెంటనే ప్రజా రవాణా వ్యవస్థను లాభనష్టాలతో ప్రమేయం లేకుండా సామాజిక బాధ్యతగా నిర్వహించాలి. ఆర్టీసీని ప్రభుత్వ అధీనంలోనే వుంచాలి. కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను తక్షనమే పరిష్కరించాలి. నిరంకుశ ధోరణిని ప్రభుత్వం విడనాడాలి. సెల్ఫ్ డిస్మిస్ పేరుతో ఉద్యోగాలను తొలిగించిన 48,500 కార్మికులను ఉద్యోగాలలో కొనసాగించాలి. సమ్మె కొనసాగిస్తున్న కార్మికులకు అన్ని వర్గాల ప్రజలు న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించే వరకు అన్ని రకాలుగా మద్దతుగా ఉండాలి. ఆర్టీసీ కార్మికుల సమ్మె కేవలం 50,000 కార్మికుల సమస్య కాదని తెలంగాణ ఆత్మగౌరవ సమస్యగా పరిగణించి మరో సకలజనుల సమ్మెగా కొనసాగించాలి. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు, న్యాయమైన పోరాటానికి మావోయిస్టు పార్టీ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నది. అన్ని రకాలుగా మద్దతుగా ఉంటుందని ఆర్టీసీ కార్మికులు పోరాటాన్ని మధ్యలో ఆపవద్దని సమరశీలంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

అర్టీసీ కార్మికులకు అండగా ఉందాం. కేసీఅర్ ప్రభుత్వం కుట్రతోనే అర్టీసీని ప్రైవేటు పరం చేయడానికి బడ్జెట్‌లో నయాపైసా కేటాయించలేదు. కార్మికుల బ్రతుకులను చిన్నాభిన్నం చేస్తుండడంతో న్యాయమైన పోరాటానికి దిగిన అర్టీసీ కార్మికులను సీయమ్ కేసీఅర్ ఉద్యోగాల నుండి డిస్మిస్ చేయడాన్ని, అణచివేస్తానని బెదిరించడాన్ని తీవ్రంగా ఖండించండి. డిమాండ్స్ పరిష్కరించే వరకు కార్మికులకు అన్ని వర్గాల ప్రజలు అండగా వుంటూ అందోళనను ఉధృతం చేద్దాం.

ప్ర

---

**శాంతిపూర్ణమైన బతుకు నాకు వద్దు నాకు వద్దు**
**ఘూర్ణితార్ణవమ్ములాంటి నా మనసుకు పడదు శాంతి**
**పోరాటం పోరాటం పోరాటమే నాకిష్టం**
**మహోదాత్త మహోత్తాల లక్ష్యాంకిమైనట్టిది.**

**యుగయుగాల మానవాళి నలరించు కళాదేవి**
**సౌందర్య సమస్తం నా అరచేతికి చిక్కుగాక**
**దిఙ్మండల సహితంగా యీ జగత్తు యావత్తూ**
**నా బుద్ధికి సులభంగా అవగాహన మౌనుగాక**

**లక్ష్యరహిత గమ్యరహితమైన బతుకు వద్దు మనకు**
**నిస్సారపు నిర్జీవపు కాకి బతుకు వద్దు మనకు**
**పద పద పద పోదాం పద దూరంగా వేగంగా**
**కష్టాలకు క్లేశాలకు లెక్కించక పోదాం పద**

**నిరుత్సాహ నిరుద్వేగ మిధ్యా జీవితమెందుకు**
**గుది కాళుల గాడిదలా, చల్లారిన బూడిదలా**
**అచ్చమైన మనుషుల్లా నిండు బతుకు బతుకుదాం**
**కోపంతో, తాపంతో, రాగంతో ద్వేశంతో**

**యువ మార్క్స్ రచించిన గేయాల నుండి (1836)**

మార్గం గురించి చైనా విప్లవం చెపుతున్నది.

చైనా విప్లవ విజయం మార్క్సిజం – లెనినిజం – మావో ఆలోచన మార్గదర్శకత్వంలో సుసాధ్యమయింది. ఈ ప్రాపంచిక దృక్పథమే నేడు అభివృద్ధి చెందిన దేశాలలోనూ, వెనకబడిన దేశాలలోనూ జరుగుతున్న విప్లవ పోరాటాలకు కరదీపికగా ప్రకాశిస్తుంది.

మావో ఆలోచన విధానం రివిజనిస్టు, అవకాశవాదులను, వారి యజమానులైన దోపిడీ వర్గాలను ఓడించేందుకు మార్క్సిస్టు – లెనినిస్టు సిద్ధాంతాయుధగారంలో మరిన్ని నూతన ఆయుధాలను సమకూర్చి పెట్టింది. మార్క్సిజం – లెనినిజం మౌళిక సూత్రాలను అతివాద, మితవాద, అవకాశవాదుల దాడి నుండి కాపాడింది. సుసంపన్నం చేసింది. కార్మిక వర్గ నియంతృత్వం కింద వర్గ పోరాటాన్ని కొనసాగించేందుకు అవసరమైన సిద్ధాంత అవగాహనను, పోరాట రూపాలను, నిర్మాణ రూపాలను, పనిపద్ధతులను రూపొందించింది.

ఈనాడు చైనా కమ్యూనిస్టు పార్టీ అంతర్గత పోరాటంలో పైచేయి సాధించి అధికారాన్ని చేజిక్కించుకొని చైనాలో పెట్టుబడిదారి పునరుద్ధరిస్తున్న డెంగ్ రివిజనిస్టు ముఠా మార్క్సిజం – లెనినిజం – మావోయిజం విధానాన్ని నిర్మూలించే కుతంత్రంలో భాగంగా మావోయిజం కేవలం చైనా నిర్దిష్ట పరిస్థితులకు పరిమితమైనదిగా వర్ణిస్తుంది. తద్వారా చైనా అక్టోబరు విప్లవం యొక్క మహత్తర అంతర్జాతీయత ప్రాముఖ్యతను తుంగలో తొక్కి వేస్తుంది. విశ్వజనీనమైన మావోయిజం ప్రపంచ పీడిత ప్రజలకు మార్గదర్శకం కాకుండా చూసేందుకు తాపత్రయ పడుతుంది.

చైనాలో ఆధునిక రివిజనిస్టులు చేస్తున్న ఈ దుష్ట ప్రయత్నాలు వమ్ముకాక తప్పవు. మూడవ ప్రపంచ దేశాలైన అర్ధవలస, అర్ధభూస్వామ్య దేశాలలోనే కాదు, ప్రపంచ సోషలిస్టు విప్లవం సైతం ఈనాడు చైనా అక్టోబరు విప్లవం నిర్దేశించిన మార్గంలోనే దీర్ఘకాల ప్రజాయుద్ధ సూత్రాలకనుగుణంగానే పురోగమిస్తున్నది. గ్రామీణ ప్రాంతం లాంటి, వెనకబడిన దేశాల నుండి పట్టణాల వంటి సామ్రాజ్యవాద దేశాలకు విప్లవం విస్తరిస్తూ పురోగమిస్తున్నది. ఈ తరుణంలో డెంగ్ ముఠా మావోయిజం కేవలం చైనా నిర్దిష్ట పరిస్థితులకు పరిమితమయ్యేదని చేస్తున్నా వాదనంతా ఈ పురోగతిని అడ్డుకోవడానికి చేసే ప్రయత్నమే తప్పా మరేమి కాదు.

ఒక దశాబ్ద కాలం పైగా సాగిన మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవ (జీపీసీఆర్) కాలంలో చైనా పారిశ్రామిక ఉత్పత్తి సంవత్సరాలనికి సగటున 3.5 శాతం పెరిగింది. ఈ కాలంలో చైనాలో జరిగిన పారిశ్రామికంగా వేగం మరి ఏ ఇతర దేశాల కంటే అధికంగా ఉండిది. ఇది జర్మనీ, జపాన్, సోవియట్ యూనియన్‌ల పారిశ్రామిక అభివృద్ధిని మించిపోయింది. జీపీసీఆర్ కాలంలో రివిజనిస్టుల నుండి స్వల్ప అవాంతరాలు ఏర్పడినప్పటికీ ఉత్పత్తిలో అభివృద్ధి కొనసాగింది. పెట్టుబడిదారీ మార్గీయులైన లీషావ్–చీ, లిన్‌పియావో, డెంగ్ సియావో పింగ్ ముందుకు తీసుకవచ్చిన విప్లవ ప్రతీఘాతుక పంథాలయిన "ఉత్పత్తి శక్తుల" రివిజనిస్టు సిద్ధాంతానికి వ్యతిరేకంగా తీవ్ర వర్గపోరాటం జరిగింది. 10 సం॥రాల పాటు పెట్టుబడిదారీ పునురుద్ధరణ జరగకుండా నివారించింది

జాతీయ విముక్తి పోరాటం విజయవంతం కావడానికి అవసరమైన అంతర్జాతీయ పరిస్థితులు, అంతర్గత పరిస్థితులు అనుమతించినప్పుడు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ప్రజావిముక్తి సైన్యాలను ఏర్పాటు చేయడమనేది ఒక నిర్ణయాత్మకమైన షరతుగా చైనా విప్లవం తెలియజేస్తుంది.

ప్రస్తుతం చైనా సోషల్ సామ్రాజ్యవాదంగా ముందుకు వచ్చిన పరిస్థితుల్లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికవర్గ పార్టీలు అందుకు అనుగుణంగా ఎత్తుగడలు అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉంది. వాటి ఆధారంగా ప్రపంచ సోషలిస్టు విప్లవంలో కార్మికవర్గ నాయకత్వంలో పీడిత జాతులను, ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉంది.

చైనా ఆధునిక రివిజనిస్టులు చేస్తున్నా ఈ దుర్మార్గపు ప్రయత్నాలను ప్రపంచ కార్మికవర్గం కొనసాగనివ్వదు. ప్రపంచ పీడిత ప్రజలు మార్క్సిజం – లెనినిజం – మావోయిజం మార్గదర్శకత్వంలో ప్రపంచ సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేసే దిశలో పురోగమించి తీరుతారు. ఈ అనివార్య చారిత్రక పురోగమన క్రమాన్ని అడ్డుకునే ఏ శక్తులైనా ఈ విప్లవ రథచక్రాల కింద పడి నలిగిపోక తప్పదు. చైనాలో నేడు అధికారాన్ని చేజిక్కించుకున్న డెంగ్ రివిజనిస్టు ముఠా విజయం కేవలం తాత్కాలికమేనని తిరిగి అక్కడ విప్లవ శక్తులు విజృంభించడం కాయమని చరిత్ర నిరూపించి తీరుతుంది. ప్ర

## సింగరేణి కార్మికులకు విప్లవ జేజేలు

బొగ్గు పరిశ్రమలో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా సెప్టెంబర్ 24న టోకేన్ సమ్మె విజయవంతం చేసి సత్తా చాటిన సింగరేణి కార్మికులకు మా విప్లవ జేజేలు

# మహోత్తర చైనా అక్టోబర్ విప్లవానికి జేజేలు

## చైనా అక్టోబరు విప్లవం 70వ వార్షికోత్సవాన్నికి మా విప్లవ జేజేలు

చైనా విప్లవం 1949వ సంవత్సరం అక్టోబరు 1న విజయవంతం అయింది. చైనా విప్లవ ప్రాముఖ్యత చైనా జాతీయ సరిహద్దులకు మాత్రమే పరిమితమయింది కాదు. అది అంతర్జాతీయ ప్రాముఖ్యతను సంతరించుకున్న మహా విప్లవం.

అర్ధవలస – అర్ధ ఫ్యూడల్ దేశాలకు, వెనుకబడిన దేశాల పీడిత ప్రజలకు విప్లవ మార్గాన్ని నిర్దేశించిన విప్లవం అక్టోబరు విప్లవం. దీర్ఘకాలిక సాయుధ పోరాట పంథాను చేపట్టడం ద్వారానే విముక్తి సాధ్యమని వెనకబడిన దేశాలకు పిలుపునిచ్చిన విప్లవం చైనా విప్లవం.

కార్మికవర్గం సామ్రాజ్యవాదులకూ, వారి తొత్తులకూ వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధపడే అన్ని వర్గాలతోనూ, పార్టీలతోనూ, గ్రూపులతోనూ, సంస్థలతోనూ ఐక్యం కావాలనీ, కార్మివర్గ నాయకత్వాన, దాని అగ్రగామి దళమైన కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో విశాలమైన దేశవ్యాప్త ఐక్యసంఘటనను నిర్మించాలని, పార్టీ, ప్రజాసైన్యంకు తోడు ఐక్యసంఘటన ప్రతిఘటన విప్లవపు మహత్తర విజయానికి హామీ నిస్తుంది.



కార్మికవర్గ నాయకత్వాన విప్లవానికి ప్రధాన శక్తి అయిన అశేష రైతాంగంపై ఆధారపడి, శత్రువుకు బలహీనమైన, వెనకబడిన గ్రామీణ ప్రాంతాన్ని ప్రధాన రంగస్థలంగా ఎంచుకుని ప్రజల సాయుధ శక్తులను, విముక్తి స్థావరాలను నియమించి దీర్ఘకాల ప్రజా యుద్ధ క్రమంలో వాటిని విస్తరింపజేసి, చివరకు నగరాలను చుట్టుముట్టి ఆక్రమించుకోవడం ద్వారా సంపూర్ణ విజయం చేకూర్చే పోరాట మార్గాన్ని చైనా విప్లవం పీడిత ప్రజల ముందుంచింది. “తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుంది.” అనే విశ్వజనీన సత్యాన్ని మరోసారి ఋజువు చేసింది.

చైర్మన్ మావో నాయకత్వాన జరిగిన అక్టోబర్ విప్లవం సామ్రాజ్యవాద, భూస్వామ్య దోపిడీ వ్యవస్థను నిర్మూలించడమే గాక, చైనాలో సోషలిస్టు సమాజ నిర్మాణానికి బాటలు వేసింది. ప్రజల నుండి ప్రజల దగ్గరకు అనే ప్రజా పంథా ప్రధాన సూత్రాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా ప్రజల చొరవను వారి సృజనాత్మక శక్తిని మహత్తరంగా మేల్కొల్పిన విప్లవం చైనా విప్లవం.

‘ఉత్పత్తి శక్తుల’ సిద్ధాంతానికి అర్థం వర్గ పోరాటానికి వ్యతిరేకంగా ఆధునికీకరణకు, లాభానికి ప్రాధాన్యతనిచ్చి, భౌతిక ప్రోత్సాహకాల ద్వారా ఉత్పాదక శక్తిని పెంచడానికి ప్రాధాన్యం ఇవ్వడం కార్మికవర్గ విప్లవానికి, కార్మికవర్గ నియంతృత్వానికి వ్యతిరేకంగా రివిజనిస్టులు తెచ్చిన సిద్ధాంతానికి వ్యతిరేకంగా పోరాడడం చైనా విప్లవం తెలుపుతుంది.

ఒక దోపిడీ వర్గం స్థానంలో మరో దోపిడీ వర్గాన్ని అధికారంలోకి తీసుకురావడం గాక, మొత్తం దోపిడీ వ్యవస్థనే నిర్మూలించి ఒక మానవుని మరొక మానవుడు దోచుకోనటువంటి నవసమాజ నిర్మాణానికి సోపానాలు వేసింది.

సోషలిస్టు చైనాలో “స్వావలంబన” విధానం మీద ఆధారపడి “పురోగమనానికి ఒక గొప్ప ముందంజ” (గ్రేట్ లీప్ ఫార్వార్డ్), “విప్లవాన్ని అర్థం చేసుకోండి, ఉత్పత్తిని పెంపొందించండి” ఉద్యమాలు నడిచాయి. వ్యవసాయం, పరిశ్రమ (రెండు కాళ్ళపై నడపడం) లపై ఆధారపడుతూ సమన్వయంతో వర్గపోరాటం ఉత్పత్తి కోసం పోరాటం, శాస్త్రీయ ప్రయోగాల ద్వారా స్వతంత్ర, దేశీయ వనరులపై ఆధారపడి పురోగమించాలనే అవగాహనను అది ముందుకు తెచ్చింది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో విప్లవకరమైన మార్పులు జరిగాయి. కార్మికుల, రైతుల జీవన ప్రమాణాలు చెప్పుకోదగ్గ స్థాయిలో పెరిగాయి. నిరుద్యోగాన్ని రూపుమాపారు. అందరికీ పనిని గ్యారంటీ చేసారు.

ప్రపంచ సోషలిస్టు విప్లవంలో భాగంగా కార్మికవర్గ నాయకత్వాన జయప్రదంగా జరిగిన నూతన ప్రజాస్వామిక విప్లవం చైనా విప్లవం. అందువల్లనే చైనా అక్టోబరు విప్లవం ప్రపంచ ప్రాముఖ్యతను పొందింది. ప్రపంచ దేశాలలోని విప్లవకారులకు ఒక ఆదర్శంగా నిలిచింది.

చైనా అక్టోబరు విప్లవం కేవలం ఆర్థిక, రాజకీయ, సాంఘిక రంగాలలో మాత్రమే విప్లవాన్ని సాధించిందని భావించరాదు. చైనా అక్టోబరు విప్లవం సిద్ధాంత రంగంలో గొప్ప విజయాన్ని తెచ్చిందనేది గమనార్హం.

అనేక వలస, పరాధీన దేశాల ప్రజలు తమ జాతీయ స్వాతంత్ర్యం కోసం ప్రజల ప్రజాస్వామ్యం కోసం చేస్తే పోరాటంలో చేపట్టవలసిన